Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 243 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 27-09-2025 పేజీలు : 12 వెల : 2/-

## జూబ్లీహిల్స్ బరిలో మాగంటి సునీత..



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థిని బీఆర్ఎస్ ఖరారు చేసింది. దివంగత సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్లో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతగా, నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన గోపీనాథ్ కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. పార్టీకి, జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపీనాథ్ అందించిన సేవలను గౌరవిస్తూ, ఆయన భార్యకు టికెట్ కేటాయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం: కేసీఆర్



హైదరాబాద్: త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు.

## 'స్థానికం'లో బీసీలకు

# 42% రిజర్వేషన్




హైదరాబాద్ : సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్‌ను అనుసరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు బీసీలకు 23% రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహించి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్‌లో ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల) నిర్వహించింది. దీని ఆధారంగా రాష్ట్ర జనాభాలో బీసీలు 1,64,09,179 (46.25%), బీసీ ముస్లింలు 35,76,588 (10.08%), ఎస్సీలు 61,84,319 (17.43%), ఎస్టీలు 37,05,929 (10.45%), ఓసీ ముస్లింలు 8,80,424 (2.48%ం), ఇతర ఓసీలు 44,21,115 (13.31%) ఉన్నట్టు వెల్లడించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఇంటింటి సర్వే గణాంకాలను అధ్యయనం చేసిన సదరు కమిషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. బూసాని కమిషన్ నివేదిక ఆధారంగా విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచేందుకు మార్చిలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తరువాత అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించింది. ఆయా బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపగా అక్కడ

మిగతా 2లో

'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్ సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్‌ను అనుసరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు బీసీలకు 23% రిజర్వేషన్లు అమలుచేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహించి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది.

'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్ ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో.. మున్సిపాలిటీలు, పంచాయతీల్లో అమలుకు నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, అన్ని స్థానిక సంస్థల స్థానా ల్లో బీసీలకు 42% సీట్లను కేటాయిస్తూ బీసీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి సెక్రటరీ జ్యోతిబుద్ధ ప్రకాశ్ శుక్రవారం జీవో-9 జారీచేశారు.



## రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి..

రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగుతున్నారు. అక్టోబర్ 1న రాష్ట్ర డీజీపీగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగుతున్నారు. అక్టోబర్ 1న రాష్ట్ర డీజీపీగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. శివధర్‌రెడ్డి వివిధ జిల్లాల ఎస్పీగా, ఇతర హోదాల్లో పనిచేస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు. ఆయన అందించిన విశేష సేవలకు గాను పలు అవార్డులు అయనను వరించాయి. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలోని తూలేకలాన్ ఆయన స్వగ్రామం. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన శివధర్‌రెడ్డి.. కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ కూడా చేశారు. తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. 1994 బ్యాచ్‌కి చెందిన ఆఫీసర్ శివధర్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తెలంగాణ ఇంటలిజెన్స్ ఛీఫ్ ఉన్న శివధర్.. అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించబోతున్నారు. పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పని చేసిన శివధర్ రెడ్డి.. కెరీర్‌లో గ్యాలంట్రీ, పోలీస్, ప్రెసిడెంట్ మెడల్స్ అందుకున్నారు. ఆఫీసర్ శివధర్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం తెలంగాణ ఇంటలిజెన్స్ ఛీఫ్ ఉన్న శివధర్.. అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించబోతున్నారు. పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పని చేసిన శివధర్ రెడ్డి.. కెరీర్‌లో గ్యాలంట్రీ, పోలీస్, ప్రెసిడెంట్ మెడల్స్ అందుకున్నారు. అంతేకాదు ఐక్యరాజ్యస సమితి శాంతిపరిరక్షణ వింగ్‌లోనూ పనిచేశారు. రంగారెడ్డి జిల్లా

మిగతా 2లో




2లో

## మెట్రో ఆస్తులపై రేవంత్ కన్ను..

- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మొత్తం 2.47 లక్షల మంది కార్మికులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకం

## సింగరేణి సహా కోల్ ఇండియా కార్మికులకు రూ. 1,03,000 పనితీరు ఆధారిత ప్రోత్సాహకం




సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్‌ను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్‌లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 1,03,000 చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కిషన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని రూ. 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం

మిగతా 2లో



2

## భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం



2

## రేవంత్ స్పందించకుంటే సమాధి అవుతా

# 'స్థానికం'లో బీసీలకు 42% రిజర్వేషన్

పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ఆగస్టులోనే మరోసారి అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసింది. తాజాగా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ(6) ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న అధికారాన్ని వినియోగించి తాజాగా తెలంగాణ సర్కారు బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసింది. పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలు ఆ దిశగా రిజర్వేషన్ల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బీసీల రిజర్వేషన్ పెంపుపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, పలువురు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీ.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లను నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ణ, 243%త్‌తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం నిలిచింది.ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది.

# రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి.

ఇబ్రహీంపట్నం మండలం తూలే కలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందిన వ్యక్తి శివధర్‌రెడ్డి. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్ లో చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి %బావీ% పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ కూడా చేశారు. ఆ తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994 లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో %బావా%గా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలోనూ పనిచేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్ గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగానూ పనిచేశారు. %స్రా%గా, %ఇ×+ా×డీ%గా మావోయిస్టుల అణిచివేతలో ఆయనది కీలకపాత్ర.2014-2016 మధ్య తెలంగాణకి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా కూడా ఆయనే పనిచేశారు. 2016లో మోస్ట్ వాంటెడ్ నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ప్లాన్ చేసింది కూడా శివధర్ రెడ్డే. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో పనిచేశారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పులలో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగా శివధర్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థంగా కాపాడిన వ్యక్తిగా శివధర్ రెడ్డికి మంచి పేరు ఉంది.

విశాఖపట్నం పోలీస్ కమిషనర్ గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం %జాతీఅజవ జాత్రీఅజవ% క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేసిన శివధర్ రెడ్డి.. పర్సనల్ వింగ్ లో ఐజి, అడిషనల్ డీజీ పని చేశారు. అడిషనల్ డీజీపీ రోడ్ సేఫ్టీ గాను అనుభవం. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్ గా మళ్లీ శివధర్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. 2024లో డీజీపీ ర్యాంక్‌కి ప్రమోట్ చేసింది. కెరీర్‌లో ఇప్పటికి గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు అందుకున్నారు శివధర్ రెడ్డి.

1994లో సివిల్ సర్వీసెస్ సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం పొందారు.

శివధర్‌రెడ్డి ప్రొఫైల్

శివధర్‌రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామం

హైదరాబాద్ నగర పరిధిలోనే ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పూర్తి..

కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్

1994లో సివిల్ సర్వీసెస్ ఉద్యోగం సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశం

2014-16 వరకు రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు

2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ప్లాన్

గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా విధులు

బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్లగొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలు

జిల్లాల ఎస్పీగా, డీఐజీ (ఎస్ఐబీ)గా మావోయిస్టుల అణచివేతలో శివధర్‌రెడ్డి కీలక పాత్ర

2007లో మక్కా మసీదు బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పుల్లో 14 మంది మృతి తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్‌రెడ్డిని నియామకం

అత్యంత ఉద్రిక్త పరిస్థితుల్లో శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడంలో కీలక పాత్ర

2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియామకం

గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు

# సింగరేణి సహా కోల్ ఇండియా కార్మికులకు రూ. 1,03,000 పనితీరు ఆధారిత ప్రోత్సాహకం

సింగరేణి ఉద్యోగులకు కోల్ ఇండియా దసరా బోనస్‌ను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్‌లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 1,03,000 చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కిషన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని రూ. 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శాశ్వత ఉద్యోగులు కానివారికి కూడా బీమా రక్షణ కల్పించామని చెప్పారు. తమ నిర్ణయాలు ఉద్యోగుల సమగ్ర సంక్షేమం వైపు ఒక ముందడుగు అని కిషన్ రెడ్డి అభివర్ణించారు. ఎక్స్‌గ్రేషియాను కూడా రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలలో సీఎండీ నుంచి కార్మికుని వరకు అందరికీ డ్రెస్ కోడ్ తీసుకువచ్చామని తెలిపారు. పండుగ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పనితీరు ప్రోత్సాహకం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, మార్గనిర్దేశనం తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కోల్ ఇండియా పరివార్ భారతదేశం యొక్క బలాన్ని నిరూపించిందని ఆయన కొనియాడారు. కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' అనే మంత్రం బొగ్గు రంగాన్ని సరికొత్త సంకల్పంతో ముందుకు తీసుకు వెళ్లడానికి ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మెట్రో ఆస్తులపై రేవంత్ కన్ను..

సీఎం వేధించడంతోనే మెట్రో నుంచి ఎల్అండ్‌టీ ఔట్ మేడిగడ్డ బరాజ్ విషయంలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే కుట్రలో భాగం కానందుకే ఆ సంస్థపై సీఎం పగబట్టారు ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు నుంచే.. నానా రకాలుగా కక్ష రేవంత్ ప్రతి సీమ్ వెనుక ఒక సామ్ దాగి ఉంటుంది మేం సృష్టించిన 20 వేల కోట్ల ఆస్తిని మీ చేతిలో పెడితే, మీరు 15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దితే ఊరుకోం సీఎంకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక కరోనా కష్టకాలాన్ని కూడా ఎదురొన్న ఎల్అండ్‌టీ సంస్థ ఇప్పుడు ఎందుకు వెళ్లి పోయింది? పెట్టుబడులకు స్వర్గధామంగా ఉన్న తెలంగాణకు ఇది ఒక మాయని మచ్చ. ఫ్రీబస్ వల్ల మెట్రోకు జరుగుతున్న నష్టం గురించి మాట్లాడినందుకు.. స్వయానా ముఖ్యమంత్రే ఎల్అండ్‌టీ సీఎఫ్‌వోను జైల్లో వేయిడని చెప్పిన అన్నారు. ఇంత బహిరంగంగా బెదిరింపా? ఇంత అరాచకమా? తప్పులు ఎత్తి చూపితే జైల్లో వేస్తారా? -కేటీఆర్: హైదరాబాద్ మెట్రో నుంచి ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ గెంటివేత వెనుక 280 ఎకరాల భారీ భూ కుంభకోణం దాగి ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. మెట్రోకు కేటాయించిన భూములు, మాల్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరుల కన్నుపడిందని, వాటిని కాజేయడానికే ఎల్అండ్‌టీ సంస్థను కక్షగట్టి వేధించి తప్పుకొనేలా చేశారని విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ బాధ్యతారాహిత్య, అనాలోచిత చర్యలతో రాష్ట్ర ప్రజలపై ఒకరోజే ఏకంగా రూ.15 వేల కోట్ల అప్పుల భారం పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏం చేసినా దాని వెనుక ఒక సీమ్, ఒక సామ్ ఉంటుందని ఆరోపించారు.సబ్ కమిటీ వేయలేదని, క్యాబినెట్‌లో చర్చించలేదని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తాము రూ.20 వేల కోట్ల ఆస్తిని సృష్టించి చేతిలో పెడితే సీఎం రేవంత్‌రెడ్డి రూ.15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దడాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, జీవన్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, పార్టీ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్అండ్‌టీ సంస్థ నిష్క్రమణ వెనుక ఉన్న కుట్రలు, ప్రభుత్వ వైఫల్యాలను పూసగుచ్చినట్టు వివరించారు.కోవిడ్‌లు సరిపోనంతగా అభివృద్ధి చేశాం ముఖ్యమంత్రి వ్యక్తిగత కక్ష సాధింపు, అహంకారపూరిత, నియంతృత్వ పోకడల కారణంగానే ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ హైదరాబాద్ మెట్రో నుంచి అర్ధాంతరంగా వైదొలగాల్సి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే ఫ్రీగా మరమ్మతులు చేస్తామని ఎల్అండ్‌టీ సంస్థ ముందుకురావడమే రేవంత్‌రెడ్డికి కంటగింపుగా మారిందని, అప్పటి నుంచే ఆ సంస్థపై కక్షగట్టి ఆ సంస్థను రాష్ట్రం విడిచి వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. '2014లో మేము అధికారంలోకి వచ్చే నాటికి మెట్రో పనులు కేవలం 20-25 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్ర విభజనతో రైడర్ షిప్ తగ్గుతుందని ఎల్అండ్‌టీ సంస్థ ఆందోళన చెందితే స్వయంగా కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు.ప్రజా రవాణా ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తిగా, హైదరాబాద్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని భరోసా ఇచ్చి పనులను పరుగులు పెట్టించారు. కేవలం మూడేండ్లలోనే 2017 నవంబర్ 29న ప్రధాని మోదీ చేతుల మీదుగా మొదటి దశను ప్రారంభించాం. కరోనా కష్టకాలంలోనూ సంస్థ నష్టాల్లో ఉన్నదని భయపడితే కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. రూ.3,000 కోట్ల వడ్డీలేని రుణం (సాఫ్ట్ లోన్) మంజూరు చేసి, అందులో 900 కోట్లు విడుదల చేసి మెట్రోను కాపాడారు. మా ప్రయాణించే హయాంలో రోజుకు 5 లక్షల మంది ప్రయాణించే స్థాయికి, పీక్ అవర్స్‌లో కోచ్‌లు సరిపోనంతగా మెట్రోను అభివృద్ధి చేశాం. 69 కిలోమీటర్ల లైన్ పూర్తిచేసి, దేశంలోనే ఢిల్లీ తర్వాత రెండో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం. కాంగ్రెస్ హయాంలో ఆవాస హోటల్ వరకే ఉన్న మెట్రోలైన్‌ను, లక్షలాది ఐటీ ఉద్యోగులు పనిచేసే మైండ్‌స్పేస్ వరకు పొడిగించి, సైకిళ్లను నిర్మించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాం' అని కేటీఆర్ వివరించారు.హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించినట్టు కేటీఆర్ చెప్పారు. 'మేము అధికారం నుంచి దిగిపోయే నాటికే 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించాం. ఓఆర్ఆర్ చుట్టూ 160 కి.మీ., భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ వరకు విస్తరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపాం. అత్యంత కీలకమైన మైండ్ స్పేస్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోకు టెండర్లు పూర్తిచేసి, కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేయించాం. భూసేకరణ అవసరం లేకుండా, పిల్లర్లు లేకుండా భూమ్మీదనే నిర్మించేలా దీనిని డిజైన్ చేశాం. కానీ, రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే తీసుకున్న మొదటి అనాలోచిత నిర్ణయం ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు. నా భూములు ఉన్నాయని, బీఆర్ఎస్ నేతలకు లబ్ధి చేకూరుతుందని పిచ్చిపిచ్చి ఆరోపణలతో ప్రాజెక్టును రద్దుచేసి ఎల్అండ్‌టీపై మొదటి దెబ్బ వేశారు. అప్పటి నుంచే సీఎంకు, ఆ సంస్థకు మధ్య పంచాయితీ మొదలైంది' అని కేటీఆర్ తెలిపారు. పెట్టుబడులకు స్వర్గధామమైన తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ ఎందుకు పారిపోయిందో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్‌చేశారు.'మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడకుండా తమ సొంత ఖర్చులతో రిపేర్ చేస్తామని ఎల్అండ్‌టీ సంస్థ ముందుకొచ్చింది. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని బద్నాం చేద్దామనుకున్న రేవంత్‌రెడ్డి ప్రచారానికి ఇది గండికొట్టింది. తమ రాజకీయ లబ్ధికి ఎల్అండ్‌టీ సహకరించలేదనే కోపంతో సీఎం ఆ సంస్థపై పగబట్టారు. అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్ మెట్రో వరకు ప్రతి విషయంలో ఆ సంస్థను వెంటాడి, వేధించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో టెండర్ వేసిన ఎల్అండ్‌టీకి క్వాలిఫికేషన్ లేదని చెప్పి, తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాస్‌రెడ్డి సంస్థకు పనులు కట్టబెట్టారు. మేడిగడ్డ కూలిపోయిందని చెప్పకుంటే బ్లాక్ లిస్టులో పెడతా? అని బెదిరించారు.

## భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. గురువారం రాత్రి మొదలైన వాన.. శుక్రవారం రాత్రి వరకు పడుతూనే ఉన్నది. సంగారెడ్డి, పటాన్‌చెరు, ఆందోల్ నియోజకవర్గాల్లో వాన దంచికొట్టింది. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించింది. వందలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. సంగారెడ్డి, పటాన్‌చెరు పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. 65వ నంబర్ జాతీ య రహదారిపైకి వరద చేరింది. పెద్దపత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. చెరువులు, కుంటలు జలమయమయ్యాయి. సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. పదిగేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. శనివారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా పుల్కల్ మండలంలో 10.1 సెం.మీ వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా కొండపోచమ్మసాగర్ సందర్శనను నిషేధిస్తూ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు.

జయశంకర్‌భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్‌కు వరద పోటెత్తుతున్నది. గురువారం బరాజ్ ఇన్‌ఫ్లో 7,09,850 క్యూసెక్కులు కాగా, శుక్రవారం 8,35,800 క్యూసెక్కులకు పెరిగింది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలోని సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద ఉద యం నుంచి పెరుగుతూ సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది. శుక్రవారం ఎగువ నుంచి 7,84,920 క్యూసెక్కుల వరద వస్తున్నట్టు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ మొత్తం 59 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో శ్రీరామ్‌సాగర్‌తోపాటు ఛత్తీస్‌గఢ్ నుంచి అధికంగా వరద వచ్చి గోదావరిలో చేరుతున్నది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 45 అడుగులకు చేరింది. గురువారం అర్ధరాత్రి 35.90 అడుగులున్న నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 44.80 అడుగులకు చేరింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక డైవర్షన్ రోడ్డుపైకి వరద చేరింది. భద్రాచలం- చర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఎగువన భారీ వర్షాలతో ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. శుక్రవారం జూరాల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 2,41,000 క్యూసెక్కుల వరద రాగా 35 గేట్లు ఎత్తి దిగువకు 2,40,450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. టీబీ డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 14,048 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 13,792 క్యూసెక్కులు నమోదైంది. ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 17,100 క్యూసెక్కులు ఉండగా, ప్రధాన కాల్వకు 579 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దిగువన సుంకేశుల బరాజ్‌కు 16,521 క్యూసెక్కుల నీరు చేరుతున్నది. శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో 3,53,577 క్యూసెక్కులు రాగా ఎనిమిది క్రస్ట్‌గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2,15,424 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

ఆంధ్రప్రాంతానికి చెందిన పశువుల కాపరులు తమ గోవులను మేత కోసం తెలంగాణకు తరలిస్తున్న క్రమంలో శుక్రవారం చందంపేట మండలంలో నాగార్జునసాగర్ వెనుకజలాలను దాటించారు. శ్రీశైలం అటవీ ప్రాంతం దాటుకొని తెలంగాణలోకి ప్రవేశించాలంటే 150 కి.మీ. మేర రావాల్సి ఉన్నది. దీంతో 2 కి.మీ. మేర కృష్ణాజలాలను దాటిస్తే చుట్టూ తిరగాల్సిన పని ఉండదని భావించిన పశువుల కాపరులు తమ గోవులను నాగార్జునసాగర్ వెనుకజలాల నుంచి నల్లగొండ జిల్లాలోని ఏలేశ్వరం గుట్టకు తరలించారు.భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బెగ్లూర్‌లో ఇంటిగోడ కూలి మంద లక్ష్మి(42)మృతి చెం దింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామానికి చెందిన మంద దుర్గయ్య ఇంటిగోడ శుక్రవారం తెల్లవారుజామున కూలింది. వక్షవతంతో కొన్నేళ్లుగా మంచానికే పరిమితమైన దుర్గయ్య భార్య లక్ష్మి తలపై గోడ పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దుర్గయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.

మన్యంలోనే మృతి..కుమ్రంభీం జిల్లా కెరమెరి మండలం జన్నాపూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధుడిని దవాఖానకు తీసుకెళ్లేందుకు వాగు దాటిస్తుండగా మధ్యలో మృతి చెందారు. గ్రామానికి చెందిన భీమనాయక్(78)కు గురువారం ఛాతి లో నొప్పి రావడంతో దవాఖానకు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నది.

## రేవంత్ స్పందించకుంటే సమాధి అవుతా

హైదరాబాద్: తానిచ్చిన వినతిపై 21 నెలలైనా సీఎం రేవంత్ స్పందించడం లేదని, ఈ జాప్యమే తన చావు కు దారితీస్తుందేమోనని మాజీ డీఎస్పీ నళిని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రిపోర్టుపై సీఎం ఎటూ తేల్చకుంటే సజీవ సమాధి అవుతానని హెచ్చరించారు. మరణ వాంగ్మూలం పేరిట శుక్రవారం ఆమె మరో సంచలన లేఖ ను విడుదల చేశారు. తన దుస్థితికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమ ని ఆరోపించారు. తనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయ దం, వెంటాడి వేటాడటమే తన సమస్యకు మూలకారణమని తెలిపారు. ఇప్పటి కాంగ్రెస్ సర్కార్‌కు తానిచ్చిన ఓ రిపోర్టుపై 21 నెలలైనా చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడం మరో కారణమని పేర్కొన్నారు. ఇదే జాప్యం తన చావుకు దారితీస్తుందేమోనని ఆవేదన వ్యక్తంచేశారు. తన విషయాన్ని ఎటూ తేల్చకపోతే సజీవ సమాధి అవుతానని హెచ్చరించారు.

## ఆదాయం కోసం సర్కార్ అడ్డదారులు



ఆదాయం పెంచుకునేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ అడ్డదారులు తొక్కుతున్నదని, ఆయన పాలనలో ప్రజలపై పన్నుల భారం పెరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. 6 గ్యారెంటీలు, 420 హామీల అమలు ఊసే లేదని, కానీ, మద్యం ద్వారా ఆదాయం రెట్టింపు చేసుకునే దిశగా కొత్త పాలసీ తెచ్చారని శుక్రవారం ఎక్స్ వేదికగా ఆయన మండిపడ్డారు. కేసీఆర్ తెచ్చిన పథకాలకు కోతలు పెడుతున్నారని, పథకాలు పన్నుల వాతలు తప్ప.. ఈ 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. ఇప్పటికే మద్యం ధరలను ఇష్టానుసారంగా పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు కొత్త పాలసీని తెచ్చిందని ధ్వజమెత్తారు. 'ఉన్నచోట మద్యం షాపుల దరఖాస్తు ఫీజును ఏకంగా రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడమేమిటని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే మోసపు పనులతో ప్రజలను దగా చేస్తున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీని తుంగలో తొక్కి ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారేలా చేస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజలకు మద్యం తాగించడం, ఖజానా నింపుకోవడం అనే విధానాన్ని రేవంత్‌రెడ్డి సర్కార్ పాటిస్తున్నదని, అందుకోసం అన్యక్రకాల మద్యంపై ధరలు పెంచిందని విమర్శించారు. మద్యం అమ్మకాలు టార్గెట్ రీచ్ కాలేదంటూ అధికారులకు మెమోలు ఇచ్చిన ఘనత ఈ రేవంత్ సర్కారుదేనని తెలిపారు. ఊరుకో వైన్స్ బ్రూవరీ తెచ్చి, తాగుబోతుల తెలంగాణగా చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. అద్దదారులు తొకడం, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడటం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు.కోఠి ఈఎన్‌టీ దవాఖాన నాలాకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో 'బ్లాక్‌ఫంగస్' వంటి మహమ్మారికి అద్భుతంగా సేవలు అందించిన దవాఖాన పరిస్థితి.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అధ్వానంగా తయారైందని మండిపడ్డారు. దవాఖాన నాలాకు మరమ్మతులు చేయకపోవడంతో భారీ వర్షం పడిన ప్రతిసారి రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి దవాఖానలోకి వరద రాకుండా చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## త్వరలోనే గాజాపై ఒప్పందం: ట్రంప్

గాజాలో కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు ఒక కీలక ఒప్పందం త్వరలోనే కుదరబోతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. బందీలను తిరిగి తీసుకురావడం, యుద్ధానికి ముగింపు పెట్టడం వంటి అంశాలు ఈ ఒప్పందంలో భాగంగా ఉంటాయని తెలిపారు.న్యూయార్క్‌లో నిర్వహించనున్న రైడర్ కప్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు బయలుదేరే ముందు, వైట్‌హౌస్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు."గాజాపై ఒక ఒప్పందం కుదిరే దిశగా ఉన్నాం. ఇది బందీలను తిరిగి తీసుకురావడమే కాదు, యుద్ధానికి ముగింపు కలిగించే ఒప్పందంగా మారుతుంది," అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ట్రంప్ వెల్లడించలేదు.ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం పశ్చిమాసియాలో శాంతి సాధన కోసం రూపొందించిన 21-పాయింట్ల ప్రణాళికను ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్, ఈజిప్ట్, జోర్డాన్, టర్కీయే, ఇండోనేసియా, పాకిస్థాన్ వంటి దేశాలకు పంపినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్‌పై చేపట్టిన సైనిక ఆపరేషన్‌ను తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. "పాశ్చాత్య దేశాల ఒత్తిడి వల్ల కొందరు పాలస్తీనాను దేశంగా గుర్తించినా, ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గదు," అని ఆయన తేల్చి చెప్పారు.ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

సత్యమేవ జయతే

శనివారం 27 సెప్టెంబర్ 2025

**వికారాబాద్ మున్సిపల్ పట్టణంలో పురుగులు, ఈగల దోమలతో చికెన్ మటన్ బిర్యానీ పెడుతున్న రెస్టారెంట్లపై ఫుడ్ సెక్యూరిటీ అధికారులు చర్యలు తీసుకోవాలి, జిల్లా అధికారులు పర్యవేక్షణ సక్రమంగా లేనందున ఇలా జరుగుతుంది. నిరంతరం పర్యవేక్షణ జరపాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్...**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంత బార్ రెస్టారెంట్లో ఫుడ్ లో ఈగలు దోమలు పురుగులతో దర్శనమిస్తున్న ఫుడ్ ను, కస్టమర్లకు పెడుతున్న రెస్టారెంట్ యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకొని, వెంటనే సీజ్ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాము. వికారాబాద్లో ఫుడ్ సెక్యూరిటీ అధికారులు సక్రమంగా పనిచేయందుననే ఇలాంటి ఘటనలు రోజురోజుకు పునరుద్ధమవుతున్నాయి. ఫుడ్ సెక్యూరిటీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఏలాంటి నాణ్యత లేకుండా ఉప్పు పసుపు కారం పొడి చికెన్ మటన్ లో తీగలు దోమలు పురుగులతో దర్శనమిస్తున్నవి. ఫ్రిడ్జ్ లో పెట్టిన బిర్యాని ఫుడ్డు వడ్డిస్తున్న రెస్టారెంట్లపై హెూటల్స్ పై జిల్లా అధికారులు ముక్కుమ్మడిగా పర్యవేక్షణలు జరిపి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని వెంటనే సీజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము వికారాబాద్ లో ఫుడ్ సెక్యూరిటీ అధికారులు సక్రమంగా పనిచేయందుని ఇలాంటి ఘటనలు రోజురోజుకు పునరుద్ధమతా ఉంటే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పేదల జీవితాలతో చెలగడం మాడుతున్న ఫుడ్ సెక్యూరిటీ అధికారులపై రెస్టారెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని వెంటనే రెస్టారెంట్లు సీజ్ చేయాలని కోరుతున్నాము. లేనిచో పై అధికారులకు పిర్యాదు చేస్తాము.ఆందోళన పోరాటాలు తప్పవన్నారు.

## తెలంగాణ వీరవనిత చాకలిఐలమ్మ!..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు సిపిఎం,కెవిపిఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యు.బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ...

వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాక విముక్తి కోసం జమీందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తాను పండించిన వరి పంటను భూస్వాములు తీసుకెళ్తుంటే అడ్డుకొని వీరోచితంగా పోరాడిన మహిళ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.వీరతెలంగాణ సాయుధ పోరాటంలో పేదలకు భూములు పంచాలని వారి భూములలో ఎర్రజెండాను పాతి పది లక్షల ఎకరాల భూములు పంచిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన ప్రముఖ పాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ,వీర తెలంగాణ సాయుద పోరాటంలో 4000 మంది చనిపోవడం జరిగింది అని తెలంగాణ రాష్ట్రంలో భూములు పంచిన చరిత్ర కేవలం ఎర్రజెండాకు మాత్రమే దక్కిందని,అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టాలని మహిళలనుగౌరవించి,లి

మహిళలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఇవ్వలనిలి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు కోసం ప్రభుత్వాలపై ఉద్యమించవలసి అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల రాజు,%జ%,రవికుమార్,సి. శేఖర్,పకిరప్ప,ఇస్మాయిల్, దోర్నాల వెంకటేష్,శాంతు తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా లో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు..



సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు) సుదీర్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని, ఆమె పోరాటం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్ఓ మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డీటీడీఓ కమలాకర్ రెడ్డి, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మతో పాటు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

**తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు**

**ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరం**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా డి ఆర్ డి ఎ ,మెప్మా,ఉద్యానవన , శిశు సంక్షేమ,శాఖ ల వారి అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గౌరీమాత పూజ నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళల ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిషనల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బాయిల్ రైస్ మిల్ వ్యర్థ జలాలతో పంట పొలాలు నష్టపోతున్నప్పటికీ పలుమార్లు రైతులు యాజమాన్యానికి చెప్పినప్పటికీ చర్యలు శూన్యం...





**గుమ్మడిదల టోల్గేట్ గేట్ ప్రధాన రహదారి నుండి వెళ్తున్న ప్రయాణికుల కళ్ళల్లో తౌడు దుమ్ము దూళి పడి ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ పట్టించుకోని యాజమాన్యం...**

సత్యమేవ జయతే - గుమ్మడిదలగుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి టోల్గేట్ గేట్ సమీపంలోని బాయిల్ రైస్ మిల్ వ్యర్థాలతో పంట పొలాలు నష్టపోతున్నప్పటికీ బాయిల్ రైస్ మిల్ యాజమాన్యం సంబంధిత శాఖ అధికారులకు నయానా భయానా ముట్ట చెప్పుకుంటూ గత కొన్ని సంవత్సరాలుగా బాయిల్డ్ రైస్ మిల్ ను నడిపిస్తున్నప్పటికీ కనీసం అందులో పని చేస్తున్న కార్మికులకు అనారోగ్యాలకు గురికాకుండా కనీసం దుమ్ము ధూళి కడుపులోకి పోకుండా ఉండడానికి మాస్కులన్న ఇవ్వకుండా ఇతర రాష్ట్రపు కార్మికులతో పనులు చేపించుకుంటూ వారు ఆనారోగ్యాల బారిన పడిన వారికి మెరుగైన వైద్య చికిత్సలు చేయించకుండా వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు పక్కనే ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నప్పటికీ ఎందరో గర్భిణీ స్త్రీలు మహిళలు వివిధ గ్రామాల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి చికిత్సలు చేసుకోవడానికి వచ్చిన మహిళలంతా దుర్గంధమైన వాసనలు వెదజల్లుతున్న బాయిల్ రైస్ మిల్ వాసనకు దుమ్ముదులికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్లు మహిళలు వాపోతున్నారు ప్రధాన రోడ్డు నుండి వెళ్లి ప్రయాణికులు వాహనాలు నడుపుతూ వెళ్లే వారి కళ్ళల్లో దుమ్ము దూళి పడి ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ కనీసం బాయిల్ రైస్ మిల్ యజమానులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే సంబంధిత శాఖ అధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని రైస్ మిల్ యజమానిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రయాణికులు మహిళలు ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ ఆడబిడ్డల చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ : మెతుకు ఆనంద్





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా %దీ=ా% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, వికారాబాద్ మండల %దీ=ా% పార్టీ మాజీ అధ్యక్షులు కమాల్ రెడ్డి, వికారాబాద్ పట్టణ %దీ=ా% పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వికారాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, నాయకులు %=%.మల్లేశం, మంచన్ పల్లి సురేష్, ఎన్నెపల్లి గోపి మరియు దశరథ్ రెడ్డి పాల్గొన్నారు

# అనంత బార్ అండ్ రెస్టారెంట్ లో పురుగుల కలకలం..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్: వికారాబాద్ పట్టణంలోని అనంత బార్ అండ్ రెస్టారెంట్ లో కారంపొడి మసాలాలలో కుప్పలు తెప్పలుగా పురుగులు దర్శనమివ్వడం కల కలం సృష్టించింది.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా రెస్టారెంట్ ను పరిశీలిస్తే కళ్ళు బైర్లు కమ్మే విషయాలు వెలుగు చూశాయి. అవేంటనేది ఇప్పుడు మీరు వింటే గనుక ఆ రెస్టారెంట్ వైపు కన్నెత్తి కూడా చూడరు. ఇక అసలు విషయానికొస్తే..రెస్టారెంట్ లోని డైనింగ్ టేబుల్ల పై ఉంచిన ఉప్పు,కారంపొడి డబ్బాలలో పురుగులు కుప్పలు తెప్పలుగా కనిపించడంతో కస్టమర్లు ఒక్కసారిగా కంగుతిన్నారు.ఇదేంటని రెస్టారెంట్ నిర్వాహకులను నిలదీయగా అప్పుడప్పుడు ఇలాంటివి సహజమేనని,మరోసారి రావులే తిని బయలుదేరండి అని చెప్పడం శోచనీయం కాగా..డైనింగ్ టేబుల్ల పైనే ఇలా ఉంటే ఇక కిచెన్ లో పరిస్థితి ఏంటని వెళ్ళి చూడగా నివ్వెర పోయే



విషయాలు వెలుగు చూశాయి.కుళ్ళిపోయిన కూరగాయలు, వండి ఉంచిన మిగిలిన ఆహారం ఏకంగా ఫ్రిడ్జ్ లో దర్శనం ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకసారి వండిన ఆహారం ఫ్రిడ్జ్ లో ఉంచితే అది విష పదార్థంగా మారుతుందని ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం పడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇక్కడ పూర్తి ఇలాంటి రెస్టారెంట్లపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇంత నిర్లక్ష్యంగా నడిపిస్తున్న ఇట్టి బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకొని రెస్టారెంట్లో సీజ్ చేయాలని కస్టమర్లు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రెండు లక్ష ల ఉద్యోగాలు ఇవ్వాలి..

**బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి.**

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరములోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఆధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు దగ్గర పడుతున్న ఉద్యోగాలు భర్తీ విషయం కాలయాపన దోరణికి నిరసనగా మరియు మ్నొక్కువడి అసెంబ్లీ వేదిక రిలీజ్ చేసిన జాబు క్యాలండరు వెంటనే విడుదలచేసి రాష్ట్రంలోని నిరుద్యోగులకు న్యాయము చేయాలని



కోరుతూ గత పన్నెండు, పదమూడు రోజులుగా ఆమరణ నిరహారదీక్ష చేస్తూన్న మన అశోక్ గారి ఆర్యోగం రోజురోజు రోజుకు క్షీణించి పోతున్నది కావున వేంటనే రాష్ట్రం ప్రభుత్వం మ్నొద్దు నిద్రను వీడి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వం ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేస్తున్నాము మరియు అశోక్ గారి ఆర్యోగం మెరుగు పడే వరకూ ప్రభుత్వం వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము సానుకూల నిర్ణయాలు తీసుకోకపోతే మా పార్టీ తరఫున నిరుద్యోగ సమస్యల పట్ల యువకులతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమానికి బిజెపి పార్టీ

సత్యమేవ జయతే
శనివారం 27 సెప్టెంబర్ 2025

## ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ గారిని కలిసిన పరిగి ఆర్టీసీ డిపో కొత్త మేనేజర్ కృష్ణమూర్తి....





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి ఆర్టీసీ డిపో నూతన మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి గారు,పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కృష్ణమూర్తి గారికి అభినందనలు తెలియజేసి,పరిగి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు.పరిగి డిపో అభివృద్ధి,ప్రయాణికులకు సౌకర్యాలు,సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు..

## వికారాబాద్ అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి :వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..శుక్రవారం ఉద్రుతంగా ప్రవహిస్తున్న వాగును మరియు వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించిన వికరాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ఈ సందర్భంగా ఆయన కింది వ్యాఖ్యలు చేశారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలి.

వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్లకూడదు. వర్షాలు తగ్గే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి.

అత్యంత అవసరం ఉండి ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాగులు దాటే సాహసం చేయరాదు.

రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

శిథిలావస్థలో ఉన్న వంతెనలపై, వరద ప్రవాహం ఉన్న రోడ్లపై ప్రయాణం చేయవద్దు.

వాగులు, నదులు, ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

## పాల్వంచలో జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యక్రమం



సత్యమేవ జయతే – పాల్వంచపాల్వంచ : ఈరోజు అనగా 25-09-2025 సాయంత్రం 4 గంటలకు పాల్వంచ కేడిపిఎస్ సెవెన్ స్టేజ్లోని జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుల విజయభాస్కర్ రావు గారు ముఖ్యంగా పాల్గొని ప్రసంగిస్తారు. ఆయన తెలిపినట్లుగా, ఈనెల ఆదివారం సాయంత్రం 4 గంటలకు కేటీపీఎస్ మెయిన్ గెస్ట్ హౌస్లో జాతీయ మాల మహానాడును నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంలో, తెలంగాణలో పోరాట యోధురాలు పెత్తందారీ వ్యవస్థకు సంబంధించిన చరిత్ర, ఆదిపత్య కులాల వర్గాల దురాహంకారాలపై అవగాహన కల్పించే అంశాలను ప్రదర్శించడం జరుగనుంది. ఈ కార్యక్రమం ద్వారా, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచే చకలి ఐలవ గారి ముని మరమరాలును ప్రజలకు తెలియజేయడం లక్ష్యం.

అదేవిధంగా, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత ఐలమ్మ గారు కూడా హాజరై పాల్గొననున్నారు. సంఘం ప్రతినిధుల ప్రకారం, కులమతాల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని వారికి ఆహ్వానం ఇవ్వడం జరిగింది.

జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం అధినేత బూరుగుల విజయభాస్కర్ రావు మాట్లాడుతూ, "మన భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచే, సమాజంలో సానుకూల మార్పులను తెచ్చే కార్యక్రమంగా ఈ మహానాడు నడవనుంది. కుల, మత భేదాలను మించిన ఒకతరహా ప్రజా అవగాహన కోసం ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమం, ముఖ్యంగా బహుజన శ్రామిక వర్గాల కోసం స్ఫూర్తిదాయకంగా, మరియు మాతృమూర్తి చకలి ఐలవ గారి సేవలను గుర్తు చేసుకుంటూ, పాల్వంచ ప్రాంతానికి ప్రత్యేక మహాత్మ్యం కలిగించేలా ఏర్పాటుచేయబడింది. ప్రతి ఒక్కరి హాజరు ఈ సందర్భానికి మరింత శక్తినిచ్చే విధంగా ఉంటుంది.

మీరు ఇష్టమైతే, నేను దీనిని ప్రెస్ రీలీజ్ రూపంలో పూర్తి, ఆకట్టుకునే రీడబుల్ పత్రికా కథనంగా కూడా మార్చి ఇవ్వగలను, అది మీడియా కోసం సిద్ధంగా ఉంటుంది.

## వీరవనిత చాకలి ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

సత్య మేవ జయతే బినారాయణఖేడ్భూమికోసం, భుక్తి కోసం నిస్వార్థంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మను తరతరాల ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ పిలుపునిచ్చారు.శుక్రవారం పెద్దశంకరంపేట్ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %–%"ఈ భూమినాది%ొ% పండించిన పంటనాది%ొ% నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు" అంటూ దొరల గుండెల్లో జ్వాలలు రేపిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చిట్యాల ఐలమ్మగా పిలువబడిన ఆమె, తెలంగాణ రైతాంగ పోరాటానికి తొలి కాంతిరేఖ, మహిళల ధైర్యసాహసాలకు మార్గదర్శకురాలని ఎంపీ పేర్కొన్నారు.కార్యక్రమంలో శంకరంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పైసలే లేవు... పండుగ నిర్వహణ ఎలా?

**డబ్బులు లేక కార్మికులకు ఇవ్వక కార్యదర్శులు ఇబ్బందులు**

**బతుకమ్మ దసరా పండుగలు గ్రామపంచాయతీ కార్మికులకు కార్యదర్శులకు భారంగా మారిన పండగలు**

**పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారిన పండుగ ఏర్పాట్లు, సంవత్సరం గడిచినా విడుదల కాని నిధులు**

**సంవత్సరపు పండుగ ఎస్ఎఫ్సీ నిధులు**

**ఆర్థిక, మానసిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ప్రభుత్వ ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి**




సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ అతిపెద్ద పండుగ.. గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జనాభాకనుగుణంగా గ్రామపంచాయతీల్లో ఉన్న జనరల్ ఫండ్ నుండి నిధులు వాడుకునే వెసులుబాటు ఉండడంతో గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ పండుగ వేడుకల కోసం ఘనంగా ఏర్పాట్లు చేసేవారు. సర్పంచ్ పదవి కాలం ముగిసి పంతొమ్మిది నెలలు దాటినా ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు. అప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులే అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలను నెట్టుకొస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో గ్రామాలకు వచ్చే సెంట్రల్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ ఫండ్స్ నిలిచిపోయాయి. కాగా నేటి నుండి బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతున్న దృష్ట్యా, పంచాయతీ కార్యదర్శులకు గుబులు పుట్టుకుంది. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేకపోవడం, ఉన్న ఖాతాలను ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో అవి అమలు అయ్యేలా కనిపించడం లేదు. పైసలే లేవని... పండుగ నిర్వహణ ఎలా చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి మండలంలో ప్రతి గ్రామపంచాయతీలకు గానూ పెద్ద గ్రామపంచాయతీలకు 50 వేలు, చిన్న గ్రామపంచాయతీలకు సుమారు 20 వేలు వరకు ఖర్చు అవుతుందని, ఇప్పటికే అప్పులు చేసి గ్రామపంచాయతీల్లో చిన్న, చితకా పనులు చేశామని, పండుగ కోసం మళ్లీ అప్పులు తెచ్చి ఏర్పాట్లు చేయాలంటే ఆర్థిక భారం తలకు మించిన భారంగా మారుతుందని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు.

ప్రత్యేకాధికారులు ఉన్నా వారు ఆర్థిక విషయాల్లో పట్టించుకోవడంలేదని వాదన. లి సంవత్సరం గడిచినా విడుదల కాని

గత సంవత్సరపు ఎస్ఎఫ్ సి పండుగ నిధులు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించాలని గ్రామపంచాయతీకి 20వేలు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిధుల నుండి విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయగా, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా ఏర్పాట్లు చేవారు. జిపి ఖాతాలు ప్రభుత్వం ఫ్రీడ్ చేయడంతో సంవత్సరం గడిచినా ఆ నిధులు ఇంకా ట్రెజరీలోనే మూలుగుతున్నాయి. మళ్ళీ పండుగ రూపంలో కార్యదర్శుల నెత్తిన పిడుగు పడినట్లయింది. పండుగ నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మానసిక, ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు మాత్రమే....

రాష్ట్రంలో మానసిక, ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు మాత్రమే.. ఇరవై నెలలుగా సెంట్రట్, స్టేట్ ఫైనాన్స్ నిధులు నిలిచిపోవడం, జిపిల్లో డబ్బులు లేకపోవడంతో ఒక్కో పంచాయతీ కార్యదర్శి ఇప్పటి వరకు సుమారు రూ.2 లక్షల నుండి 5 లక్షల వరకు అప్పులు తెచ్చి ఖర్చు పెట్టినట్లుగా సమాచారం. ఓ వైపు గ్రామాల్లో చిన్న సమస్య వచ్చినా ప్రజలు నాయకులు విరుచుకుపడేది మరో వైపు ఉన్నతాధికారులు విరుచుకుపడేది కార్యదర్శులపైనే, ఎవరికీ కోపం వచ్చినా ఐలయ్యేది జిపి కార్యదర్శులే, గ్రామాల్లో పనులు చేసి అప్పులపాలయ్యామని, గత సంవత్సరం వందుగ నిధులు ఇంకా రాలేదని, మళ్లీ పండుగ నిర్వహణ అంటే చాలా కష్టంగా మారుతుందని పలువురు కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గత సంవత్సరపు పండుగ నిధులు విడుదల చేసి, నేటి నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు నిధులు విడుదల చేయాలని జిపి కార్యదర్శులు కోరుతున్నారు.

## తెప్ప తిప్పలు ఇంకెన్నాళ్ళు..? ప్రమాదకరంగా వాగు దాటుతున్న గ్రామస్థులు



సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రానికి కేవలం 4 కిలో మీటర్ల దూరంలో ఉన్న గుండి గ్రామానికి వంతెన లేక గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పెద్ద వాగుపై 2006లో వంతెన నిర్మాణం ప్రారంభించగా నేటికీ పిల్లర్ల దశలోనే మగ్గుతోంది. దీంతో ఆ గ్రామస్థుల వంతెన కల కలగానే మిగిలిపోతొంది. వర్షా కాలంలో గ్రామానికి జిల్లా కేంద్రానికి రాకపోకలు నిలిచిపోతాయి. ఏదైనా అత్యవసరమైతే నాటు పడవ, థర్మకోల్తో చేసిన తెప్పలే గ్రామస్థులకు దిక్కవుతున్నాయి.

గ్రామస్థులు అనేక సార్లు ఫిర్యాదులు చేసిన, ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వంతెన పూర్తి అయ్యేవరకు ఎన్నికలు బహిష్కరిస్తామని గ్రామస్థులు బోర్డులు పెట్టగా అధికారులు సర్ది చెప్పి ఎన్నికలు జరిపించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి గా ఉన్న సీతక్క గ్రామాన్ని సందర్శించి వాగులో నడిచి చూసి వంతెనను పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు ఎలాంటి కదలిక లేదు.

తాజాగా గ్రామస్థులు. శుక్రవారం థర్మకోల్తో చేసిన తెప్ప సహాయంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బిక్కు బిక్కుమంటూ వాగు దాటారు. ఇంకెన్నాళ్ళు మాకి దుస్థితి అంటూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైన వంతెనపై ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణం పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జిల్లాలో ఫస్ట్ ఏటీసీ..!

## ప్రారంభానికి ముహూర్తం

## ప్రారంభించనున్న

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి...




సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా
తాండూరు, : ఐటీఐ కాలేజీల స్థానంలో వికారాబాద్ జిల్లాలో మొట్ట మొదటిగా అందుబాటులోకి తెచ్చిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారయ్యింది. తాండూరులోని ఏటీసీ సెంటర్‌ను రేపు ప్రారంభించనున్నారు.

ఈ విషయాన్ని కేంద్రం ప్రతినిధులు తెలిపారు. హైదరాబాద్ రోడ్డు మార్గం డబుల్ బెడ్ రూం ఇండ్ల సమీపంలోని కొత్తగా నిర్మించిన కేంద్రాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఏటీసీలో అధునాతన పరికాలు అందుబాటులో ఉంచారు. ప్రారంభించబోతున్న ఏటీసీ సెంటర్‌లో అడ్మిషన్లు కూడా పూర్తి అయ్యి తరగతులు కూడా కొనసాగుతున్నాయి. మొత్తం ఆరు కోర్సులతో ఏటీసీ సెంటర్ కొనసాగుతోంది. అన్ని కోర్సులలో 160 సీట్లు ఉండగా అన్ని అడ్మిషన్లు పూర్తి కావడంతో పాటు రిజర్వ్‌డులో మరో 20 అడ్మిషన్ లు ప్రారంభం చేస్తాం అన్ని తెలిపారు.

### ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు

### నేటి తరానికి ఐలమ్మ ఆదర్శం గ్రామ కార్యదర్శి నరేష్ చారి

### ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి : రాజ్ కుమార్

సత్య మేవ జయతే బి మనూర్‌చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం మనూర్ దవ్వూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరుపుకున్నారు. గ్రామస్తులంతా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు పంచాయతి కార్యదర్శి నరేష్, ఐలమ్మ సంఘం నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత.. చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రభుత్వం చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయలన్నారు. ప్రతి ఏటా ఘనంగా ఆమె జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమారెడ్డి, శివ గోండ, అంజు గోండ, నర్సా రెడ్డి, మోహన్ రెడ్డి, సంగప్ప, ఎవన్, రఫీ, అనిల్ రెడ్డి, యాదన్న, మాణిక్ పటేల్, ఎం. నర్సింలు, టీ.నర్సింహులు, ఎం రాములు. మొగులాన్ సాబ్, సిద్దన్నా, సంగప్ప, కుమ్మరి దుర్గన్న, గుండయ్య స్వామి, నరసింహారెడ్డి, నాగయ్య స్వామి, సిద్ధప్ప, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## వికారాబాద్ అనంతబార్ తనిఖీ చేసిన

## వికారాబాద్ మున్సిపల్ అధికారులు..

## 1000,0 జరిమానా...మున్సిపల్ హెల్త్

## అసిస్టెంట్ యేసు దాస్...





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ అధికారులు అనంతబార్ ను తనిఖీ చేశారు.మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ యేసు దాస్ ఆధ్వర్యంలో అనంత బార్ కు 1000,0 రూపాయలు జరిమానా వేశారు. బార్ లో ఫ్రీజ్ లో కూలి పోయిన వంటల కు వస్తువులు పెట్టారు. ప్రతి హోటల్ ను వికారాబాద్ మున్సిపల్ తనిఖీ చేయాలి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జరిమానా మాత్రమే వేస్తున్నారు కానీ హోటల్ లపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

# కీ. శే. కే. విద్యాసాగర్ గారి 3వ వర్ధంతి సభ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో దళిత ఉద్యమం, అంబేద్కర్ వాదిత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషికి గుర్తుగా, తెలంగాణలో ప్రసిద్ధ రాజకీయ మరియు సామాజిక నాయకుడు కీ. శే. కే. విద్యాసాగర్ గారి 3వ వర్ధంతి సభను 26-09-2025న హైదరాబాద్, సైఫాబాద్‌లోని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది.
సభకు తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుండి వివిధ సంఘాల, బస్తీల నాయకులు హాజరై, విద్యాసాగర్ గారికి ఘన నివాళులు అర్పించారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) తెలుగు రాష్ట్రాల చీఫ్ కోఆర్డినేటర్ టి. పద్మారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగంలో, విద్యాసాగర్ గారితో తనకు ఉన్న ఆత్మీయతను, అంబేద్కర్ ఉద్యమం పట్ల ఉన్న ఆయన సంబంధాలను గుర్తుచేశారు.
టి. పద్మారావు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అంబేద్కర్ యువజన సంఘం, ఆ. ప్ర. షె.కులాల సంక్షేమ సంఘం వంటి కార్యక్రమాలలో విద్యాసాగర్ గారి పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకం మరియు ఆదర్శనీయమని తెలిపారు. దళిత ఉద్యమ నిర్మాణం, సంబంధిత సంఘాల అభివృద్ధి, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకువచ్చే ప్రయత్నాలలో విద్యాసాగర్ గారి కృషి అమోఘం, అనితర సాధ్యం అని కొనియాడారు.
ప్రస్తుత కేంద్రం మరియు తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు కారPోరేట్ కంపెనీలతో కలసి దళిత వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న నేపథ్యంలో, బాబాసాహెబ్ విధానాలను ప్రజలలోకి తీసుకువచ్చే పోరాటంలో విద్యాసాగర్ గారి కృషి నిజమైన నివాళి అని, ఆ దిశగా ఉద్యమాలను కొనసాగించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, ఇతర ప్రముఖ నేతలు, కార్యకర్తలు హాజరై, విద్యాసాగర్ గారి స్ఫూర్తితో యువజన సంఘాల విస్తరణలో నూతన అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఆయన లేకపోవడం తీరని లోటుగా ఉన్నప్పటికీ, ఆయన ఆశయాలు, ఆలోచనలు తదుపరి తరాలకు మార్గదర్శకమని గుర్తుచేశారు.
సభలో పాల్గొన్న ఇతర ప్రముఖ నేతలు మరియు నాయకులు: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన





సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి ప్రభు, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు సాతిరి వినయ్ కుమార్, మాల విద్యావంతుల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నిమ్మ బాబురావు, మాల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి శ్రీకాంత్, స్థానిక పంచాయతీ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి గంట మోహన్, స్థానిక పంచాయతీ కమిటీ చింతల్ బస్తి అడ్వైజర్ జి వినయ్ కుమార్, కె లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి, ఎస్ జె అజయ్ ఉపాధ్యక్షుడు, ఏ హరికృష్ణ కృష్ణ, నేషనల్ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాతిరి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కళ్యాణ్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం హుమ్మ్యున్ నగర్ మాజీ ప్రధాన కార్యదర్శి సురేష్, చింతల్ బస్తి స్మశాన వాటిక కోశాధికారి జీవీ ఎన్ రాజు, కోడ్ వ్యవస్థాపక అధ్యక్షులు సి ఆర్ మునిస్వామి, కె సురేష్ కుమార్, ఏ సంత కుమార్, జె చక్రధర్, కీర్తిశేషులు, విద్యాసాగర్ గారి మాతృమూర్తి భారతి బాయ్, తమ్ముడు వివేక్ సాగర్, మరియు శశిధర్ అశోక్ తదితరులు కూడా పాల్గొని నివాళులర్పించారు.
ఈ విధంగా, విద్యాసాగర్ గారి ఆశయాలు, దళిత ఉద్యమ సేవలు, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకువెళ్ళడం కోసం జరిగిన ఈ వర్ధంతి సభ సమాజంలో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# వర్షపు నీటి సంరక్షణలో కొత్తగూడెం జిల్లా మేటి : కలెక్టర్ జితేష్.వి.పాటిల్

సత్యమేవ జయతే - కొత్తగూడెం
కొత్తగూడెం : కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న జల్ సంచాయ్, జన్ భాగిదారీలో %-% 1.0 కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గుర్తింపు వచ్చిందని, దేశ వ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవడం ఈ జిల్లాలో చేపట్టిన చర్యల ఫలితంగా రూ.25 లక్షల ప్రత్యేక నగదు బహుమతి పొందడం గర్వించదగిన విషయమని కలెక్టర్ జితేష్.వి.పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 32 వేల నీటి సంరక్షణ పనులు చేపట్టి 23,103 పనులను పూర్తి చేశామని, ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, ఊట చెరువులు వంటి వర్షపు నీటి సంరక్షణ పనులను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఉపయోగ పడుతున్నాయన్నారు.
ఉపాధి హామీ పనులు, పంట నీటి కుంటలు వంటి కార్యక్రమాలలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. జిల్లా ప్రజల సహకారం, స్థానిక సంస్థల భాగస్వామ్య, గ్రామీణ అభివృద్ధి సంస్థల కృషి వల్ల ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు.




భూగర్భ జలాల నిల్వ పెంపు, పంటల ఉత్పాదకతలో స్థిరత్వం సాధించడంలో ఇది ఎంతగానో దోహదపడిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విస్తృతంగా వర్షపు నీటి సంరక్షణ పనులను కొనసాగించి జిల్లాను దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ధీమా వ్యక్తం చేశారు.

# బస్సులు లేక, వచ్చినవి సరిపోక.. ప్రయాణికుల ఇబ్బందులు

సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : హనుమకొండ బస్‌స్టేషన్‌లో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బతుకమ్మ, దసరా సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నప్పటికి అవి సరిపోక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. పండుగ సందర్భంగా ప్రజలు సొంతూళ్లకు వెళ్లేందుకు హనుమకొండ బస్‌స్టేషన్‌కు భారీగా తరలివస్తున్నారు. దీంతో బస్‌స్టేషన్ ప్రాంగణమంతా ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సంఖ్యకు తగినట్లుగా బస్సులు లేకపోవడంతో వలన వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. అరగంట నుంచి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడపా, దడపా వచ్చిన బస్సులు ఎక్కేందుకు, సీట్లు దొరకబుచ్చుకునేందుకు నానా తంటాలు పడ్డారు. రాకరాక వచ్చిన బస్సు కోసం ప్రయాణికులు అటు-ఇటు పరుగులు పెడుతున్నారు. సీట్ల కోసం ఎగబడుతున్నారు. సీట్ల కోసం కిటికిలో నుంచి సామాన్లు సైతం బస్సుల్లో వేస్తున్నారు.
- ఫ్రీ బస్సు రేవంత్‌రెడ్డిపై మండిపాటు..
హనుమకొండ బస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందడి నెలకొంది. ఇసుకేస్తే రాలన్నంతగా ప్రయాణికులతో బస్‌స్టేషన్ నిండిపోయింది. ఆర్టీసీ అధికారులు పండుగ దృష్ట్యా అదనపు బస్సు సర్వీసులను ప్రారం భించారు. పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లడానికి ప్రయాణికులు ఆర్టీసీ బస్ పైనే ఆసక్తిచూ పడటంతో రద్దీ పెరిగిపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి మహాలక్ష్మి పథకంతో బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసిపోయాయి. ప్రయాణికులకు ఇబ్బందులు



కలుగకుండా ఆర్టీసీ అధికారులు హైదరాబాద్‌కు 1284 ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు.
బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు గ్రామాలకు ప్రయణమయ్యారు. పండుగ ప్రయాణంతో అధికారులు బస్సుల సంఖ్యను పెంచి రద్దీ ఉన్న రూట్లలో అదనపు సర్వీస్లను తిప్పుతున్నా అవి సరిపోకపోవడంతో ప్రయాణికులు ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెతిపోస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మహాలక్ష్మీ పథకంపై మహిళలు సైతం తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ ఆర్ఎం డి.విజయభానును వివరణ కోరగా.. ఆర్టీసీ కంట్రోలర్లు హనుమకొండ బస్‌స్టేషన్‌లో సరిపడా బస్సులు ఉన్నాయని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు బస్సుల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారని, పండుగ సందర్భంగా ఉప్పల్‌కు వేయి అదనపు బస్సులను నడిపిస్తున్నట్లు' ఆర్ఎం తెలిపారు.

## అంతర్రాష్ట్ర వాహనాల చోరీ ముఠా అరెస్ట్..

## ఐదు మోటార్ సైకిళ్లు స్వాధీనం



సత్యమేవ జయతే – మహబుబానగర్ మనబుబానగర్ : ద్విచక్రవాహనాలను చోరీ చేస్తూ ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ముగ్గురు సభ్యులు గల అంతర్రాష్ట దొంగల ముఠాను మక్తల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు నారాయణపేట డీఎస్పీ లింగయ్య  తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామ్ లాల్‌తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు.

ఈనెల 6న మక్తల్ పట్టణంలోని రహమానియ కాలనీలో, ఇంటి ముందు ఆపి ఉన్న హెూండా షైన్‌బైక్‌ను దొంగలించారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మక్తల్ సీఐ రామలాల్ ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించగా శుక్రవారం ఉదయం మక్తల్ సబ్ స్టేషన్ ఎదుట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో నిందితులు బైకులకు పెట్రోల్ కొట్టించుకున్న సందర్భంలో మక్తల్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించారని తెలిపారు. వారి దగ్గర ఉన్న రెండు వాహనాలతో పాటు మరొక మూడు వాహనాల సమాచారం బయటపడిందని తెలిపారు.

హైదరాబాద్‌కు చెందిన కుంచు కోరం ఎల్లప్ప , సన్న దుర్గప్ప అలియాస్ దుర్గేష్, వీర పాపర్ వాహనాల చోరీకి పాల్పడుతున్నారని వివరించారు. దొంగిలించిన వాహనాలను యాదగిరి జిల్లా బసవేశ్వర నగర్‌కు చెందిన శంషుద్దీన్ విక్రయించేవారని తెలిపారు. వీరి వద్ద నుంచి వివిధ జిల్లాల నుంచి 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణ ఎస్సై ఎండీ నవీన్ , క్రైమ్ స్టాఫ్ శంకరయ్య, ఏఎస్సై, కానిస్టేబుల్ అశోక్, శ్రీకాంత్, శశిధర్, భరత్, సంపత్‌ను అభినందించారు.ద

## పటాన్‌చెరులో ఎడతెరిపి లేని వాన.. 65వ

## జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



సత్యమేవ జయతే – పటాన్‌చెరుపటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నది. దీంతో హైదరాబాద్–ముంబై 65వ జాతీయ రహదారిపైకి వరద నీరు చేరడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. కాగా, భారీ వర్షాలతో పటాన్ చెరులో 62 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. రామచంద్రపురంలో 50.8 మిల్లీమీటర్లు, అమీన్‌పూర్‌లో 60 మిల్లీమీటర్లు, జిన్నారం 59.7 మిల్లీమీటర్లు, గుమ్మడిదల 48.4 మిల్లీమీటర్ల వర్షం వర్షపాతం నమోదయింది.

భారీ వర్షం కురవడంతో పటాన్‌చెరూ నియోజకవర్గంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముత్తంగి గ్రామంలోని రైస్ మిల్ రోడ్డు వరదనీటిలో మునిగిపోయి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 65వ జాతీయ రహదారిపై విస్తరణ పనులు జరుగుతూ ఉండడంతో బ్రిడ్జిలు అనుమానం చేసే ప్రాంతంలో సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయడంతో సర్వీసు రోడ్లపైకి భారీగా వరద నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

కాగా, సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో స్థానిక మార్కెట్ యార్డులోకి వర్షపు నీరు చేరింది. కూరగాయల దుకాణాలు నీటమునిగాయి. వర్షం ప్రభావంతో డ్రైనేజీ పొంగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మార్కెట్ సమస్య గురించి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. వర్షం కారణంగా సంగారెడ్డి నుంచి ముత్తంగి వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రోడ్డు విస్తరణ నేపథ్యంలో ఇస్నాపూర్ రుద్రారం వద్ద జాతీయ రహదారిపై నీరు నిలిచిపోయింది.

## ఊరిళితే పోలీసులకు సమాచారం

## ఇవ్వండి : ఎస్ఐ మానస



సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట :  పండగ నేపథ్యంలో అప్రమత్తత అవసరం బతుకమ్మ, దసరా పండగ సెలవులతో అనేక కుటుంబాలు సొంతూరి బాట పడుతుంటాయి. ఇలాంటి తరుణంలో ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సిద్దిపేట జిల్లా రాయపోల్ ఎస్సై కుంచం మానస ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా సెలవులకు ఆయా కుటుంబాలు సొంతూర్లకు వెళ్లే ముందు అప్రమత్తంగా ఉండాలన్నారు.

తాళం వేసి ఉండే ఇళ్లలో చోరీలు జరిగే అవ కాశం ఉందని, దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలపై అవగాహన కల్పిం చేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఊరికి వెళ్తున్నప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తద్వారా ఆ ప్రాంతంలో గస్తీ పెంచుతామని బంగారు నగలు, నగదును ఇంట్లో పెట్టి వెళ్లొద్దని సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లో, నమ్మకం ఉన్నవారి వద్ద ఉంచాలన్నారు.

ఇంటి ప్రధాన ద్వారం తాళం కనిపించ కుండా డోర్ కటన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రతి ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్, సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సీసీ కెమెరాలు అమర్చుకోవాలని గుర్తు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

# ‘వ్యవసాయానికి సబ్సిడీల తగ్గింపులో భాగమే యూరియా కొరత’

సత్యమేవ జయతే – ఖమ్మం

ఖమ్మం :  యూరియా కోసం ఎన్నడూ లేని విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేశ్, బంతు రాంబాబు అన్నారు. తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల మహాసభ శుక్రవారం భాగం రామనర్సయ్య భవన్‌లో ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు హాజరైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యూరియా సబ్సిడీ తగ్గించుకునే ఎత్తుగడలో భాగమే యూరియా కొరత అన్నారు. వ్యవసాయ రంగానికి సబ్సిడీలు తగ్గిస్తూ కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. దేశంలో 52 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతాంగాన్ని సబ్సిడీలు ఎత్తివేస్తున్న మోదీ, 1 శాతం ఉన్న తన కార్పొరేట్ మిత్రులకు రూ.16 లక్షల కోట్లు సబ్సిడీ ఇచ్చిందన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోదీ రైతు వ్యతిరేక చట్టాల్కైన మూడు రైతు చట్టాలను దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తున్నారని, దానిలో భాగంగా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్ సెలక్షన్ కమిటీకి పంపినట్లు తెలిపారు.

– రైతు డిక్లరేషన్‌ను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

విద్యుత్ సవరణ చట్టంతో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి, నగదు బదిలీ పేరుతో విడుతల వారిగా సబ్సిడీలు ఎత్తివేస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు బడ్జెట్‌ను గ్రీన్ చానల్ ద్వారా రప్పించి చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్ త్వరతగతిన వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్ అమలును విస్మరించిందన్నారు. రూ.31 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.16 వేల కోట్లు చేసి మాఫీ పూర్తి అయిందని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు విడుదల రైతు భరోసాను ఎగవేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. యాసంగి బోనస్ ఇంతవరకు జాడలేదని, పంట పరిహారం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం రైతులను సమీకరించి పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు.

– రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

సింగరేణి మండలం తెలంగాణ రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ముండ్ల ఏకాంబరం, కార్యదర్శిగా వజ్జా రామారావును ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి చింతనిప్పుల చలపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్, సీఐటీయూ మండల కన్వీనర్ కె.నరేంద్ర, ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు సురబాక ధనమ్మ, కొండబోయిన ఉమావతి, మండల నాయకులు కొత్తూరి రామారావు, తలారి దేవప్రకాశ్, కరపటి సీతారాములు, పాపినేని నాగేశ్వరరావు, వల్లభినేని మురళి, బోజడ్ల గోవిందరావు, భాగం వెంకట అప్పారావు, ఎస్‌కె.సైదులు, రాయల మాధవ్ రావు, కల్తి రామచంద్రయ్య, బత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# చించల్ పేటలో ఉధృతంగా ప్రవహిస్తున్న ముసి నది

సత్యమేవ జయతే / వికారాబాద్ జిల్లా–నవాబుపేట్:నవాబుపేట్ మండల పరిధిలోని చించల్ పేట్ గ్రామం వద్ద ముసి నది శుక్రవారం కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తోంది.

పైప్రాంతాల నుంచి వచ్చిన వరద నీరు చేరడంతో నది ప్రవాహం మరింత పెరిగింది. గ్రామ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, వాగులు పొంగిపొర్లి ముసిలో కలవడంతో నీటి మట్టం ఎగసిపడుతోంది.

దీంతో నది ఒడ్డున నివసిస్తున్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. రహదారులపై వరద నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రైతులు తమ పొలాల్లో నీరు నిల్వ కావడంతో పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లలు, పశువులు ముసి దరిదాపుల్లో తిరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరించారు.



# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తా: గాలి వినోద్‌కుమార్

సత్యమేవ జయతే – హనుమకొండ

హనుమకొండ :  అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే దృఢ నిశ్చయంతో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించానని ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తెలిపారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(భీమ్ రావ్ అంబేద్కర్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన ఉదయం దినపత్రిక వరంగల్‌లోని కరీమాబాద్ పూర్వపాత్రికేయులు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్‌ను హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఉదయం దినపత్రిక మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ హనుమకొండ అధ్యక్షులు వేముల నాగరాజు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఉదయం పాత్రికేయునిగా గడించిన అనుభవంతో తాను ప్రభుత్వ ఉద్యోగం పొంది అంచలంచెలుగా ఎదిగి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయకళాశాలలో ప్రొఫెసర్ పదవిని చేపట్టానన్నారు. ప్రొఫెసర్‌గా తాను ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో జరిగిన సెమినార్లో పాల్గొని అనుభవం గడించాక, ఆ పదవికి వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి రాజకీయ క్షేత్రంలో ప్రవేశించానన్నారు. 2015లో ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలైనా నిరుత్సాహపడలేదని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లోతప్పకుండా ఎంపీగా పోటీ చేస్తానన్నారు.

తాను ఎంపీగా గెలిస్తే పాత్రికేయులందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. త్వరలో రాష్ట్రంలో రథయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ పేద కుటుంబంలో పుట్టి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగాడన్నారు. వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రొఫెసర్ వినోద్‌కుమార్ బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శిగా నిలవాలని, నిస్వార్థంగా సేవలందిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కన్నా పరశురాములు మాట్లాడుతూ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలబడాలని సూచించారు.



# కేసీఆర్, కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు : మాగంటి సునీత

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్‌ను  పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడారు. మాగంటి గోపీనాథ్‌పై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చారు. నాపై విశ్వాసంతో ఉప ఎన్నికకు అభ్యర్థిగా అవకాశం కల్పించారు. అవకాశం ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని మాగంటి సునీత పేర్కొన్నారు.సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమయింది. దీంతో పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీహిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యతనిస్తూ ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేశారు. తద్వారా చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు గౌరవాన్నిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు ఆయన కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు.



## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యాధికారి డాక్టర్ రోహిత్ మిరియాలు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు



సత్యమేవ జయతే–వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్:నవాబుపేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యాధికారి డాక్టర్ రోహిత్ మిరియాలు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.
ఈ క్యాంపులో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్టు వైద్యులు హాజరై సేవలందించారు. వర్షం పడుతున్నా కూడా ప్రజలు అధిక సంఖ్యలో వచ్చారు. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించారు.

ఈ సందర్భంగా డా. రోహిత్ మిరియాలు మాట్లాడుతూ–
ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, శుభ్రమైన త్రాగునీరు, పర్యావరణ పరిశుభ్రత అత్యంత అవసరమని వివరించారు.అలాగే, మద్యపానం, స్మోకింగ్, వంటి అలవాట్లు ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తాయని, వీటిని పూర్తిగా దూరం పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. క్యాంపులో గైనకాలజీ స్పెషలిస్టు డాక్టర్ మౌనిక, స్కిన్ స్పెషలిస్టు డాక్టర్ ప్రసన్న, కంటి నిపుణురాలు ఉష, ఇ ఎన్ టి స్పషలిస్టు యశశ్వి, జనరల్ మెడిసిన్ నిపుణులు హిమ బిందు,పెడియట్రిక్ డాక్టర్ ప్రవీణ్, ఆర్థోపెడిక్ డాక్టర్ దివ్య, తదితరులు ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రజల ఆరోగ్యం విషయములో పై అధికారుల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటిస్తూనే ఉంటాం. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కింద ఈ క్యాంపు నిర్వహించాం అని డాక్టర్ రోహిత్ తెలిపారు.

## కేంద్రం గుడ్‌న్యూస్.. సింగరేణి సహా బొగ్గు పరివార్ కార్మికులకు రూ. లక్ష బహుమతి!



దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది.%దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%ూూ=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి తీసుకున్న కొన్ని ముఖ్యమైన విజయాలు:
ప్రీమియం లేకుండా బీమా కవరేజ్: ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.
శాశ్వత ఉద్యోగులకు రక్షణ: మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.
యూనిఫాం డ్రెస్ కోడ్: కోల్ ఇండియా లిమిటెడ్ (%జ×ూ%), దాని అనుబంధ సంస్థలలో, %జవీణ% నుండి కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం.
పెరిగిన ఎక్స్–గ్రేషియా ప్రయోజనాలు: ఎక్స్–గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కొండాపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సోమేశ్వరి

సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : కొండాపూర్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీమతి సోమేశ్వరి గారు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలను అప్రమత్తంగా ఉంచారు. తద్వారా, జిల్లా కలెక్టర్లు వర్ష ప్రభావిత ప్రాంతాలను సమీక్షించి, తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను సమయానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, సహాయక శిబిరాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాను నిలకడగా ఉంచాలని, ప్రమాదకరమైన తీగలను తొలగించాలని, మరియు ప్రజలను భద్రత కోసం ఇంటి లోపలే ఉండాలని సూచించారు.
భారత వాతావరణ శాఖ సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 2 వరకు తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు, తుఫానులు, మెరుపులు, మరియు గాలివానలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ హెచ్చరికలు హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి సమీప జిల్లాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి.
కొండాపూర్ మండలంలోని రహదారులు భారీ వర్షాల కారణంగా జలమయమయ్యాయి, ముఖ్యంగా రాఘవేంద్ర కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ వంటి ప్రాంతాల్లో. ఈ పరిస్థితుల్లో, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సహాయం కోసం స్థానిక అధికారులను సంప్రదించాలన్నారు.
– జాగ్రత్త చర్యలు:
1. తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను సమయానికి తరలించండి.
2. వర్షపు నీటితో నిండిన రహదారులను దాటవద్దు.
3. విద్యుత్ తీగలు కింద పడితే వాటిని తాకవద్దు.




4. పిడుగులు పడే అవకాశం ఉన్నప్పుడు ఇంటి లోపలే ఉండండి.
5. అవసరమైతే 100 లేదా 108 నంబర్లకు కాల్ చేసి సహాయం పొందండి.

ప్రజల భద్రత కోసం ఎస్ఐ శ్రీమతి సోమేశ్వరి గారు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## ట్రంప్ రూటులో నాటో చీఫ్.. నోరు అదుపులో పెట్టుకోవాలని భారత విదేశాంగశాఖ వార్నింగ్!

భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన తరువాత రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి ఉక్రెయిన్ యుద్ధ వ్యూహంపై చర్చించారన్న నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటే వ్యాఖ్యలను విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. మార్క్ రుటె మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించింది. నాటో చీఫ్ మార్క్ రుటే కూడా ట్రంప్ దారిలో పయనిస్తున్నారు. భారత్ మాత్రం దేశ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేస్తోంది. %భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఫోన్‌కాల్‌పై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటే చేసిన వ్యాఖ్యలను విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని భారత్ హెచ్చరించింది. అమెరికా విధించిన సుంకాలు భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని, నష్ట నివారణలో భాగంగా పుతిన్‌కు మోదీ ఫోన్ చేసి, ఉక్రెయిన్ యుద్ధంలో అనుసరిస్తున్న వ్యూహంపై చర్చించినట్టు నాటో చీఫ్ మార్క్ రుటే అన్నారు.

మార్క్ రుటే వ్యాఖ్యలపై విదేశాంగశాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్ కాల్ అబద్ధమని స్పష్టం చేసింది. బహిరంగ ప్రకటనలు చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని మార్క్ రుటేకు సూచించింది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులపై కూడా భారత్ క్లారిటీ ఇచ్చింది. జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత్ నిర్ణయాలు తీసుకుంటోందని స్పష్టం చేసింది. తమ పౌరులకు చౌక ధరలో చమురు అందించడమే దీని ఉద్దేశమని, వీటికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని పేర్కొంది.



అయితే, రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారని నాటో చీఫ్ మార్క్ రుటే వ్యాఖ్యలు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీ.. పుతిన్‌తో ఆ విధంగా ఎప్పుడూ మాట్లాడలేదని.. అలాంటి సంభాషణ ఏదీ జరగలేదంటూ భారత్ క్లారిటీ ఇచ్చింది.

రష్యా నుంచి భారత్ , చైనా ముడిచమురు దిగుమతుల చేసుకోవడంతో ఆ దేశానికి ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే ప్రస్తావిస్తున్నారు. నాటో చీఫ్ మార్క్ రుటే కూడా ట్రంప్ దారిలో పయనిస్తున్నారు. భారత్ మాత్రం దేశ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేస్తోంది.

## హాలో మందుబాబులు అటెన్షన్ ప్లీజ్..! తాగుడులో ఇక్కడ లేడీస్‌దే ఫస్ట్ ప్లేస్.. మీరంతా జుజుబీ..



భారతదేశంలోని ఒక రాష్ట్రానికి చెందిన అమ్మాయిలు అధికంగా మద్యం సేవించటంలో ముందంజలో ఉన్నారు. ఆశ్చర్యకరంగా పెద్ద కార్పొరేట్ రంగాలకు పేరుగాంచిన మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక వంటి మెట్రోపాలిటన్ రాష్ట్రాలు ఈ జాబితాలో ప్రముఖంగా చోటు దక్కించుకోలేదు. ఇండియాలో ఏయే రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలు డ్రింక్ చేస్తున్నారు.. వారిలో ఎక్కువగా తాగుతుంది ఏ రాష్ట్ర లేడిసో పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం..%ప్రపంచవ్యాప్తంగా మద్యం వినియోగం భారీగా పెరుగుతోంది. మద్యం పురుషులే కాదు మహిళలు కూడా ఎక్కువగానే తాగుతున్నారు. అవును, వినడానికి కాస్త షాకింగ్‌గా అనిపించినప్పటికీ ఇది నిజమేనంటున్నాయి గణాంకాలు. భారతదేశంలోని ఒక రాష్ట్రానికి చెందిన అమ్మాయిలు అధికంగా మద్యం సేవించటంలో ముందంజలో ఉన్నారు. ఇండియాలో ఏయే రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలు డ్రింక్ చేస్తున్నారు.. వారిలో ఎక్కువగా తాగుతుంది ఏ రాష్ట్ర లేడిసో పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం..
భారతదేశంలో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన అమ్మాయిలు అత్యధికంగా మద్యం సేవిస్తారట. అరుణాచల్ ప్రదేశ్‌లో 24.2 శాతం మంది మహిళలు మద్యం సేవిస్తున్నారు. ఆ తరువాత స్థానంలో సిక్కింలో 16.2 శాతం మంది అమ్మాయిలు మద్యం సేవిస్తున్నారట. సిక్కిం తర్వాత అస్సాంలోని 7.3 శాతం మంది అమ్మాయిలు ఎక్కువగా డ్రింక్ చేస్తున్నారు. సిక్కింలో మద్యం తయారు చేసే, తాగే ఒక పురాతన సాంప్రదాయం ఉంది. ఇక్కడ విస్కీ ప్రసిద్ధి చెందింది.
అస్సాం తర్వాత మేఘాలయ ఉంది. ఇక్కడ అదే వయసు గల 8.7శాతం మంది మహిళలు మద్యం సేవిస్తున్నట్లు నివేదిస్తున్నారు. అస్సాం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, ఈ సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో 6.7 శాతం మంది డ్రింక్ చేసేందుకు ఇష్టపడుతున్నారట. ఆశ్చర్యకరంగా పెద్ద కార్పొరేట్ రంగాలకు పేరుగాంచిన మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక వంటి మెట్రోపాలిటన్ రాష్ట్రాలు ఈ జాబితాలో ప్రముఖంగా చోటు దక్కించుకోలేదు.

# వార్త పత్రికలు అమ్మితే జైల్లో వేసేస్తారు.. ఈ వింత శిక్షకు కారణమిదేనట..!



ఉత్తర కొరియా: కొన్ని దేశాల్లో వింత చట్టాలు ఉంటాయి. వాటి గురించి తెలుసుకుని మనం ఆశ్చర్యపోతుంటాం ఇలాంటి కూడా ఉంటాయా? అని. అలాంటి వింత చట్టాలు కలిగిన దేశాల్లో ఉత్తర కొరియా టాప్‌లో ఉందని చెప్పొచ్చు. ఈ దేశంలో ఉన్నన్ని వింత చట్టాలు.. మరి దేశంలో కూడా లేవంటే అతిశయోక్తి కాదు. జనరల్‌గా ప్రతి దేశంలోనూ వార్తా పత్రికలు విక్రయిస్తుంటారు. కానీ, ఈ దేశంలో మాత్రం వార్తా పత్రికలు అమ్మాలంటే.. అటు నుంచి అటే పారిపోతారు. ఎందుకంటే.. ఇక్కడ వార్తా పత్రికలు అమ్మడం నేరం.ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు ఉన్నాయి. ఆయా దేశం తమకు భౌతిక పరిసరాలు, సామాజిక అంశాలు, వివిధ అంశాల ఆధారంగా తమకు అనువైన చట్టాలను చేసుకున్నాయి. కొన్ని దేశాల్లో వింత చట్టాలు ఉంటాయి. వాటి గురించి తెలుసుకుని మనం ఆశ్చర్యపోతుంటాం ఇలాంటి కూడా ఉంటాయా? అని. అలాంటి వింత చట్టాలు కలిగిన దేశాల్లో ఉత్తర కొరియా టాప్‌లో ఉందని చెప్పొచ్చు. ఈ దేశంలో ఉన్నన్ని వింత చట్టాలు.. మరి దేశంలో కూడా లేవంటే అతిశయోక్తి కాదు. జనరల్‌గా ప్రతి దేశంలోనూ వార్తా పత్రికలు విక్రయిస్తుంటారు. కానీ, ఈ దేశంలో మాత్రం వార్తా పత్రికలు అమ్మాలంటే.. అటు నుంచి అటే పారిపోతారు. ఎందుకంటే.. ఇక్కడ వార్తా పత్రికలు అమ్మడం నేరం. వార్తా పత్రికలు అమ్మితే.. తీసుకెళ్లి జైల్లో పడేస్తారు. మరి దీనికి కారణం ఏంటి? ఆ దేశంలో ఇది నేరమెలా అయ్యింది? ఇంట్రస్టింగ్ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

ఉత్తర కొరియా ప్రభుత్వ మౌత్ పీస్ 'రోడాంగ్ సిన్మున్'. ఈ వార్తాపత్రికకు సంబంధించి ఒక నియమం ఉంది. ఎవరు కొనుగోలు చేసినా.. దానిని పూర్తిగా చదవాల్సిందే. వార్తాపత్రిక పేజీలలో ఆ దేశాధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ చిత్రాలు ఉంటాయి. అతని గొప్పదనాన్ని వివరిస్తూ ఆర్టికల్స్ మీద ఆర్టికల్స్ రాస్తారు. ఇక కిమ్ గౌరవార్థం ఆ పత్రిక కాపీలను కూడా పడేయరట. వాటిని అలాగే సంవత్సరాల తరబడి నిల్వ ఉంచేస్తారట.అయితే, ఇటీవలి కాలంలో ఈ పేపర్‌ను ప్రజలు అన్ని అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించింది ప్రభుత్వం. కిమ ఫోటోతో ఉన్న పేపర్లను జనాలు సిగరెట్ రోలింగ్ పేపర్‌గా, వాల్‌పేపర్, పార్సిల్ పేపర్‌గా ఇలా రకరకాల అవసరాలకు ఆ పేపర్‌ను వినియోగిస్తున్నారట. అయితే, సాధారణ పేపర్‌ను వినియోగిస్తే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ, కిమ్ ఫోటో ఉన్న పేపర్లు ప్రజలు అడ్డదిడ్డంగా ఉపయోగిస్తున్నారంటూ ప్రభుత్వం గుర్తించింది. ఇంకేముంది.. నా ఫోటో ఉన్న పేపర్లను అలా వాడుతున్నారా? అంటూ కిమ్ ఫైర్ అయ్యారట. అసలే తను చెప్పిందే వేదం అక్కడ. ఏమాత్రం ఆలస్యం సరికాదంటూ వెంటనే ఓ చట్టం తీసుకొచ్చేశాడు.

వాస్తవానికి కొరియాలో సిగెట్ రోలింగ్ పేపర్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. అందుకే చాలా వరకు వార్తా పత్రికలను దీనికి వినియోగిస్తున్నారు. వార్తా పత్రిక పాత కాపీలను భద్రపరిచే ప్రభుత్వ కార్యాలయాల్లో అక్కడి అధికారులు సైతం ఇటీవలి కాలంలో వాటిని విక్రయించడం ప్రారంభించారు. దాంతో అవి పునర్వినియోగానికి నోచుకున్నాయి. కానీ, ఇక్కడే సమస్య వచ్చి పడింది. ఉద్యోగులు డబ్బులు వస్తున్నాయని సంతోష పడినా.. వార్తా పేపర్‌పై కిమ్ ఫోటో ఉండటం వారి పాలిట శాపంగా మారింది.

నేరుగా జైలుకే.. కిమ్ ఫోటో ఉన్న వార్తా పత్రికలను విధంగా అగౌరవ పరిచారనే నెపంతో ప్రజలను జైలుకు పంపుతోంది అక్కడి ప్రభుత్వం. వార్తా పత్రికను సిగరెట్ పేపర్‌గా ఉపయోగిస్తే వారికి శిక్ష విధిస్తోంది. ఎవరైతే ఈ పేపర్లను విక్రయిస్తారో వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. వార్తా పత్రికలను అగౌరవపరచడం.. కిమ్ జోంగ్ ఉన్‌ను అగౌరవపరచడమే అని ప్రభుత్వం చెబుతోంది. శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని వార్నింగ్ ఇస్తోంది. వార్తా పత్రికలను అగౌరపరిస్తే ఒకటి నుంచి రెండు సంవత్సరాల వరకు లేబర్ క్యాపులకు పంపిస్తున్నారు. ఇక ఇలాంటి నేరాలను గుర్తించేందుకు అక్కడి పోలీసులు మఫ్టీలో తిరుతూ నిఘా పెట్టారు.

# మనిషి గుండెలోకి చేరిన ప్లాస్టిక్ వ్యర్థాలు.. 9 రకాల ప్లాస్టిక్ కణాల గుర్తింపు.. ప్రమాదం అంచున మానవులు అంటూ ఆందోళన

అమెరికా: ఆసుపత్రిలో 15 మంది రోగులకు గుండె శస్త్రచికిత్సలు చేసినట్లు దర్యాప్తు బృందం చెబుతోంది. ఇలా శస్త్రచికిత్స చేయడానికి ముందు, తరువాత రక్తం,గుండె కణజాల నమూనాలను తీసుకున్నారు. మైక్రోప్లాస్టిక్ కణాల పరిమాణం 5 మిల్లీమీటర్ల కంటే తక్కువగా ఉన్నట్లు పరీక్షలో తేలింది. ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించడంతో పాటు.. ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌లో ఉంచిన ఆహారాన్ని తినడం ద్వారా మానవ శరీరంలోకి మైక్రోప్లాస్టిక్ వ్యర్థాలు చేరినట్లు అనుమానిస్తున్నారు.

ప్లాస్టిక్ పర్యావరణానికి మాత్రమే కాదు.. మనిషి ఆరోగ్యానికి కూడా ముప్పే అని పర్యావరణ ప్రేమికులు ఎప్పటి నుంచో ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రకృతి నుంచి మానవ శరీరంలోకి చేరుకున్న ఈ ప్లాస్టిక్ ఆనవాలు.. రక్తం, తల్లిపాలల్లో కనుగొన్నారు.. అయితే ఈ ప్లాస్టిక్ మానవ రక్తానికే పరిమితం కాలేదు. ఇప్పుడు మనిషి హృదయానికి చేరింది. తొలిసారిగా మనిషి గుండెలో ప్లాస్టిక్ కణాలు కనిపించాయి. ఈ విషయం చైనాలో వెలుగులోకి వచ్చింది. %ఖుఅశ్రీఎమీఖుఅశ్రీ% నివేదిక ప్రకారం 15 మంది రోగుల్లో 9 రకాల ప్లాస్టిక్ కణాలు కనుగోన్నారు. చైనాలోని బీజింగ్ అంజెన్ హాస్పిటల్‌లో గుండె శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ 15 మంది రోగుల నుంచి రక్తం, గుండె కణజాల నమూనాలను తీసుకున్నారు. వైద్య పరిశోధనలో మైక్రోప్లాస్టిక్ ఉన్నట్లు నిర్ధారించారు.

మనిషి గుండెల్లో మైక్రోప్లాస్టిక్ చేరిన విషయం విస్మయం కలిగిస్తోంది. ప్రపంచంలోనే ఇలాంటి కేసు నమోదు కావడం ఇదే తొలిసారి. మైక్రోప్లాస్టిక్ రోగుల గుండెకు ఎలా చేరిందో, వైద్యుల బృందం దాన్ని ఎలా గుర్తించిందో తెలుసుకుందాం..

మైక్రోప్లాస్టిక్ ఎలా గుర్తించారంటే..

ఆసుపత్రిలో 15 మంది రోగులకు గుండె శస్త్రచికిత్సలు చేసినట్లు దర్యాప్తు బృందం చెబుతోంది. ఇలా శస్త్రచికిత్స చేయడానికి ముందు, తరువాత రక్తం,గుండె కణజాల నమూనాలను తీసుకున్నారు. మైక్రోప్లాస్టిక్ కణాల పరిమాణం 5 మిల్లీమీటర్ల కంటే తక్కువగా ఉన్నట్లు పరీక్షలో తేలింది. ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించడంతో పాటు.. ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌లో ఉంచిన ఆహారాన్ని తినడం ద్వారా మానవ శరీరంలోకి మైక్రోప్లాస్టిక్ వ్యర్థాలు చేరినట్లు అనుమానిస్తున్నారు.



మైక్రోప్లాస్టిక్ రోగుల గుండెకు ఎలా చేరిందో అనే విషయంపై చేసిన పరిశోధన కోసం గుండె నుండి రక్త నమూనా, కణజాలం తీశారు. అప్పుడు చేసిన పరిశోధనలో ఈ విషయం కనుగొనబడిందని వైద్యుల బృందం తెలిపింది. ఈ మైక్రోప్లాస్టిక్ శ్వాస ద్వారా లేదా ఆహారం లేదా నీటి ద్వారా శరీరంలోకి చేరిందని బృందం అభిప్రాయపడింది. రక్తంలోకి చేరిన తర్వాత, ప్లాస్టిక్ కణాలుల బయటి పొరకు అంటుకుంటాయి. అవి శరీరానికి ఆక్సిజన్‌ను అందించడానికి పని చేస్తాయి. ఫలితంగా శరీరం పనితీరు దెబ్బతింటుంది.

క్యాన్సర్, గుండె దెబ్బతినడం నుండి జ్ఞాపకశక్తిని కోల్పోయే ప్రమాదం ప్లాస్టిక్ రేణువులు ఎంత ప్రమాదకరమో, ఇది క్యాన్సర్, గుండె లోపాలు, జ్ఞాపకశక్తిని కోల్పోయేలా కూడా దారితీస్తుందని బృందం చెబుతోంది. భవిష్యత్తులో ఇది నపుంసకత్వానికి కూడా కారణం కావచ్చు. ఎందుకంటే ప్లాస్టిక్ %=దీజ%లకు చేరిన తర్వాత కణాలు దానిని విచ్ఛిన్నం చేయలేవు. అవి మొత్తం శరీరానికి చేరి మంట, నష్టాన్ని కలిగిస్తాయి. అయితే మనుషులు తమకు తెలియకుండానే ప్రతివారం కొంతమొత్తంలో మైక్రోప్లాస్టిక్స్ తింటున్నారని పరిశోధనల్లో ఇప్పటికే వెల్లడైంది.

9 రకాల ప్లాస్టిక్ కణాలు

పేషెంట్ల టెస్ట్ రిపోర్టులు షాకింగ్ గా ఉన్నాయి. రోగుల శాంపిల్స్‌లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 9 రకాల ప్లాస్టిక్ కణాలు బయటపడ్డాయి. ఈ కణాలు లేజర్ , ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ ద్వారా వెలుగులోకి వచ్చాయి.

మైక్రోస్కోపిక్ పార్టికల్స్ అంటే ఏమిటంటే..

గాజు వస్తువులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే సాధారణ ప్లాస్టిక్‌ను పాలీ ప్లాస్టిక్ కేటగిరీలో ఉంచారు. ఇందులోని సూక్ష్మ కణాలు మాత్రమే గుండెకు చేరుతున్నాయి. అంతేకాదు మరికొన్ని రకాల ప్లాస్టిక్ కణాలు కూడా కనుగొన్నారు. దీనిని సాధారణంగా టెరెఫ్తాలేట్ అంటారు. ఇవి ఆహార పాత్రల తయారీలో ఉపయోగిస్తారు. మరోవైపు మరొక రకమైన ప్లాస్టిక్‌ను పాలీ వినైల్ క్లోరైడ్ అని వర్ణించారు. దీనిని విండో ఫ్రేమ్‌లు, డ్రైనేజ్ పైపులు, పెయింట్‌లో ఉపయోగిస్తారు.

# చేపలకు చేత్తో ఆహారం పెట్టబోయిన యువతి.. అమాంతంగా దూసుకొచ్చిన జెయింట్ ఫిష్.. ఆ తర్వాత సీన్ ఊహించలేరు..



ఈజిప్ట్ :గతంలో ఈజిప్ట్ లోని ఎర్ర సముద్రం రిసార్ట్ లో ఓ యువకుడు ఈత కొడుతుండగా సొరచేప అతడిపై దాడి చేసింది. సొర నుంచి తప్పించు కునేందుకు అతడు ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. సొర చేప అతడిని నోటకరుచుకుని నీటిలోకి లాక్కెళ్లిపోతుంది. ఈ భయనక సంఘటన మొత్తం యువకుడి తండ్రి కళ్లముందే జరిగిపోయింది. చూస్తుండగానే తన కుమారుడిపై సొర దాడి చేయడం చూసిన ఆ తండ్రి వెంటనే బోటులో వెళ్లి అతన్ని రక్షించే ప్రయత్నం చేస్తాడు..కానీ,అప్పటికే సొర చేప యువకుడిని నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. తండ్రి కళ్ల ముందే కొడుకును మింగేసింది ఆ సొర చేప.సోషల్ మీడియాలో రకరకాల వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. వీటిలో చాలా వీడియోలు సరదాగా, హాస్యభరితంగా ఉంటాయి. అయితే, కొన్ని కొన్ని వీడియోలు భయానకంగా, ఒళ్లు గగ్గుర్పొడిచేలా ఉంటాయి. ఇంకొన్ని వీడియోలు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. సోషల్ మీడియాలో షేర్ చేసే వీడియోలు తరచూ వైరల్ అవుతుంటాయి. అలాంటిదే ఓ భయానక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. వీడియో ప్రారంభంలో ఒక యువతి న ఒడ్డు నుండి నది వరకు నిర్మించిన బోట్ జెట్టీపై వాలుతూ.. చేతిలో హాట్‌డాగ్ పట్టుకుని అందరికీ చూపిస్తుంది. ఆ తర్వాత హాట్ డాగ్‌ను ఆమె నీళ్లలోకి ముంచి పట్టుకుంటుంది. అంతలోనే ఊహించని సీన్ ఎదురైంది. నదిలో ప్రయాణిస్తున్న ఆ మహిళకు ఏమైందో తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు. యువతి నీళ్లలో చేతులు పెట్టిన కొన్ని సెకన్లలోనే నీటి నుండి ఒక భారీ చేప యువతి చేతిని సగం నోటిలోకి తీసుకుంటుంది. ఈ షాకింగ్ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.ఈ వీడియోను ఎనిజేటర్ అనే ట్విట్టర్ యూజర్ షేర్ చేశారు. నీళ్లలోంచి ఒక పెద్ద చేప హఠాత్తుగా బయటకు వచ్చింది. ఈ జెయింట్ ఫిష్ ఆ యువతి చేతి భాగాన్ని తన నోటిలో మోచేతి వరకు నోట్లోకి తీసుకుంటుంది. ఈ స్లో-మోషన్ ఫుటేజ్ చివరిలో చేప తన ఆహారంతో తిరిగి నీటి కిందకు వెళ్లిపోతుంది.ఆ తర్వాత ఆ యువతి తన చేతిని క్షేమంగా వెనక్కి తెచ్చుకున్నందుకు ఆనందంతో నవ్వుతూ కనిపించింది. ఈ వీడియోను ఇప్పటికే 29 లక్షల మంది వీక్షించారు. ఈ వీడియోపై చాలా మంది కామెంట్స్ చేశారు. చాలా మంది యువతి చేసిన పని ప్రమాదకరమని, ఇలాంటి తెలివితక్కువ పనులేంటని అంటున్నారు. ఇకపోతే, ఈ ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుందని తెలిసింది.గతంలో ఈజిప్ట్ లోని ఎర్ర సముద్రం రిసార్ట్ లో ఓ యువకుడు ఈత కొడుతుండగా సొరచేప అతడిపై దాడి చేసింది. సొర నుంచి తప్పించు కునేందుకు అతడు ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. సొర చేప అతడిని నోటకరుచుకుని నీటిలోకి లాక్కెళ్లిపోతుంది. ఈ భయనక సంఘటన మొత్తం యువకుడి తండ్రి కళ్లముందే జరిగిపోయింది. చూస్తుండగానే తన కుమారుడిపై సొర దాడి చేయడం చూసిన ఆ తండ్రి వెంటనే బోటులో వెళ్లి అతన్ని రక్షించే ప్రయత్నం చేస్తాడు..కానీ,అప్పటికే సొర చేప యువకుడిని నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. తండ్రి కళ్ల ముందే కొడుకును మింగేసింది ఆ సొర చేప. ఈ విషాద సంఘటన గతంలో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# కాళ్ల ఫోటోలు అమ్ముకుంటూ కోట్లు సంపాదించిన 32ఏళ్ల మహిళ..! సక్సెస్ స్టోరీ తెలిస్తే అవాక్కే..!!



**అమెరికా:** ఇదిలా ఉండగా, ఆమె అభిమానుల నుండి ఆమెకు వింత డిమాండ్లు రావడం ప్రారంభించారు. వాటిని నెరవేర్చినట్టయితే.. భారీ మొత్తాలను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆమె తన అభిమానుల డిమాండ్లను నెరవేరుస్తుంది. పలువురికి మెసేజ్‌లు చేసేది. కొన్నిసార్లు ఫోన్‌లో కూడా మాట్లాడుతుంది.అలా ఆమె గత 2 సంవత్సరాల కాలంలోనే తన ఫోటోగ్రాఫలను అమ్మడం ద్వారా రూ.2 కోట్లకు పైగా సంపాదించి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతోంది.

ఉండేలే గానీ, చేసేందుకు వందలాది మార్గాలు ఉన్నాయి. ఈ రోజుల్లో డబ్బు సంపాదించడం చాలా సులభం. కానీ సంపాదించడానికి మార్గాలు కనుగొనడం కష్టం. మీ చుట్టూ అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే మీరు డబ్బు సంపాదించవచ్చు. వాటిని గుర్తించడానికి సమయం మాత్రమే కావాల్సింది. ఒక అమెరికన్ మహిళ తనకు వచ్చిన అవకాశాన్ని సకాలంలో గుర్తించి క్యాష్ చేసుకుంది. కేవలం 2 ఏళ్ల కాలంలోనే ఆమె లక్షాధికారి అయ్యింది. ఒక సాధారణ మనిషి సంపాదన కోసం జీవితాంతం శ్రమిస్తాడు.. కానీ, ఆమె దానిని ఒక నెలలో పూర్తి చేసింది. ఆమె తన పాదాల ఫోటోలను అమ్ముకోవటం ద్వారా లక్షల్లో డబ్బు సంపాదిస్తుంది. ఏంటీ షాక్ అవుతున్నారా..? కానీ, నిజమేనండోయ్.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

నివేదిక ప్రకారం, క్రిస్సీ స్వీట్ అనే 32 ఏళ్ల మహిళ హెయిర్‌డ్రెస్సర్‌గా పనిచేస్తుంది. 2020లో ఆమె అమెరికా నుండి లండన్‌కు మారింది. అదే సమయంలో కోవిడ్ మహమ్మారి దెబ్బతో ఆమె వీలైనంత త్వరగా డబ్బు సంపాదించడానికి ప్రపంచంతో పోటీపడటం ప్రారంభించింది. ఆమె స్నేహితుల సలహా తీసుకుంది. ఆమె స్నేహితురాలు ఫన్ విత్ ఫీట్ అండ్ ఓన్లీ ఫ్యాన్స్ అనే సబ్‌స్క్రిప్షన్ సైట్‌లో కంటెంట్ క్రియేటర్‌గా పని చేస్తోంది. ఈ సైట్లలో ఆమె తన ప్రైవేట్ ఫోటోలు, పాదాల ఫోటోలను విక్రయించేది. ఇదే బిజినెస్ తనను కూడా చేయమని క్రిస్సీకి సూచించింది.కోవిడ్-19 రెండో లాక్‌డౌన్ వరకు క్రిస్సీకి ఎలాంటి పని దొరకలేదు. దాంతో విసుగెత్తిపోయిన ఆమె.. తన ఫ్రెండ్ సలహా మేరకు..తను చెప్పిన సైట్‌లో అకౌంట్ క్రియేట్ చేయాలని నిర్ణయించుకుంది. ఫన్ విత్ ఫీట్ వెబ్‌సైట్‌లో అకౌంట్ క్రియేట్ చేసింది. అందులో ఆమె పాదాల ఫోటోలను పోస్ట్ చేయడం ప్రారంభించింది. ఆమె పాదాలను అలంకరించుకోవడానికి, పాదాలను అందంగా తీర్చిదిద్దుకోవడానికి పార్లర్‌కి వెళ్లేది. రకరకాల చెప్పులతో ఫోటోలు దిగి పోస్ట్ చేసేది. ఈ ఫోటోలకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. అలా ఆమె డబ్బు సంపాదించడం ప్రారంభించింది. ఆమె తన ఫోటోలను రూ.800 నుంచి రూ.20 వేలకు అమ్మేది.ఇదిలా ఉండగా, ఆమె అభిమానుల నుండి ఆమెకు వింత డిమాండ్లు రావడం ప్రారంభించారు. వాటిని నెరవేర్చినట్టయితే.. భారీ మొత్తాలను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. ఒకసారి ఒక అభిమాని వారి శుభ్రమైన పాదాల చిత్రాన్ని పంపమని కోరగా, మరొకరు వారి పాదాలను తాడుతో కట్టిన ఫోటోలు పంపమని అడిగారు. క్రిస్సీ పాదాలు బురద నీటిలో నడుస్తున్న వీడియోను చూసిన అభిమాని నుండి విచిత్రమైన అభ్యర్థన వచ్చింది. ఆమె తన అభిమానుల డిమాండ్లను నెరవేరుస్తుంది. పలువురికి మెసేజ్‌లు చేసేది. కొన్నిసార్లు ఫోన్‌లో కూడా మాట్లాడుతుంది. కానీ, ఆమె ఎప్పుడూ అభ్యంతరకరమైన ఫోటోలను షేర్ చేయదు. వీడియో కాల్‌లో కలవడానికి లేదా మాట్లాడటానికి కూడా ఇష్టపడదు. అలా ఆమె గత 2 సంవత్సరాల కాలంలోనే తన ఫోటోగ్రాఫలను అమ్మడం ద్వారా రూ.2 కోట్లకు పైగా సంపాదించి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతోంది.

# పురావస్తు తవ్వకాల్లో బయటపడ్డ విచిత్రమైన అద్దం.. చూస్తే షాక్ అవ్వాల్సిందే



ఇజ్రాయెల్ : ఇజ్రాయెల్ దేశంలో ఓ విచిత్రమైన ఉదంతం బయటపడింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. అక్కడ 10వ తరగతి చదువుతున్న ఓ 17 ఏళ్ల బాలికకు పురాతన వస్తువు దొరికింది. అది దాదాపు 1500 ఏళ్ల క్రితం నాటి అద్దం అని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఈ అద్దాన్ని పురాతన కాలంలో ఉన్నటువంటి ప్రజలు తమపై ఎటువంటి చెడు దృష్టి పడకుండా ఉండేందుకు ఉపయోగించేవారని సమాచారం. హైఫా అనే ప్రాంతానికి చెందిన ఆ అమ్మాయి పేరు అవివ్ వీజ్‌మన్.

ఇజ్రాయెల్ దేశంలో ఓ విచిత్రమైన ఉదంతం బయటపడింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. అక్కడ 10వ తరగతి చదువుతున్న ఓ 17 ఏళ్ల బాలికకు పురాతన వస్తువు దొరికింది. అది దాదాపు 1500 ఏళ్ల క్రితం నాటి అద్దం అని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఈ అద్దాన్ని పురాతన కాలంలో ఉన్నటువంటి ప్రజలు తమపై ఎటువంటి చెడు దృష్టి పడకుండా ఉండేందుకు ఉపయోగించేవారని సమాచారం. హైఫా అనే ప్రాంతానికి చెందిన ఆ అమ్మాయి పేరు అవివ్ వీజ్‌మన్. అయితే ఇటీవల ఇజ్రాయెల్ యాంటిక్విటీస్ అథారిటీ పురావస్తు తవ్వకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఇజ్రాయెల్ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ తవ్వకాలు పనులు జరిగాయి. ఇందులో దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పురావస్తు శాస్త్రానికి సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం. అయితే ఇందులోనే అవివ్ వీజ్‌మన్ కూడా పాల్గొంది. అయితే అదే సమయంలోనే ఆమెకు ఒక అద్దం దొరికింది. ఆ అద్దం దొరికిన ప్రదేశానికి ఉష అనే పేరు పెట్టారు. వాస్తవానికి అది బైజంటైన్ కాలం నాటి వస్తువని సమాచారం. ఇజ్రాయెల్ యాంటిక్విటీస్ అథారిటీ క్యూరేటర్ నెవిట్ పోపోవిచ్ తెలిపినటువంటి వివరాల ప్రకారం ఆ ప్లేట్ మధ్యలో ఉన్నటువంటి ఆ గాజు అద్దం 5వ శతాబ్దం కాలం నాటిదని.. అది మ్యాజిక్ మిర్రర్‌లో భాగమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే ఈ అద్దం అంత్యక్రియలకు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు కూడా సమాచారం. తవ్వకాల్లో భాగంగా డిగ్గర్లు తమ పని చేసుకుంటూ ఉండగా.. అవియాకు ఆ వస్తువు కనిపించింది. ఆమె దాన్ని పరిశీలించి ఆ తర్వాత అక్కడ ఉన్నటువంటి సీనియర్ అధికారులకు చూపించింది. అయితే దానిని అధికారులు పరిశీలించారు.

# ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన పాటల అధ్యాయం గద్దర్..

ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన పాటల అధ్యాయం గద్దర్.. 'గద్దర్ లాంటి కళాకారుల సంస్కృతీ ప్రదర్శన వల్లనే విప్లవం పట్ల నాకు న్న నమ్మకం నానాటికీ బలపడుతున్నది' (ప్ర.జ.) అన్న శ్రీశ్రీ మాటల్లో గద్దర్ పాట ఔన్నత్యం తేటతెల్లమవుతుంది. 'అడవిలో ఎన్నెలమ్మ ఆకును ముద్దాడినట్టు'గా గద్దర్ గొంతును పాటమ్మ ముద్దాడింది. ఆధునిక తెలుగు సాహిత్యంలో గద్దర్ ఒక ప్రత్యేకమైన పాటల అధ్యాయం. కాలం కనీవినీ ఎరుగని ప్రజావిముక్తి గీతం. ఐదు దశాబ్దాల సామాజిక, రాజకీయ పోరాటాల గమనానికి గద్దర్ తన పాటలతో బాటలు వేశాడు. వర్గ, కుల, లింగ వివక్షల సంకెళ్లలో బందీలైన పీడిత ప్రజావాణికి మైక్ అమర్చి నింగి చెవులు మార్మోగేలా స్వేచ్ఛాగీతాలు ఆలపించాడు. భంగపడ్డ తెలంగాణ జాతి బాధలను కలమెత్తి, గళమెత్తి చాటిచెప్పాడు. అసాధారణమైన ప్రజా వాగ్గేయకారునిగా భారతదేశంలో ప్రఖ్యాతిగాంచాడు.'గద్దర్ లాంటి కళాకారుల సంస్కృతీ ప్రదర్శన వల్లనే విప్లవం పట్ల నాకు న్న నమ్మకం నానాటికీ బలపడుతున్నది' (ప్ర.జ.) అన్న శ్రీశ్రీ మాటల్లో గద్దర్ పాట ఔన్నత్యం తేటతెల్లమవుతుంది. 'అడవిలో ఎన్నెలమ్మ ఆకును ముద్దాడినట్టు'గా గద్దర్ గొంతును పాటమ్మ ముద్దాడింది. తల్లి లచ్చుమమ్మ ఆలపించే పల్లెపదాలు, తండ్రి శేష య్య బోధించే వేమన, కబీర్, మరాఠీ కవుల తత్వాలు, ఊరిలో వినిపించే జానపద గీతా లు, ఒగ్గు కథలు, బుర్ర కథలు, పాఠశాలలో ప్రదర్శించే ఏకపాత్రాభినయాలు.. వీటన్నిటి ఉమ్మడి ప్రేరణలోనుంచి గద్దర్ గాయకుడిగా తొలి అడుగులు వేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనలో తెలంగాణ ఉద్యమోత్తేజాన్ని రగిలించింది. అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రలను బుర్రకథలుగా చెప్తూ కళాకారుడిగా ఎదుగుతున్న గద్దర్‌లో ఆర్ట్ లవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మిత్రులు సాంస్కృతిక విప్లవ సోయిని, సామ్యవాద సృజన స్ఫూర్తిని కలిగించారు. 'అది వెయ్యికాళ్ల జెర్రి బిడ్డా! అటు వెళ్లొద్దు, మనది కాని యుద్ధంలో మనమెందుకు పోరాడాలి. నువ్వెక్కిన పడవ ఎక్కడో మునిగిపోతుంది, లేదా ముంచుతా రు' అని తన సోదరి ఎంత నచ్చజెప్పినా వినకుండా, బ్యాంక్ ఉద్యోగాన్ని విడిచిపెట్టి పాట ల నిధిగా గద్దర్ ఉద్యమానికి అంకితమయ్యా డు. విరసం ప్రభావంతో 'నా ప్రాణం నువ్వే పాటమ్మా/పోరు బాటవు నువ్వేపాటమ్మా' అంటూ జననాట్య మండలి జాడలో జనం గుండె చప్పుడుగా గానగర్జన చేశాడు.

'ప్రజల గుండెల కొండల్లో మాటు కాసి/ ట్రిగ్గర్ నొక్క కలిగినవాడే ద్రష్ట/ ప్రజల్ని సాయుధం చేస్తున్న రెవల్యూషనరీ నేటి కవి' అని శివసాగర్ విప్లవ ఎరుకతో కవిని పునర్నిర్వచించాడు. ఈ నిర్వచనానికి నిలువెత్తు నిదర్శనంగా గద్దర్ తెలుగు సాహిత్యంలోకి దూసుకు వచ్చాడు. ప్రజా కళారూపాలను అధ్యయనం చేసి, తదనుగుణంగా ప్రజల సమస్యలను ప్రజ ల బాణిలోనే, వారి భాషలోనే పాటగా మలిచే నైపుణ్యాన్ని గద్దర్ అందిపుచ్చుకున్నాడు.

'రిక్షా తొక్కే రహీమన్న, రాళ్ళు గొట్టే రామన్న, హమాలి కొమ్రన్నల' వం టి పీడిత జనుల మూకీ బాష్పాలను, శ్రమతత్వాన్ని కలంలోకి బట్వాడా చేసుకొని, గళంలోకి ఒంపుకొని, పాటలల్లి వారిని విప్లవోన్ముఖంగా కదిలించాడు. 'దుక్కులు దున్నే నాగలి ఈ దుక్కులు నావంటున్నది, కోతలు కోసే కొడవలి ఈ పంటలు నావంటున్నది' అంటూ కష్టజీవులకే శ్రమఫలితం దక్కాలనే సామ్యవాద వాస్తవికతను గద్దర్ సముచితంగా పాటబద్ధం చేశాడు. 'దళిత పులులమ్మా' అనే పాటతో అంటరాని ప్రజల్లో తిరుగుబాటు తత్వాన్ని నూరిపోశాడు.

ఒక పాట రాసే క్రమంలో ఆయా సంఘటనల పూర్వాపరాలను పరిశోధించి, వివిధ వర్గాల శ్రామికుల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, ఈ అనుభవం ప్రాతిపదికగా సృజన చేయడం వల్ల గద్దర్ పాటల్లో సహజత్వంతో పాటు ప్రామాణికత ఉట్టిపడుతుంది. తల్లిరక్తం బిడ్డలో ప్రవహించినంత సహజంగా తెలంగాణ తత్వం గద్దర్ పాటల్లో ఆద్యంతం పరిమళిస్తుంది. మలిదశ తెలంగాణ పోరాటానికి గద్దర్ పాటలు ఎంతో ఉత్తేజాన్ని అందించాయి. 'అమ్మా తెలంగాణ మా ఆకలి కేకల గానమా' అనే గీతంలో తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతి క, ఆధ్యాత్మిక వైభవ ప్రాభవాలను గద్దర్ అద్భుతంగా కవిత్వీకరించాడు. 'ఎడ్డోల్ల మట్టి చిప్పవు/ గాయిదోల్ల గంర్ర గొడ్డలిని' అంటూ దళిత, బహుజనుల అస్తిత్వం కేంద్రంగా తెలంగాణను ఔచితీమంతంగా అభివర్ణించాడు. విశిష్టమైన ఈ రెండు సంబోధనల్లో అణగారినవర్గాల శ్రమతత్వాన్ని, వారిలోని ప్రతిఘటనాత్మక వైఖరిని గద్దర్ ప్రతీకాత్మకంగా ప్రస్తుతించాడు.

బాల్యంలో తల్లి, తర్వాత సోదరి, నిశ్శబ్ద విప్లవంలా నిరంతరం తోడు ఉన్న సహచరి విమల, ఈ ముగ్గురి ప్రభావం వల్ల స్త్రీ వ్యక్తిత్వాన్ని, త్యాగనిరతిని, శ్రమతత్వాన్ని గద్దర్ సమున్నతంగా అర్థం చేసుకున్నాడు. గద్దర్ పాటల్లో స్త్రీలపట్ల అపారమైన గౌరవ మర్యాదలు దర్శనమిస్తాయి. 'నిండూ అమాస నాడు', 'తెచ్చీపెడితే తిని కూర్చుంటవ్/తిన్నది అరగక పంటానంటవ్', 'మల్లెతీగకు పందిరి వోలె' లాంటి పాటల ద్వారా గద్దర్ పితృస్వామ్యంపై ప్రశ్నల మ్యానిఫెస్టో సంధించాడు. 'అడుగడుగో అడుగో చూడు అమెరికోడొస్తుండు' అంటూ సామ్రాజ్యవాదం గురించి హెచ్చరించాడు. 'పొద్దు తిరుగుడు పువ్వు పొద్దును ముద్దాడే', 'వరిసేలు అడిగినాయి నీరుదాపే రైతేడని' లాంటి పాటలు గద్దర్ రచనా శిల్పానికి తార్కాణంగా నిలుస్తాయి. ప్రకృతి, అడవి, విరులు, తరువులు ఇత్యాది పచ్చని ప్రతీకలతో సాగే గద్దర్ పాటల్లో పర్యావరణ స్పృహ కనిపిస్తుంది. అమరవీరుల యాదిలో గద్దర్ ఆలపిస్తే కాలం కూడా కన్నీరుమున్నీరుగా విలపించింది.

మనిషి లాగానే 'ఇంటిలోని చీపురుకు, చెప్పునకు కూడా ఒక సామాజిక విలువ ఉం టుందని' ఆయన తన పాటల ద్వారా ఉదాత్తంగా నిరూపించాడు. 'చక్కనైన బొమ్మ మా ఇంటిలున్నదమ్మ' అనే పాటలో చీపురు కట్ట సమకూర్చే మేలును విశ్లేషించాడు. 'ఎంత చక్కగా ఉన్నది చెత్తకుండి' అనే పాటలో అనాథలకు, పశుపక్ష్యాదులకు ఆకలితీర్చి, మొలిచే మొక్కకు సత్తువనిస్తుందని, పంటసేలకు ఎరువునిస్తుందని, పరమాన్నం వొండి పెడుతుందని' చెత్తకుండీ ప్రయోజనాలను గద్దర్ అద్భుతంగా అక్షరబద్ధం చేశాడు. 'గూటం దెబ్బతోని నాదు గుండెనంతా చితక కొట్టి/ మనిషి కాళ్ళ సైజు కొరకు మనసునంత కోసి కోసి/ ఏసు ప్రభువును శిలువ వేసి/ మేకులు దిగ గొట్టినట్టు నావొంటి మీద కదలకుండా మొలమీద మొలగొట్టి' (కిర్రుకిర్రు చెప్పునోయమ్మ) అంటూ పాదరక్షలు రూపుదిద్దుకొనే పని విధానాన్ని, తదనుగుణమైన మాదిగల కళాకౌశలా న్ని గద్దర్ అపురూపంగా పాటగట్టాడు. కోడిపెట్ట, ఉల్లిగడ్డ, గాలిపంక, కల్లుముంత లాంటి అరుదైన వస్తువులను స్వీకరించి, వాటిని మహోన్నతంగా మానవీకరించాడు.

వజ్రానికి అనేక ముఖాలున్నట్టు, ఏకకాలంలో గద్దర్‌లో అనేక అరుదైన కళాప్రతిభా పార్శ్వాలు కనిపిస్తాయి. పాట సృజన, బాణీ, గానం, నృత్యాభినయం సమ్మిళితమైన కళాసాధనా సంపత్తితో గద్దర్ సాంస్కృతిక ప్రదర్శన ఆబాలగోపాలానికి అత్యం త ప్రీతిపాత్రమైం ది. గోసి, గొంగడితోకూడిన ఆకర్షణీయమైన వేషధారణతో, ఎర్రజెండా చుట్టిన కర్రతో విప్లవరుషిలా గద్దర్ పాడుతూ, ఆడుతుంటే ఆయన తల మీద ముంగురులు కూడా ముచ్చటపడి గానానుకూలంగా నృత్యం చేస్తాయి.

సింహ కంఠనాదంతో, అగ్నిగానంతో గద్దర్ వేలాది సభావేదికలను చైతన్యభరితం చేశాడు. ప్రజా వాగ్గేయకారుల పాట, మాట, ఆట ఎంత ప్రభావశీలంగా ఉండాలో గద్దర్ తన కళా కార్యాచరణ ద్వారా మిగతావారికి మార్గదర్శనం చేశాడు. వేమన ఆటవెలదిలోని మూడోపాదం లాగా గద్దర్ పాటలోని ప్రతి చరణంలో చమత్కార బంధురమైన 'పంచ్' అందరినీ ఆలోచింపజేస్తుంది. గ్రామీణ ప్రజల నిత్య వ్యవహారంలో జాలువారే తెలంగాణ జీవభాషతో గద్దర్ తన పాటలకు కొత్త సొబగులు దిద్దుకున్నాడు. ఎర్రమందారంలా విరబూసిన గద్దర్ పాట, పరిణామక్రమంలో తీరొక్క పూలతో బతుకమ్మలాగా పరిమళించింది.

ప్రారంభదశలో సాయుధ పోరాట స్ఫూర్తి తో 'పోరు తప్ప దారి లేదని' తెగేసి చెప్పిన గద్దర్, అంతిమదశలో ఆత్మగౌరవ పోరాటాల ఎరుకతో భారత రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య రాస్తాలోకి నడచివచ్చాడు. 'ఏడుతరాల త్యాగాల జ్ఞానయుద్ధాల గ్రంథం, మానవ జాతి విముక్తిగీతం' అంటూ రాజ్యాం గ విలువల ఆచరణ ఆవశ్యకతను విశదపరిచాడు. ఈ రకమైన గుణాత్మక పరివర్తనతోనే 'బాబాసాహెబ్ బాటరా.. భావితరాల బాటరా! అని గద్దర్ నిర్ధారించాడు. దం డకారణ్యాన్ని మండించిన 'ప్రజాయుద్ధ నౌక' గద్దర్ చివరికి ధమ్మపథంలో సేదతీరాడు.'మూగబోయిన గొంతులో రాగమెవరు తీసెదరో? పగిలిపోయిన డప్పుపై దరువులెవరు వేసేదరో? ఆ తెగిపోయిన వీణతీగలకు నరాలెవరు అల్లెదరో' అని కాలం కోటి ఆశలతో ఎదురు చూస్తున్నది.'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా! పోరు తెలంగాణమా', 'గోదావరి అలలమీద కోటి కలల గానమా/ కృష్ణమ్మ పరుగులకు నురుగుల హారమా' అంటూ మహోన్నతమైన తెలంగాణ ఉద్యమ ఉద్ధృతిని శిల్పశోభితంగా చిత్రించాడు. 'మర్లబడ్డ గానమా', 'తిరగబడ్డ రాగమా', 'కత్తుల కోలాటమా', 'పువ్వులు పుప్పొడిలా పవిత్ర బంధమా', 'పరమాత్ముని రూపమా' లాంటి అపురూపమైన సంబోధనలతో అభివ్యక్తి సుందరంగా తెలంగాణ పోరు తత్వానికి గద్దర్ కొత్త భాష్యం చెప్పాడు. తెలంగాణపై జరిగిన వనరుల దోపిడిని తీవ్రంగా ఎండగట్టాడు.



# పదచిత్రాల పోహళింపు కవిత్వానికి సింగారింపు



పువ్వుకు తావిలా, సముద్రానికి కెరటాల్లా, ఆకాశానికి నక్షత్రాల్లా పదచిత్రాల మేళవింపు కవిత్వానికి ఇంపు కలిగిస్తాయి. దాని అందాన్ని ద్విగుణీకృతం చేస్తాయి. దానిని శక్తిమంతం చేస్తాయి. అందుకే పదచిత్రాలంటే కవిత్వానికి ప్రాణం. ఆ పదచిత్రాలతో కలిసి కవిత్వం సమ్మోహనం గానం చేస్తూ పఠితలను అలరిస్తుంటుంది. పదచిత్రాల తొలకరి మబ్బులతో కవిత్వం పురివిప్పి నాట్యం చేస్తుంటుంది. పదచిత్రాల సోయగాలతో కవిత్వం ప్రపంచాన్ని సమ్మోహనపరుస్తుంటుంది. పదచిత్రాలు ఎన్నెన్నో భావాల రహస్యాల్ని పుక్కిట పట్టుకుంటాయి. ఎన్నెన్నో అందాలకు, ఆనందాలకు, ఉద్వేగాలకు అక్షరాలను తొడుగుతుంటాయి. అచ్చెరువు గొలిపే ఉపమల్నీ, అలంకారాల్నీ అవి ధరిస్తుంటాయి. ప్రకృతి పార్శ్వాలతో బాటు సామాజిక పార్శ్వాలకూ అని సరికొత్త ద్వారాలు తెరుస్తుంటాయి. అవి కవిత్వాకాశంలో మెరుపుల్కె మెరుస్తూ ఆలోచనల వర్షపుధారల్ని కురిపిస్తుంటాయి. పదచిత్రాలు ఆమనితో ముచ్చటించే పూల గుసగుసల్ని వినిపిస్తుంటాయి. వెన్నెలతో సరాగాలాడే కలువ ఆత్మీయ సంభాషణనూ అక్షరీకరిస్తుంటాయి. అవి చిరుగాలుల్లా భావాల మబ్బుల్ని కరిగిస్తూ పచ్చదనాల అనుభూతులతో హృదయోద్యానాల్ని మురిపిస్తుంటాయి. అవి సామాజిక సంఘర్షణలోని ఎన్నో పార్శ్వాలకు ప్రతిరూపాల్కెపోతుంటాయి. సైనికుల కవాతులా పదచిత్రాల అడుగులతో కవిత్వం ముందుకు సాగిపోతూవుంటుంది.

'హాయిగా గొంతు ముడివిప్పి పాడు
రయిక ముడివిప్పి/ చంటిబిడ్డకు/ చన్నిచ్చే తల్లిలా
నీ అంతరాత్మలో/ నీ రక్తసంధ్యలో/ లేచిన తెల్లటి పావురాన్ని
నా రక్తసంధ్యలో/ వాలనీ/ వెలిగే పగళ్లలో
ఉభయ సంధ్యల్ని/ కలవనీ
ఎగిరి ఎగిరి అలసిపోయి/ దివాలు రెక్కలు ముడిచేవేళ
పాట నావలో కూచుని/ నీ కనురెప్పల తెరచాపనెత్తి
నీ కళ్లలో/ అస్తమానం/ అస్తమించే
నల్లని సూర్యబింబంకేసి/ సాగిపోనీ'
('పాటకత్తెకి' ఖండిక నుంచి)

అంటూ ఒక పాటకత్తెను గానం చేయమని అర్థిస్తూ, ఆ పాటను ఆలపించవలసిన విధానాన్నీ, దానిని తాను ఆలకించే విధానాన్నీ పలు విలక్షణ ప్రకృతి పదచిత్రాలతో వర్ణిస్తాడు ఎన్నెన్నో ప్రకృతి ప్రతీకలతో సరాగాలాడుకున్న చెట్టుకవి ఇస్మాయిల్. పాటకత్తె గొంతుముడి విప్పడాన్ని రయిక ముడి విప్పడంతో అనుసంధానించడం ఇక్కడి విలక్షణత. ఆ వెంటనే మాతృత్వ భావన పురివిప్పేలా చేయడం ఇక్కడి ప్రత్యేకత. ఒక పాటకత్తె పాటకోసం తల్లిపాల కోసం తపించే పసివాడిలా తపిస్తాడు కవి. పాటకత్తె పాట గొప్పతనాన్ని వర్ణించడానికి ఇంతకంటే శక్తిమంతమైన ప్రతీక ఏముంటుంది !? పాటకత్తె పాటకు తెల్లటి పావురమూ, వెలిగే పగళ్లూ, రక్తసంధ్యలూ%ా% ఇవన్నీ పదచిత్రాల్కెపోయి పాట స్వభావాన్ని తెలియజేస్తాయి. పాటకత్తెకు ఆపాదించిన రక్తసంధ్య ఆమె జీవన సంఘర్షణను సూచిస్తుంది. ఆ సంఘర్షణకు ప్రతీకల్కెన ఆమె కళ్లలోని నల్లటి సూర్యబింబాల అస్తమయాల్ని చూడడానికి కవికి ఆమెపాట నావ అయిపోయింది. ఆమె కనురెప్పలు తెరచాప అయి పోయాయి. ఆమె పాటనావలో కూర్చున్న కవి ఆమె పాటకు మైమరచి పోతూనే సూర్యాస్తమయమనే ప్రకృతి దృశ్యాన్ని ఆమె కళ్లలోని నల్లటి సూర్యబింబ అస్తమయం అనే జీవనదృశ్యానికి అను సంధానం చేస్తాడు. పదచిత్రాల్లో విలక్షణ మేళవింపు అంటే ఇదే.

'ఆకలిరెక్కలు అలసిపోయి
మనిషి లోపలియంత్రాలు ముక్కల్కెపోయాక
చివరి మిల్లు మూసేశారు
ఎన్నెన్ని తెగిన పోగుల్ని అతికించుకుంటూ
ఎన్నెన్ని అంతరాత్మల్ని అద్దకంగా మార్చితే
ముంబ్కె ప్రపంచం మోహనవస్త్రమై
ఫ్యాషన్ పెరేడ్ చేసింది
%జీతం ఘనీభవించి
కష్టం బతికిబట్టకట్టింది ఈ మిల్లులోనే కదా
ఎన్ని గుండెలు మిల్లు శబ్దాల్ని విన్పిస్తాయి
ఎన్ని నరాలు దారపు పోగుల్కె ఉబ్బి కన్పిస్తాయి
సైరన్ విన్పించక ఎన్నో గొంతులు మూగపోయాయి
వలస పక్షులన్నీ తలోదిక్కూ ఎగిరిపోయాయి
ఆకాశాన్ని తాకే అపార్టుమెంట్లతో
రంగుచిలక్కె లేచి రెక్కలు దులుపుకుంటుంది
యంత్రం జీవితాన్ని నియంత్రించాక
దిక్కుతోచక అక్షరాల్ని మంత్రిస్తున్నాను
ఇప్పుడు ఎవరు శాలువా కప్పినా
మిల్లు శబ్దాలే విన్పిస్తున్నాయి
('చివరి మిల్లు' ఖండిక నుంచి)

అంటూ ప్రపంచీకరణ మిగిల్చిన ఒక చేదు విషాదాన్ని విలక్షణ సామాజిక పదచిత్రాలతో కవిత్వీకరిస్తున్నాడు వర్తమానకవి సంగెవేని రవీంద్ర. ముంబ్కెలో చివరి బట్టల మిల్లును మూసేసిన సందర్భం ఈ పదచిత్రాలకు వస్తువైంది. యాంత్రీకరణ మనిషి లోపలి యంత్రాలన్నింటినీ ముక్కలు చేసి మానవీకరణను హరించిన వైనం ఇక్కడ కనిపిస్తుంది. ఒక బట్టలమిల్లు పూర్వవైభవాన్నీ, వర్తమాన విషాదాన్నీ బేరీజు వేస్తున్నాయీ పదచిత్రాలు. ఫ్యాషన్ పెరేడ్ కూపంలో ముంబ్కె మోహనవస్త్రం కావడానికి తెగిపోయిన పేగుల్ని మళ్లీ మళ్లీ అతికించుకుంటూ అంతరాత్మలు అద్దకంగా మారడం, మిల్లు శబ్దాలు కార్మికుల హృదయ స్పందనల్లో సంలీనమైపోవడం, ఆ తరువాత మిల్లు ఆగిపోయి కార్మికులు వలస పక్షుల్కెపోయి ఎగిరిపోవడం, ఆఖరికి మిల్లు నింగిని తాకే భవనాలతో రెక్కలు దులుపుకొనేరంగుల చిలక్కెపోవడం%ా%ఇవన్నీ విలక్షణ పదచిత్రాలే. రెక్కలు దులుపుకోవడం కార్పొరేట్ మదాంధకారాన్ని సూచిస్తుంది. ఈ పదచిత్రాలు కార్మికులతో మిల్లుకు వున్న అనుబంధాన్ని విడమరచిచెబుతాయి. ఎన్నో జీవితాల సంఘర్షణకు సంబంధించిన విషాద రాగాలను మనకు వినిపిస్తాయి. పదచిత్రాల పోహళింపు కవిత్వంలో సౌందర్యాన్ని నింపుతుంది. విభిన్న పార్శ్వాల జీవన ఆర్తి వెలుగుల్ని ప్రసరిస్తుంది. గాఢానుభూతిని వొంపుతుంది. భావాల బిందువుల్ని కవిత్వపు సింధువు చేస్తుంది.

# స్నేహ నిజమైన స్వాతంత్ర్యం!



పరాయి పాలనకు చరమగీతం పాడి
కలలుగన్న స్వేచ్ఛా స్వరాజ్యమిప్పుడు
దిక్కుతోచని ఒంటరి పిట్టలా
చీకటి కుహరంలో కూచుని
బిక్కుబిక్కుమంటోంది
కామాంధుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న
డెబ్బైయారు వసంతాల స్వాతంత్ర్య
భారతావనిప్పుడు
మచ్చుకైనా దేహానికి ఆచ్ఛాదన లేక
దిక్కులు పిక్కటిల్లేలా పొగిలి పొగిలి
విలపిస్తోంది
వరుసమారిన వందేమాతర గీతాలాపనలో
ఇంకా వీధివీధినా రెపరెపలాడుతూ
బానిస బతుకుల పతాకాలే దర్శనమిస్తున్నాయి
సస్యశ్యామల ప్రగతి గీతికల నడుమ
అభివృద్ధి లేమిలో ఆపన్నహస్తం శూన్యమై
బలవన్మరణాలే ప్రతిక్షణం
కూడికలవుతున్నాయి
అవినీతిపై ఎలుగెత్తిన గొంతులు
దారి పొడవునా నేలకొరిగి పడుతున్నాయి
అరాచకంపై పైకెత్తిన పిడికిళ్ళు
తునాతునకలుగా గాల్లోనే
విసిరేయబడుతున్నాయి
రాజకీయ కురుక్షేత్రంలో
కులాల కుమ్ములాటల ఘాటైన వాసనలు
దేహానికి బలంగా అంటిపెట్టుకుని ఉన్నప్పుడు
మతసామరస్యపు పరిమళాలెలా
చొరవగా మెదళ్ళలోకి చొచ్చుకుపోతాయి
పేట్రేగుతున్న అరాచకపు రాకాసి కోరలు విరిచి
వేళ్ళూనుకుపోతున్న అవినీతి కలుపును పెరికి
స్త్రీల మాన ప్రాణాలకు రక్షణ కలిగినప్పుడే
కదా...
త్యాగధనుల ఆత్మార్పణలకు అర్థం లభిస్తుంది
భరతమాత మోముపై ఆనందాల పువ్వు
విరబూస్తుంది
ఇదే కదా... దేశానికి నిజమైన స్వాతంత్ర్యం!!



–రచయిత కందుల కార్తీక.

## ఓ... ప్రియతమా...

మనసంతా భావాల రూపమా మది నుండి మాటలు రాని మౌనమా..ఊహల్లో ఉప్పొంగుతున్న స్వప్నమా..
కళలు కనే కన్నెతీరమా... నవతరం కళలుకు సమాధి కడుతున్న సంప్రదాయమా...మతాల మారణ హెూమానికి మండిపోతున్న హృదయమా.?కులాల కుంపట్లోపడి కూలీ ఖాళీపోతున్న ప్రేమ సామ్రాజ్యమా.? అమ్మ నాన్నల అపనమ్మకపు ఆలోచన రహిత సమాజపు స్వార్ధమునకు సతమతమవుతున్న నవలోకమా...
నలిగి పోతున్న తరుణమా..ఐనా ఆగని కులమతాల కురుక్షేత్రమా...?ఆపేదెవరు నేస్తమా...?
ఓ...ప్రియతమా...విషాద హృదయంతో రాస్తున్న
నా...కన్నీటి రాతలు.
అమృతమై వెలుగు పంచే ప్రేమ ఆలహలమై నా..ఆయువుని అల్లకల్లోలం చేస్తుంటే,
ఆపుకోలేక చెబుతున్న
నాగుండె వ్యధ.
జీవితాన్ని ఇస్తదంటే
ప్రేమ చీకటిని పంచే...
కళకాలం నిప్రేమ తోడు అనుకుంటే....
కన్నీరే తోడు ఇచ్చావెంటి..?
లేలేత కుసుమాన్ని కదా..?
కన్నీటి బాధని మోయలేక పోతున్న.
ప్రేమ పంజరంలో బందించావు కదా?
అలల ఆకాశంలో ఎగురలేక పోతున్న
చీకటి కన్నీటిలోకి దించావు కదా...?
వేకువ సంద్రంలో ఈదలేక పోతున్న...?
అనురాగాల ఆకాశంలో బందీకాననై ఆప్యాతలతో అందరి గురించి ఆలోచన చెసి ఆరాట పడే చిట్టిగువ్వను.చావాలి అనుకున్న చావు ధరి చేరక చస్తూ బ్రతుకుతున్న చంటి పాపను. కనులు చూసే ప్రపంచం ఒక్కటైనా,చూసే వ్యక్తి ఒక్కరైనా.కనులు మాత్రం 2.కనులు కళలు కనే కన్నె ప్రేమ ఒక వైపు.
కన్నవారి ప్రేమ ఇంకోవైపు.కళలగుడి...కన్న ఓడి..
ఏది గొప్ప అంటే ఎలా...?దేని విలువ దానిదే కదా...?
2 కనులు వాళ్ళు.
ప్రాణం పొసే ప్రేమ
నీకోసం పరుగులు తీస్తుంటే
వేకువలోని వెన్నెలలాగా
నిప్రేమ కోసం నా మనస్సు పరితపిస్తుంటే..?
ఏమి చేసేది నేస్తమా...
ఓ... ప్రియతమా...
కన్నవారిని ఎదిరించలేక..
ప్రేమ బాధను భరించలేక
నేనే ఇలా ఉన్నందుకు కారణం తెలియక
కాలం కలిసి వచ్చేదాక
అమ్మనాన్న మనస్సుకు నచ్చేదాక
నువ్వు నా దరిచేరేదాక
మనం కలిసి నా ప్రేమ గెలిసేదాక
ఎదిరి చూస్తాను నేస్తమా..
ఓ... నా ప్రయతమా...

## జనజాగృతి

కలానికి కులం లేదు
కవనానికి మతం లేదు
సాహిత్యానికి
భాషాబేధం లేదు
ఉన్నదల్లా
ఒక్కటే .....
ప్రశ్నించే తత్వం
ప్రక్షాళన చేసే నైజం
మార్పు తెచ్చే గుణం
మేల్కొలిపే భావజాలం
మేలు చేసే భాషాభావం
ఎదిరించే పిడికిలి
మానవత్వం కోసం
నిత్యం పోరాడే పటిమ
సమానత్వం కోసం
పరితపించే హృదయం
అదే కలం.....
అదే కవనం....
అదే సాహిత్యం...

## పునరాగమనం

సింధువంత ద్ధుఖాన్ని మోయలేక
కన్నీటి బిందువు ఓడి పోయింది!
హృదయ ఘోషని
విప్పు లేక భాష ఓడిపోయింది!
తత్వం తెలియక కవిత్వం ఓడిపోయింది!
తిమిరాన్ని తరమలేక
మిణుగురు ఓడిపోయింది!
రాత్రి స్వప్నాలను సాకారం చెయ్యలేక
ధరిత్రి ఓడిపోయింది !
మానవత్వపు గాయాలు మాన్చలేక
న్యాయం ఓడిపోయింది !
నేతల రాతలు నమ్మి
ప్రజాస్వామ్యం ఓడిపోయింది !
కానీ, చెట్టు ఓడిపోలేదు
రాతిలో కూడా తేమని తీసుకుని
ప్రతి వత్సరం వసంతాన్ని ఇస్తోంది !

# రగులుతున్న అక్షరాల కొలిమి నెమిలేటి



నెమిలేటి కిట్టన్న చిత్తూరు జిల్లా పడమటి మండలాల కరువు కాటకాల ఆకలి నెగళ్ళ సెగల తాకిళ్ళని తట్టుకోలేక వెర్రి పరుగులు తీసి వచ్చిన మట్టి మనిషి. పల్లె పెత్తందారీల అసూయల మంటల్లో పొగచూరిపోయి ఎలాగో అక్షరాల మలాము రాసుకుని కురుపుల్ని మాన్పుకుని బతికి బట్టకట్టిన గట్టి పిండం. భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో అడవులని ఆశ్రయించి, ఆ తరువాత జనజీవన స్రవంతిలో కలిసిపోయిన ప్రజాకవి. కిట్టన్న కవిత్వం ప్రజల పక్షంలోనే ఉంటుంది. ప్రజల గొంతుకై వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో వచ్చి రగులుకొన్న ఆయన తాజా కవిత్వం 'అక్షరాల కొలిమి' చర్చనీయం.

నెమిలేటి కవిత్వంలో ఎడారి అడవుల్లో మండుటెండల్లో ఎండి, కార్చిచ్చుల్లో మండి, బతికి బట్టకట్టిన ఆ చిగరచెట్టుకున్న చేవలాంటి ముతకతనం కనిపిస్తుంది. 'తొలకరి చినుకుల్లో తడిసిన/ మట్టి పరిమళం అమ్మ' 'నీ బాధనంతా తన మనసుతో తడిమిన తల్లి' అన్న మాటలు, తల్లిదండ్రుల్ని అక్షరాల సీతాకోకచిలుకలుగా చేసిన ఊహ అతని భావుకత్వపు లోతుల్ని తెలియజేస్తాయి. అందరూ నటసార్వభౌములే పద్యం కవి మనిషిని ఎంతగా చదివేశాడో తెలియజేస్తుంది. మనిషిలోని మృగాలని వ్యంగ్య బాణాలతో కొట్టి చంపేస్తుంది. రాజ్యం దాని ప్రతినిధులు తమ ఇష్టం వచ్చినట్లు అరాచకాలు చేస్తుంటే ఎవరు పెదవి విప్పకున్నా అక్షరాలు ఊరుకోవని, అవి మాట్లాడుకొని ఆ వినాయకులను గద్దె దించుతాయని, రాజకీయ పెత్తందారీ తనానికి అంతిమ సంస్కారం చేస్తాయని ధైర్యంగా హెచ్చరిస్తాడు నెమిలేటి. ప్రజల సొత్తైన విశాఖ ఉక్కును పరులపరం చేస్తే ఉక్కు పిడికిళ్ళు బిగుస్తాయని హెచ్చరిస్తున్నాడు.

నెమిలేటి అక్షరాల కొలిమిని చేతిలో పట్టుకుని పద్యాల్ని చదివి పక్కన పెడితే ఒళ్ళంతా కొలిమివద్ద చలి కాచుకున్నప్పటి కమురువాసన కొడుతుంది. అలా ఒక మార్మికమైన వింత అనుభవం కలుగుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో సేద్యం జవసత్వాల్ని కోల్పోయింది. పల్లెని పుడమితల్లిని నమ్ముకున్న భూమిపుత్రులు తమ నమ్మకం వమ్ముకాగా వలసలెత్తి నగరాలకు వెళ్ళిపోయారు.

ఇప్పుడు జనాల్లేక మాటల్లేక బంధుత్వాల్లేక ఆప్యాయతల్లేక ఆదుకునేవాళ్ళు లేక పరిచితుల్లేక ఒకప్పటి ఆనవాళ్ళు కూడా లేక పల్లె ఒక జ్ఞాపకాల చెట్టుగా మిగిలిపోయిందని నెమిలేటి బాధపడతాడు. గ్లోబలైజేషన్ ప్రక్రియలో బహుళ అంతస్థుల భవనాలు లేస్తున్నాయి. పూరిండ్ల సంస్క ృతి కనుమరుగైపోతున్నది. ఒకప్పుడు ఇంటికి వెన్నై నిలిచిన నిట్రాయి లాంటి వాటినీ మరిచిపోతున్నాం. "నేనురా నీ పూరిగుడిసె నిట్టాడునురా, అప్పుడే మరిచిపోతివేమప్పా" అని దాన్ని మనతో మాట్లాడిస్తాడు కవి. గతం పునాదులపై వివేకంతో కూడిన భవిషత్తును నిర్మించుకోవాలన్న సందేశం అందులో కనిపిస్తుంది.

కరోనా సమయంలో ఇలాంటి రోజొకటి వస్తుందనుకోలా అంటున్నపుడు కూడా "కులం కుంపటి నెత్తిన పెట్టుకొని ఊరేగినోడా/ మతం మత్తుమందు/ నరనరాన నింపుకున్న వాడా/ యాడబాయరా నీ కులం, నీ మతం/ కరోనా కాటుకు వ్యాక్సిన్ వస్తుందని చెప్పగలను/ నీ కులం భూతాల్ని అంతం/ చేసే మానవీయ లేపనం/ తయారు చేసే మొనగాడెక్కడీ" అని సామాజిక స్పృహని ప్రదర్శిస్తాడు.

మామూలు మాటల్లో సాదాసీదాగా చెప్పినా 'చివరి వీలునామా రాసుకుందాం' పద్యంలో సాటి వ్యక్తులైన స్త్రీలపై అత్యాచారాలకు పాల్పడకుండా ఒక ఒప్పందంలా కట్టుబాటు చేసుకుందాం అన్న కవి వాక్యాలు అతని హృదయ స్వచ్ఛతని తెలియజేస్తాయి. స్త్రీల పట్ల తనకున్న అనుకంపనీ గౌరవ భావాన్నీ వెల్లడిస్తాయి. 'జీవకారుణ్యం లేని నువ్వు/ ఒట్టి బండరాయివి కదరా' అంటూ ప్రకృతి పట్లా ప్రకృతి ఆనవాళ్ళైన వృక్షజాతుల పట్లా, జంతుజాలం పట్లా బాధ్యత కలిగి మసలుకోమంటాడు.

చెయ్యరాని అన్యాయాలూ అణచివేతలూ చేస్తూ ఏ వైరుధ్యాలూ లేవు కలసిపోదాం రమ్మని పిలిస్తే ఎట్లా రమ్మంటావని పెత్తందారీ కులాలవాళ్ళని నిలదీస్తాడు. 'దుర్మార్గపు ఖడ్గాన్ని చేతబట్టిన వాడ్ని/ నీ మధురకవిత్వం మారుస్తుందా?' అని కవి కవిత్వపు శక్తిని శంకిస్తాడు. అమెరికాలో జార్జి ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడి ప్రాణాల్ని శ్వేతజాతి దురహంకారం బలిగొన్నపుడు కడుపుమండిన కవి 'నలుపంటే శ్వేతసౌధంపై/ రపరెపలాడిన విజయపతాకం/ నలుపంటే జాత్యహంకారాన్ని/ నిలువునా నరికే గండ్రగొడ్డలి...' అంటూ ఎమోషనల్‌గా ఇచ్చిన నిర్వచనాల సమాహారాన్ని చదివితీరాలి.

నెమిలేటికి పరకాయ ప్రవేశం చేసే విద్య కూడా బాగా తెలుసు. నా అంతరంగ మందిరం కవితలో ఒక శృంగార శ్రామికలోకి ప్రవేశించి 'కైపెక్కించే కళ్ళతో కసిగా/ నా కాటుక కన్నులనే చూశాడు/ తప్ప కాళరాత్రుల రుచులతో/ అలసిపోయిన నా మనోనేత్రాన్ని చూడలేదెవడూ/ వాడు నా నుండి తృప్తిని/ కొల్లగొట్టి బోనసుగా ఇచ్చిన/ రోగగ్రస్త జీవితం నాది' అని ఆర్తితో అన్న మాటలు కదిలించివేస్తాయి. కరోనా కష్టకాలంలో పాలకుల నిర్లక్ష్యవైఖరిని ఎండగడుతూ 'శవాల గుట్టల మధ్య కూర్చొని/ కమురు వాసన ఆస్వాదిస్తూ కునుకు తీస్తున్నాడు/ రోగిష్టి భారతాన్ని/ కలలు కంటూ/ భవిషత్తు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్న వేళ/ నా దేశానికి జ్వరం వచ్చింది' అని చురకలేస్తాడు. నెమిలేటి శ్రమసంస్క ృతిని ఇష్టంగా హత్తుకుంటాడు. 'తనువంతా శ్రమసుగంధం పూసుకున్న/ తూర్పున ఉదయించిన సూర్యుడు నాన్న' అని వర్ణించడంలో శ్రమపై తనకున్న అమితమైన గౌరవం ద్యోతకమవుతుంది. రాయలసీమలో బతుకు ఛిద్రం కావడానికి హేతువుల్ని ఏకరువు పెట్టి వాటిని చూసి తనలో బాధల ముల్లు చెట్టయి మొలిచిదంటున్న నెమిలేటిలో ప్రాంతీయ అస్తిత్వప్రీతి కూడా మెండుగానే కనబడుతుంది.

'పరిమళించిన పద్యం'లో కవిత్వ తత్వాన్ని కూడా ప్రస్తావించాడు ఈ కవి. తన కవిత్వం ఉబుసుపోక కోసం రాసేది కాదు. అది చైతన్యస్పోరకం. గుణాన్నీ తెలుగుదనాన్నీ ఆపాదించి చెప్పిన ఆ పద్యం నిజంగానే పరిమళిస్తోంది. బీజాక్షరాలై మొలుద్దాం, ప్రకృతిమాతా వర్ధిల్లవమ్మా, భూమి నా భావావేశం, మా ఊరికి రాజధానొచ్చింది కవితల్లో ప్రకృతిపై ప్రేమతో బాటు సమస్త శుభాలనూ వృక్షాలతో కూడిన ప్రకృతే ప్రసాదిస్తుందని, ఆ ప్రకృతిని ప్రాకృతికమైన విపత్తులనుండి, కబ్జాకోరుల నుండి కాపాడుకోవాలని పిలుపునిస్తాడు. 'మట్టిని ధ్వంసం చేసినవాడు/ మట్టి గొట్టుకు పోతాడంతే' అని తీవ్రస్వరంతో శపిస్తాడు. మట్టిని నమ్ముకున్న రైతులు ప్రపంచీకరణలో, సెజ్జుల జాతరలో, రాజధాని భూసేకరణల్లో భూమిని కోల్పోయి కార్పొరేటు కంపెనీల వద్ద బానిసలుగా మారడాన్ని చూసి, పచ్చని పంటభూములు కాంక్రీటు జంగిల్లుగా మారిపోవడం చూసి ఆక్రోశిస్తాడు. ఒక గురువుగా నెమిలేటి బాలల్ని ఎంతో ఇష్టపడతాడు. కరోనా కాలంలో వాళ్ళకి దూరమై బడిలేక బాల్యం ఏమవుతున్నదోనని పదేపదే ఆందోళన చెందుతాడు. మనువు వారసులు మళ్ళీ పేట్రేగి దేశాన్ని కులం మంటల్లో తగులబెడుతున్నారని, దేశ మూలవాసుల ఆనవాళ్ళని చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారని, దేశీయుల్ని పరదేశీయులుగా చిత్రిస్తునారని, ప్రశ్నించే హక్కును కబ్జా చేస్తున్నారని, ఏం తినాలో ఏం తాగాలో కూడా వాళ్ళే నిర్దేశిస్తున్నారని ... అలాంటి కుహనా దేశభక్తులకు బుద్ధి వచ్చేలా మన జెండాను నిండుగా ఎగురనిద్దాం అంటున్నాడు నెమిలేటి. నెమిలేటి అక్షరాల కొలిమి టైటిల్ పద్యం కవి ఎందుకు అక్షరాల కొలిమై రగిలిపోతున్నాడో లోతుగా సూటిగా చెబుతుంది. 'నా పూర్వీకుల ముద్రలు చెరిపేసిన రోజే/... మా నానమ్మ చెప్పిన/ బ్రహ్మం గారి తత్వాల సాక్షిగా/... ఎవడో పనిగట్టుకుని ఏక శరీరంలాంటి/ మా ఉమ్మడి కుటుంబాన్ని చాలా శ్రద్ధగా/ నిలువునా చీల్చి/ నా వెన్నెల/ బాల్యంలో చీకట్లు నింపి/ నన్ను బడికి దూరం చేసినప్పుడే/... మా ఊరి కరణం దగ్గరకు వెళ్లి/ నా కులం సర్టిఫికెట్ ఇమ్మంటే/ నవ్వు చదువుకుంటే/ నాకేమొస్తుందని ప్రశ్నించిన/ వాడి నాలుగెకరాల ఎర్రనేలలో/ మేడిపట్టి దుక్కి దున్నిన/ నా రెండు చేతులు/ బొబ్బలెక్కినప్పుడు/... మా వూరి జుట్టుసామి/ కులంతక్కువోడికి నీకు చదువెందుకురా? అంటూ/ చదువుకుంటే బొత్తిగా చెడిపోతావురా అన్నప్పుడు/... ఆటపాటలతో ఉల్లాసంగా/ సాగుతున్న నా చదువు/ ఉన్నపళంగా డ్రాపౌట్ విద్యార్థిని చేసినప్పుడు/ రెండు సంవత్సరాల పాటు/ మా మడిచెక్కలో/ అడుసు తొక్కే మట్టి పాదాన్నైనప్పుడు/... మా భాగానికొచ్చిన/ నాలుగు కొండ్రల నేలలో/ వేరుసెనగ విత్తునై మొలిచి/ పూతకొచ్చేవేళకు కురవని/ మొండి జీమూతల్ని జూచిన/ అమ్మానాన్నలు/ చేసిన అప్పు తీర్చడానికి క్వారీలో కంకర రాళ్లైనప్పుడు/ నాలో రగులుకొంది కొలిమి' అంటాడు కవి. అలా తన బాల్యం చుట్టూ ఆవరించిన తమ నిస్సహాయత ల్లోంచి, అవమానాలు అణచివేతలు కుట్రలపై పుట్టిన కసిలోంచి ఆ అక్షరాల కొలిమి రగులుకున్నది. "అది మామూలు కొలిమి కానేకాదు/ ఈ అసమ సమాజాన్ని అంటుకున్న/ సకల రుగ్మతలను/ నయంచేసే దివ్యౌషధాన్ని/ పుక్కిటబట్టి ఊదుతున్న కొలిమి" అని కవే స్పష్టం చేస్తాడు. అది అసలుసిసలు సృజనకారుడి ప్రతిజ్ఞ. నెమిలేటి కావ్యం పొడుగునా ఎక్కడా పట్టుసడలకుండా చిక్కగా అల్లగలిగిన మరీ కవిత్వపు లోతుల కిటుకులు తెలిసిన నెరజాణ కాకపోవచ్చు.కానీ తన నేపథ్యం నుంచి పుట్టిన తనలోని కసి ఆయన వాక్యాలకు కత్తివాదర నిచ్చింది. తనని ప్రగతిశీలవాదిగా ప్రజాతంత్రవాదిగా సమరశీలిగా ప్రజాకవిగా చేసింది. అలా కొలిమిలా రగులుతున్న నెమిలేటి కిట్టన్న కవిత్వాన్ని స్థానిక సాహితీ సమాజాలు గుర్తించకపోవడంలో పెరటిచెట్టు వైద్యానికి పనికిరాదన్న నిర్లక్ష్య వైఖరి కనబడుతుంది.

# మధురమైన గజళ్ల సవ్వడి

తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు పిల్ల కాలువల్లా, సెలయేరుల్లా, నదుల్లా ఈనాడు ఉరుకులు పరుగులతో ప్రవహిస్తున్నాయి. ఈమధ్య బాగా వినిపిస్తున్న ప్రక్రియ పేరు గజల్. గజ్జలు కట్టుకుని మరి ఘల్ ఘల్‌మని నడుస్తోంది గజల్ సుందరి. పరాయి భాష నుంచి వచ్చినా తెలుగు భాషలో కాస్త ఒదిగి, కాస్త స్వతంత్రతను అద్దుకుని మరీ అన్ని సభలూ సమావేశాల్లో తన గొంతుకను స్వేచ్ఛగా, మధురంగా వినిపిస్తోంది. ఇదేమంత తేలికైన ప్రక్రియ కాదు. అలా అని రాయలేక పోయేంత కఠినమూ కాదు. గజల్ నాడి పట్టుకున్నాక రోజుకు ఒక్క గజలైన రాయకుండా ఉండలేని స్థితికి వస్తారు గజల్ కవులు.

గజల్ ప్రక్రియలో రాసేటప్పుడు ముఖ్యంగా తీసుకోవల్సిన అంశం ప్రేమ, విరహం, తాత్వికత. ఈ భావాలను పలికించాలంటే కాస్త భావుకత్వం అక్షరాలకు అద్దాలి. జ్ఞాపకాలను కాస్త ఓపిగ్గా తవ్వి తీయాలి లేదా గొప్పగా ఊహాశక్తి అయినా ఉండాలి. ఈమధ్యన గజళ్ళలో సామాజిక అంశాలు, భక్తి గీతాలు కూడా వస్తున్నాయి. గజళ్ళు మనం ఇతరులతో సంభాషిస్తున్నట్లు ఉండాలి. అంటే ఎవరికో ఒకరికి మనం చెబుతున్నట్లు ఉండాలి. మనం రాసిన గజల్‌కు గాన యోగ్యత ఉండాలి. అంటే లయాత్మకంగా ఉండాలి. మృదువైన భావాలు మెల్లమెల్లగా సాగుతూ ఆ నడకలో లయ వినిపించాలి. పాఠకుల మనసులో చెరగని ముద్ర వేయాలి. వీటితో పాటుగా రధీఫ్, కాఫియాల నియమాలను, మాత్రా ఛందస్సును పాటించాలి. ఎంత స్వతంత్రంగా రాసినా కూడా మూలంలో ఉన్న నియమాలను పూర్తిగా గట్టున పెట్టకూడదు కదా... అప్పుడు అది గజల్ అని మనం మాత్రమే చెప్పుకోవలసి ఉంటుంది. గజల్ అంటే చాలా సున్నితంగా అక్షరాలు చదువుతుంటేనే మనసులో బాణీ కట్టేలా అతి రమ్యంగా ఉండాలి.

నా దృష్టిలో గజల్ అంటే ....
"గొంతు దాటిరాని గుండె ఊసులేవో
అక్షరమై కళ్ళముందు మెరవడమే...
మనసులోని ఆర్ధ్రత కరిగి కరిగి ఓ హిమనదంలా
కాగితాన్ని ప్రేమగా తడపడమే..."

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాగా గజళ్ళు రాస్తున్న వారిలో శ్రీమతి విజయ గోలి కూడా ఒకరు. ఫేస్బుక్‌మాధ్యమం లో ప్రతిరోజూ ఓ కొత్త గజల్‌తో ఉదయానికి స్వాగతం పలకడం ఆమె దినచర్యలో భాగం. గజళ్ళు మాత్రమే కాకుండా వచన కవిత్వం, అప్పుడప్పుడు కథలు కూడా రాస్తుంటారు. తెలుగు సాహిత్యంపై ముఖ్యంగా గజళ్ళ పైన మక్కువ ఎక్కువ అనే చెప్పాలి. గత ఏడాది మొదట వచన కవితా సంపుటి తరువాత ఒకేసారి రెండు గజళ్ళ సంపుటాలను ఆవిష్కరణ గావించారు. అవి : పిల్లన గ్రోవి, చిత్రవీణ. ఈ రెండు సంపుటాలకు ముఖ చిత్రాలు, రేఖా చిత్రాలు ప్రముఖ చిత్రాకారులు 'కూచి' వేయడం అదనపు ఆకర్షణ. 'పిల్లన గ్రోవి'లోని గజళ్ళు పాఠకుల హృదయాలను తన్మయత్వానికి గురిచేస్తాయి. సుమారు 47 గజళ్ళతో ఈ రాధా మాధవీయాన్ని 'పిల్లన గ్రోవి'గా మన ముందుంచారు.

" కన్నులలో కార్తీకం వెలుగులాయె
కమనీయం
కొలనులోని దీపాలే కలువలాయె
కమనీయం"

పై మత్లాలో కన్నుల్లో వెలుగులు కార్తీక దీపాలుగా ప్రకాశిస్తే కొలనులో వదిలిన దీపాలేమో కలువల్లాగా శోభిస్తున్నాయని మనకో చక్కటి దృశ్యాన్ని చూపెడతారు.

" వెదురు పుల్ల రాగాలే వినిపించెను
మధురముగా
నిను తాకిన ఆనందం నినదించెను
మధురముగా"

ఈ మత్లాలో నీ మేను తాకితే కలిగే ఆనందం వేణువు వినిపించిన రాగమంత మధురమని మనోహర వర్ణన.

"పెదవులపై నీ నామమె పల్లవించు
ప్రణవముగా
విశ్వమంత నీ రూపమె అగుపించెను మధురముగా"

ఎటు చూసినా నీ రూపమే ఏ శబ్దమైన నీ నామమే అనడంలో అలౌకికమైన ప్రేమ దాగుంది.

"కనులు మూసి తలచితివా నీ కలలో నేనుంటా
మనసు తట్టి పిలిచితివా మాటలలో నేనుంటా"

కళ్ళు మూసి నిదురించే వేళ కలవై, కనులు తెరచి మెలకువగా ఉంటే మాటవై... నువ్వు తప్ప వేరే ఏమీ లేదు ఈ జగతిలో అంటారు.

"పూల బాస తెలుసుంటే పువ్వులాగ నవ్వేవు
మనసు భాష ఎరిగుంటే మౌనాన్నే వీడేవు"

ఈ కవయిత్రి అన్నట్లు పూల బాసలు, మనసు భాషలు రెండు తెలియాలి ప్రేమలో. అపుడే పువ్వులాగా నవ్వడం మౌనానికి సెలవివ్వడం తెలుస్తుంది. ఇక్కడ అన్ని మత్లాల్లోనూ మనకు రసాత్మకమైన ప్రేమ కనిపిస్తుంది. రధీఫ్‌తో పోటీపడుతూ కాఫియాలు ఈమె గజళ్ళ నిండా కనిపిస్తాయి. ఈ సంపుటిలో అష్టవిధ నాయికలపై రాసిన ఎనిమిది గజళ్ళు ఉన్నాయి. 'చిత్రవీణ'లో మొత్తం 56







గజళ్ళు ఉన్నాయి. ప్రతి ఒక్క గజల్ ఓ ప్రేమ ధార. ఉదాహరణకు కొన్ని మత్లాలు చూడండి.

"చిత్రవీణ పాడినదీ చైత్రవర్ణ రాగాలే
వనమంతా ఆలపించె వలపు సిరుల గానాలే!"

చిత్రవీణ స్వరాలలో వనమంతా వర్ణాలను అద్దుకోవడమే కాకుండా వలపు సిరులను కూడా వనాలకు పంచుతాయంటూ మనల్ని ఓ ఆహ్లాదకరమైన ప్రకృతిలోకి తీసుకుని వెళ్తారు.

"ఒక్క నవ్వు కానుకగా ఇవ్వలేవ ఒక్కసారి
కలనైనా నీరూపును చూపలేవ ఒక్కసారి"

ఒక నవ్వు నవ్వడానికి ఏమంత కష్టం. అలాగే కలలోకి రావడానికి కూడా... అంటూ సున్నితంగా అడుగుతున్నట్లు ప్రేమగా మందలిస్తున్నట్లు ఉందీ మత్లా.

"మనసెందుకొ గమ్మత్తుగ గగనవీధి తేలుతుంది.
ఏమైనదొ తెలియకుంది ఎదచప్పుడు పెరుగుతుంది".

ఎందుకో గుండె చప్పుడు వేగం పెరుతోంది. అలాగే మనసు కూడా ఆకాశంలో తేలుతోంది. పరిపరి విధాలుగా మనసులోని అలజడులు, ఆనందాలు ప్రేమలో సాధారణమైనవే!

"గుసగుసగా ఊసులేవొ చెబుతుంటే బాగుంటది
గాలికున్న చెవులేవో వినకుంటే బాగుంటది"

ఈ మత్లాలో గమ్మత్తయిన భావన వింటుంటే ఎంతో బాగుంది కానీ ఈ పాడు గాలి మాత్రం వినకుంటే బాగుంటుంది. లేకుంటే ఈ గాలి వీచినంతమేర గుసగుసలు గుప్పుమంటాయి అనడం గమ్మత్తే కదా!

"జ్ఞాపకాల పుటలలోన నెమలీకే నా చెలియ
అగరుపూల నెత్తావుల సౌగంధికే నా చెలియ"

చెలి జ్ఞాపకాలు ఎంత మధురమైనవో ఎంత పరిమళ భరితమో రసాత్మకంగా వినిపిస్తుంది
ఈ మత్లాలో!

ఈ కవయిత్రి తన గజల్ రచనలతో ఇలాగే సాగిపోవాలిబీ సరికొత్త రాగాలు పలికిస్తూ, చైత్ర వీణలా ప్రతి మదిలో పువ్వుల పరిమళాలను కురిపిస్తూ. గజళ్ళు మాత్రా ఛందస్సుతో రాయడం ఒక ఎత్తైతే లయబద్ధంగా శ్రోతల మనసు దోచుకునేలా రాయడం మరో ఎత్తు.. ఈ రెండు ఎత్తులను తన గజళ్ళలో నింపుకుని ఏకధాటిగా రాస్తున్న కవయిత్రి విజయగోలి. ఈ 'చైత్రవీణ', 'పిల్లన గ్రోవి' మంచి ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిద్దాం.

# ఎగిరే జింక - 3



41 ( కాశీ మజిలీ కథలు ) ఎ జరిగిన కథ : యువరాజు కందర్పుడు ఎగిరే జింకను ఎక్కి, ఒకసారి హిమాలయాలకు ఆవలి దేశానికి వెళ్లాడు. చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా.. చివరి నిమిషంలో మరణదండన నుంచి తప్పించుకున్నాడు. అక్కడినుంచి తిరిగివస్తూ మహారాష్ట్ర దేశపు యువరాణి మనోరమను చూశాడు. ఆమె నిద్రపోతుండగా ఆమె ఒంటిపై గంధపు పూతలు పూసి, ఆమెను తికమక పెట్టాడు.

మనోరమ ఆదమరిచి నిద్రపోతున్నది. ఆమెకు సమీపంలోనే నేలపైన చెలికత్తెలు నిద్రిస్తున్నారు. ఏమాత్రం సవ్వడి కాకుండా కందర్పుడు గదిలో ప్రవేశించాడు. మనోరమ చెంతకు చేరి, ముందురోజు రాత్రిలాగే కొంతసేపు ఆమె ఒంటిపై గంధపు పూతలు పూశాడు. పక్కనే ఒక తాంబూలం సిద్ధంచేసి ఉండటం చూసి.. అబ్బురపడుతూనే నోట పెట్టుకున్నాడు. 'ఓహో! ఈ తాంబూలంలో కస్తూరికంటే కర్పూరం ఎక్కువగా ఉంది. ఇది మగవాళ్లు వేసుకోదగినది. బహుశా దీన్ని నా కోసమే ఇక్కడ పెట్టి ఉంటారు' అనుకున్నాడు. కొద్దిసేపు నమిలిన తరువాత మనోరమ బుగ్గ మీద.. తాంబూల రసంతో ఒక పువ్వు బొమ్మ గీశాడు.అనంతరం తన పేరు చెక్కి ఉన్న ఉంగరాన్ని మనోరమ వేలికి ధరింపజేసి, ఆమె ఉంగరాన్ని తాను గ్రహించాడు. మనోరమతో కలిసి తాను విహరిస్తున్నట్లుగా ముందే గీసి ఉంచిన చిత్రపటాన్ని ఆమె తలగడ పక్కనే పెట్టేసి, అక్కడినుంచి నిష్క్రమించాడు.అంతలో తెల్లవారింది. యువరాణి మందిరం కోలాహలంగా మారింది. చెలికత్తెలందరూ చేరి, మనోరమను ఆట పట్టించసాగారు. బుగ్గపై పూసిన తాంబూల రసాన్ని, ఒంటిపై వేసిన చందన ముద్రలను, వేలికి పెట్టిన ఉంగరాన్ని పరిశీలిస్తూ రకరకాల వ్యాఖ్యలు చేశారు. కొంతసేపటికి దిండుపక్కనే ఉంచిన కందర్పుని బొమ్మను చెలికత్తె మధులిక ముందుగా గమనించింది."ఇతడెవరో నిజంగా దివ్యపురుషుడే. మనుషులలో ఇంతటి అందగాడు ఉంటాడంటే నేను నమ్మను" అన్నది మధులిక.

"మన యువరాణికి మాత్రం ఏం తక్కువ?! ఆయనకు సరిజోడీగానే ఉంది కదా!" అన్నది మరో చెలికత్తె.వారి మాటలతో మనోరమ సిగ్గుల మొగ్గయింది."సరే.. ఈవేళైనా మెలకువగా ఉండి, ఆ మన్మథుల వారిని పట్టుకోవాలి. పగటిపూట కాస్త ఎక్కువ నిద్రపో!" అని సలహా ఇచ్చింది మధులిక.ఆ రాత్రికి కావాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మధులిక ఆజ్ఞ ప్రకారం ఆవేళ రాత్రి మందిరంలో మిగిలిన వాళ్లెవరూ లేరు. యువరాణి మనోరమ తన హంసతూలికా తల్పంపై నిద్ర నటిస్తున్నది. దూరంగా తెరలమాటున మధులిక వేచి ఉన్నది. సరిగ్గా నాలుగు జాముల రాత్రివేళకు గవాక్షం నుంచి తన ఎగిరే జింకతో సరాసరిగా మందిరంలోకి వచ్చి వాలాడు కందర్పుడు. మనోరమ తల్పంపై కూర్చుని, ఆమె అందాన్ని చూస్తూ కొద్దిసేపు ఆనందించాడు. ఆ తరువాత యథాప్రకారం చందనపు గిన్నెను అందుకుని, ఆమె మేనికి పూత పూయబోయాడు.మనోరమ చటుక్కున చేయి పట్టుకుని.. "మధులికా! దొంగ దొరికాడు" అన్నది. వెంటనే మధులిక వచ్చింది. కందర్పుడు కొద్దిగా వెనక్కు తగ్గాడు. మధులిక అతనికి నమస్కరించి..

"అయ్యా! మీరెవరు?! మీది ఏ దేశం?! ఇక్కడికెలా వచ్చారు?" అని సౌమ్యంగా ప్రశ్నించబోయింది. కానీ, మనోరమ మాత్రం కోపం నటించింది.

"ఈ సాహసం ఏమిటో కనుక్కో! నిజం చెప్పకపోతే బంధించి చెరసాలలో పెడతామని చెప్పు" అన్నది.

ఆమె మనోభావాలను పసిగట్టి మధులిక..

"అయ్యా! మీ వేషధారణను బట్టి గుణశీల గౌరవాలు కలిగిన వారని అర్థమవుతున్నది. కానీ, ఎదంటి వారి మనోగతం తెలియకుండా ఇలా చేయవచ్చా?! మూడురోజుల నుంచి మీరు చేసిన పనులతో నిద్ర చెడగొట్టుకుని, మా చెలి ఎంత విరహ బాధను.. కాదు కాదు! మనోవేదనను అనుభవిస్తున్నదో తెలుసా?!" అని కళ్లు పెద్దవి చేసి అడిగింది.అందుకు కందర్పుడు అంతే మాటకారితనంతో.. "కామినీ! నేనేం చేయగలను? మన్మథుని శాసనాన్ని ఉల్లంఘించడం ఎంతవారికైనా సాధ్యం కాదు కదా! అయినా నీ సఖురాలికి ఇంత సౌందర్యమేల ఉండవలె? ఉన్నది పో.. ఆ సౌందర్యంతో నా మనసును దోచుకోవడం తగునా?! తప్పు మీ వద్ద పెట్టుకుని నన్ను నిందించడం న్యాయమేనా?!" అని ప్రశ్నించాడు.

ఆ మాటలు విని మనోరమ, మధులిక ఇద్దరూ పెదవులు బిగపట్టి కళ్లతోనే నవ్వుకున్నారు."మంచి తప్పే పట్టుకున్నారు. ముందు మీరెవరో చెప్పండి?" అని మళ్లీ గద్దించింది మధులిక.కందర్పుడు తన వృత్తాంతమంతా ఆమెకు వివరించి చెప్పాడు. మనోరమ తన హృదయాన్ని దోచుకున్న విధానాన్ని రసికత ఉట్టిపడేలా వర్ణించి చెబుతుంటే.. ఆమెకు విపరీతమైన సిగ్గు ముంచుకొచ్చింది. దూరంగా వెళ్లి, ఒక తెరమాటున నిలుచుండిపోయింది. అప్పుడు మధులిక.. "సఖీ! సిగ్గు పడతావెందుకు?! పాపం ఆయన దాచిపెట్టకుండా తన కథనంతా చెప్పాడు కదా! చేసిన తప్పునకు ఏ శిక్ష వేయాలో చెప్పు" అన్నది."తప్పు ఒప్పుకొన్నవారిని కాపాడటం మంచివాళ్ల లక్షణం" అన్నాడు కందర్పుడు.

"కుదరదు! తమరు చేసింది క్షమించే తప్పు కాదు. రాజపుత్రీ! నేనొక్కమాట చెబుతా విను. ఏ తప్పులు చేసి వీరు మిమ్మల్ని బాధించారో.. వాటినే మీరు కూడా వీరిపట్ల చేయడం ఈ నేరానికి తగిన శిక్ష" అంటూ చందనపు గిన్నెను మనోరమ చేతికి అందించింది.కందర్పుణ్ని మంచంపై కూర్చోబెట్టి, అతడి మేనికి చందనసేవ చేసింది మనోరమ. పూలమాలను మెడలో వేసి నమస్కరించింది. మధులిక మరో పూలమాలను కందర్పునికి అందించింది. దానిని అతడు మనోరమ మెడలో వేశాడు. అలా వారిద్దరి గాంధర్వ వివాహానికి సాక్ష్యంగా నిలిచిన మధులిక ఆ తరువాత అక్కడినుంచి తొలగిపోయింది. ఆ రేయి ఆ జంట ముచ్చట్లలో మన్మథుడు కృతార్థుడయ్యాడు.తెల్లవారిన తరువాత మధులిక వచ్చేసరికి ఇద్దరూ గాఢనిద్రలో ఉన్నారు. అప్పుడే చెలికత్తెలందరూ యువరాణి మందిరానికి వస్తున్నారు. వారిని ఆపడం ఎలాగో తోచక.."యువరాణీ వారికి అస్వస్థతగా ఉంది. ఈవేళ మీకందరికీ సెలవిచ్చారు" అని చెప్పింది మధులిక.ఆ వార్త ఎలాగో మహారాణికి తెలిసింది. ఆమె పరుగు పరుగున కూతురిని చూడటానికి వచ్చింది. మహారాణి రాక ముందుగా తెలుసుకున్న మధులిక యువరాణిని నిద్రలేపింది. ఆమె తడబడుతూ నిద్రలేచి, తల్లికి ఎదురువెళ్లింది. తనకు తేలికగానే ఉన్నదని, రాత్రి సరిగా నిద్రపట్టకపోవడం వల్ల కొంచెం ఎక్కువసేపు నిద్రపోయానని సమయోచితంగా చెప్పి.. తల్లిని వెనక్కు పంపేసింది మనోరమ.కందర్పుణ్ని నిద్రలేపి, రహస్యంగా జలకాలాడించి.. మధుర పదార్థాలతో భోజనం పెట్టింది. ఆనాటి నుంచి ఆరుమాసాల పాటు ప్రతిరాత్రీ కందర్పుడు రహస్యంగా యువరాణి మందిరానికి రాకపోకలు సాగించాడు. ఎవరో అపరిచితుని వల్ల యువరాణి గర్భవతి అయిందనే వార్త అంతఃపురం అంతా వ్యాపించింది. ఆ వార్త వినగానే మహారాజు వీరసేనుడు ఆగ్రహోదగ్రుడు అయ్యాడు. అతికష్టం మీద మహారాణి ఆయన కోపాన్ని నిలువరించింది.

"ఇందులో నిజం ఉండకపోవచ్చు. శత్రువులెవరైనా కక్షకొద్దీ ఇలాంటి నీలివార్తలు వ్యాప్తి చేస్తూ ఉండవచ్చు. అమ్మాయిని నేను కనుక్కుంటాను" అన్నది మహారాణి.

"వద్దు! నేను చెప్పినట్లు చేయి" అంటూ వీరసేనుడు ఆమెకొక సలహా చెప్పాడు. దాని ప్రకారం బంగారపు రేకులు తెచ్చి, నువ్వుగింజలంత పరిమాణంలోకి చితక కొట్టించింది మహారాణి. వాటిని యువరాణి మనోరమ ఒంటికి పూసుకునే చందనంలో కలిపించింది. ఆ రహస్యాన్ని మనోరమ కానీ, కందర్పుడు కానీ గుర్తించలేదు. ఆ రాత్రంతా యువరాణితో గడిపిన కందర్పుడు తెల్లవారకముందే అక్కడి నుంచి నిష్క్రమించాడు. రాజధాని నగరానికి పొలిమేర వరకు తన జింకపై ఎగిరి వెళ్లాడు. ఒక చెరువు గట్టున దిగి, దంతధావనం చేసుకోసాగాడు.అతను ఆకాశంలో ఎగురుతున్నప్పుడే, ఎండలో మెరిసే బంగారపు రేకుల ఆనవాళ్లను రాజభటులు గుర్తించారు. తెలివిగా అతణ్ని అనుసరించి వెళ్లి, చుట్టుముట్టారు. కానీ, బంధించేలోగా కందర్పుడు ఒడుపుగా ఎగిరిపోయాడు. చేసేదేమీ లేక విషయాన్ని మహారాజుతో విన్నవించుకున్నారు భటులు. నేరస్థుడు పట్టుబడక పోయినా, నేరం జరుగుతున్న సంగతి రూఢి అయింది. దాంతో రాజదంపతులు యువరాణిని తమ మందిరంలోనే కట్టడి చేశారు.'త్వరలోనే వచ్చి కలుసుకుంటాను' అని మధులిక ద్వారా కందర్పుడు సందేశం పంపాడు. ఆ దేశం నుంచి నేరుగా కుంభకోణానికి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులతో తన వృత్తాంతమంతా వివరంగా చెప్పాడు. కందర్పుడు మనోరమ గాంధర్వ వివాహానికి పెద్దల మద్దతు లభించింది. తొలినాటి ప్రేయసి అయిన సుభద్రను కందర్పుడు రెండోభార్యగా స్వీకరించాడు. మణివర్మ నుంచి ఎగిరే జింకను పెళ్లికానుకగా పొందాడు. మనోరమ చక్కని పిల్లవాణ్ని కన్నది. అతనికి నాగదత్తుడు అని పేరుపెట్టారు. కందర్పునికి పట్టాభిషేకం జరిగింది.కొంతకాలం తరువాత.. మళ్లీ ఎగిరేజింక సాయంతో దేశవిదేశాలు చుట్టిరావాలనే కోరిక కందర్పునిలో మొగ్గ తొడిగింది. మొదట్లో రాత్రిపూట మాత్రమే తన దేశాన్నంతా చూసుకుని, తెల్లవారేసరికి వచ్చేసేవాడు. ఆ తరువాత మెల్లిగా వారం, పదిరోజులపాటు ఇతర దేశాలకు కూడా యాత్రలు చేయడం మొదలుపెట్టాడు. కుంభకోణానికి నాలుగు దిక్కుల్లోనూ భరతఖండంలోని అన్ని దేశాల విశేషాలు కందర్పుడు తెలుసుకో గలిగేవాడు. ఆయా దేశాల్లోని మంచిని గ్రహించి, వాటిని తన పాలనకు ఉపయోగించుకునేవాడు. అలా రాజ్యక్షేమం, దేశాటన చేయాలనే కందర్పుని కోరిక ఒకేసారి నెరవేరుతూ ఉండేవి.కందర్పుడు ఒకనాడు ఎగిరే జింకతో గుర్తుతెలియని రాజ్యంలో దిగాడు. నగరంలోని వింతలన్నీ చూసుకుంటూ నడుస్తూ, అనుకోకుండా వేశ్యావాటికలోకి వెళ్లాడు. అక్కడ ఒక తగాదా కందర్పుని దృష్టిని ఆకర్షించింది. ఒక వేశ్యమాతను ఒక విటుడు బతిమాలుకుంటున్నాడు. ఆమేమో వాణ్ని ఛీ కొడుతూ, అసహ్యకరంగా తిడుతున్నది. "ఏరా దరిద్రచూడామణీ! మళ్లీ వచ్చావూ? ఎన్నిసార్లు తోలినా కుక్కలా తోకాడించుకుంటూ మళ్లీ మా గుమ్మంలోకే వస్తావేం?!" అంటున్నది."ఒక్కసారి విద్యావతిని పలకరించి పోతాను" అని బతిమాలుకుంటూ లోపలికి వెళ్లాలని ప్రయత్నించాడా రసికుడు. వాణ్ని మెడబట్టి వీధిలోకి తోస్తూ..

"నక్క ఎక్కడ? నాకలోకం ఎక్కడ? విద్యావతి నీలాంటి దరిద్రుల ముఖమైనా చూడదు. పో ఇంటికి పో" అని తలుపేసుకుంది వేశ్యమాత."ఇంకా ఇల్లెక్కడుంది వల్లకాడు!? ఏట్లోకి పోవాల్సిందే!" అని గొణుక్కున్నాడు రసికుడు.కందర్పునికి అతనిపై జాలి కలిగింది.

"మిత్రమా! ఏం జరిగింది?" అంటూ ఆరా తీశాడు.అతడు అక్కడికి దగ్గరిలోని ఒక జనపదానికి అధికారి. ఒకనాడు దేవాలయంలో నాట్యం చేస్తుండగా విద్యావతిని చూసి, మనసు పారేసుకున్నాడు. తనకు కన్నెరికం చేయమని వేశ్యమాత అయిన రత్నావతిని బతిమాలుకున్నాడు. అలాగే చేస్తానని మాటిచ్చి, రోజూ ఇంటిచుట్టూ తిప్పించుకుంది. క్రమంగా ఆస్తిపాస్తులు, వస్తువాహనాలు లాగేసింది. కానీ, ఎన్నడూ విద్యావతి ముఖమైనా చూడనివ్వలేదు. తానామె కాలివేలైనా ముట్టుకుని ఎరగడు. తీరాచేసి ఇప్పుడేమో ఇంట్లోకి కూడా రానివ్వడం లేదు.

"దీనిమూలంగా దరిద్రుడినై చెడిపోయాను. మీరైనా కాస్త బుద్ధిచెప్పి పుణ్యం కట్టుకోండి!" అని కోరాడతను.

కందర్పుడు అతణ్ని ఓదార్చి.. "వేశ్యలు ఎంతకైనా తగినవారు. ఎంతటి పాపానికైనా ఒడిగడుతారు. వాళ్లనేం చేసినా పాపం లేదు. సరే! నేనామెకు బుద్ధి చెబుతాను. కొద్దిరోజులు ఓపిక పట్టు. నీ డబ్బంతా ముక్కుపిండి వసూలు చేస్తాను" అన్నాడు.అతడు నమస్కరించి వెళ్లిపోయాడు. ఆ తరువాత కందర్పుడు నగరంలోని ఒక కళాకారుని ఇంటికి వెళ్లాడు. తన జింకకు రంగు మార్చి, గరుత్మంతునిలా రెక్కలు కుట్టించాడు. శంఖు చక్రాలు, పద్మం, గద తయారు చేయించుకున్నాడు. ఒంటినిండా తిరునామాలు దిద్దుకుని అచ్చంగా విష్ణుమూర్తిలా వేషం వేసుకున్నాడు. రెండుజాముల రాత్రివేళ జింకను పూరించి.. విద్యావతి శయన మందిరపు కిటికీ వద్ద ఆకాశంలో ఎగర సాగాడు.

# రామ చిలుకలు

ఒక చెట్టుపై రెండు రామచిలుకలు గూడు కట్టుకుని పిల్లలతో కలిసి సంతోషంగా ఉండేవి. ఒకరోజు అవి ఆహారం కోసం బయటకు వెళ్లినప్పుడు వేటగాడు చెట్టుపైన ఉన్న వాటి పిల్లలను తీసుకెళ్లాలని చూశాడు. అప్పుడు ఒక చిలుక వేటగాడి చేతికి చిక్కినట్టే చిక్కి తప్పించుకుంది. దగ్గరలో ఉన్న ఆశ్రమంలోని చెట్టుపై ఆశ్రయం పొందింది. మరో చిలుక మాత్రం వేటగాడి చేతుల్లో నుంచి తప్పించుకోలేకపోయింది. వేటగాడు ఆ చిలుకను ఇంటికి తీసుకెళ్లి పంజరంలో పెట్టాడు. కొన్నాళ్లకు ఆ రెండు చిలుకలు పెద్దవయ్యాయి. ఒకరోజు ఒక బాటసారి ఆ వేటగాడి ఇంటికొచ్చాడు. వాణ్ణి చూసిన చిలుక "ఓరి మూరు?డా! ఇక్కడ నీకేం పని. ఇంకొద్ది సేపు ఇక్కడ ఉన్నావంటే నీ తల పగలగొడతా!" అని పలికింది. దాంతో బాటసారి భయపడిపోయి అక్కడి నుంచి పరుగు అందుకున్నాడు. చివరకు ఆశ్రమాన్ని చేరి కాసేపు సేదతీరాలని నీడ



కోసం అటూ ఇటూ చూస్తుండగా, అదే చెట్టుపై ఉన్న మరో చిలుక "స్వాగతం మానవా! రండి, మా ఆశ్రమంలో సేద తీరండి"అని పలికింది. ఆ మాటలు విన్న బాటసారి "ఓ చిలుకా! నీవు ఎంత చక్కగా మాట్లాడుతున్నావు. ఇందాకే వేటగాడి ఇంటి దగ్గర ఒక చిలుకను చూశాను. ఆ చిలుక మాటలు చాలా అసహ్యంగా ఉన్నాయి" అన్నాడు. వేటగాడి దగ్గర ఉన్న చిలుక తన సోదరుడే అని గ్రహించింది. వేటగాడి ఇంట్లో ఉండడం వల్ల చిలుక అతడి లాంటి మాటలే నేర్చుకుంది. మరో చిలుక ఆశ్రమంలో ఉండటం వల్ల మంచి మాటలు నేర్చుకుంది. అందుకే మంచి సాంగత్యం వల్ల మంచి అలవాట్లు అబ్బుతాయంటారు.

# స్నేహం విలువ

మంగాపురంలో ఉండే శశి, లోకేష్, వివేక్, పవన్, ప్రసన్న ఐదుగురూ బాగా కలిసి తిరిగేవాళ్ళు. అందరూ కలిసే ఉంటారుబీ కలిసి తింటారుబీ కలిసి పని చేస్తుంటారుబీ కలిసి ఆడుకుంటారుబీ అందరి వయసూ ఇరవై సంవత్సరాలలోపే వుంటుంది.

అయితే వీళ్లలో ప్రసన్న మటుకు కొంచెం వేరుగా ఉండేవాడు. మిగతా నలుగురితోటే అని కాదుబీ అందరితోటీ అతను కొంత ఎడంగా ఉండేవాడు. మిగతావాళ్లంతా సహజంగా, మనస్ఫూర్తిగా కలిస్తే, ఇతను మటుకు తనదంటూ కొంత గిరి గీసుకున్నట్లు ప్రవర్తించేవాడు. మిగతా నలుగురి మధ్యా డబ్బుల లావాదేవీలు బాగా నడిచేవి. ఒకే వయసులోని యువకులు కావటంతో అందరూ డబ్బు సాయాలు బాగా చేసుకునేవాళ్ళు. కానీ ప్రసన్న మాత్రం తన సొంతం తను చూసుకునేవాడు. వేరే ఎవరికీ ఏమాత్రం సాయం చేసేవాడు కాదు. "డబ్బు విషయంలో వేరే ఎవ్వరినీ నమ్మకూడదు" అని అతని భావన.

ఒకసారి లోకేష్ వాళ్ల నాన్నకు ఆరోగ్యం పాడైందిబీ ఆయన పరిస్థితి చాలా ప్రమాదంలో ఉండింది. ఆయన్ని ఆసుపత్రికి తీసుకు వెళ్ళేందుకు డబ్బులు లేక లోకేష్ చాలా తంటాలు పడ్డాడు. ఆ సమయంలో మిత్రులు ముగ్గురూ అతనికి తమ దగ్గరున్న డబ్బులు ఇచ్చి సాయపడ్డారుబీ వాళ్ల అమ్మానాన్నల్ని అడిగి మరిన్ని డబ్బులు కూడా సమకూర్చారు. కానీ ప్రసన్న మాత్రం "నా దగ్గర ఏమీ లేవురా!" అన్నాడు తన చదువు తాను చదువుకుంటూ. ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు.

ఎలాగైతేనేమి, మొత్తానికి లోకేష్ వాళ్ల నాన్నకు ఆరోగ్యం కుదురుకున్నది. ఆయన మిత్రులందరికీ ధన్యవాదాలు చెప్పటమే కాక, లోకేష్ వాళ్లనుండి తీసుకున్న డబ్బుల్ని అణా పైసల్తో సహా తిరిగి ఇచ్చేసాడు. అయితే ప్రసన్న ప్రవర్తన వల్ల లోకేష్ మనసులో బాగానే గాయమైంది. ఒకరోజు అతను శశితో "శశీ, ఈ ప్రసన్న గాడు మా నాన్నకు ఆరోగ్యం బాగా లేనప్పుడు ఏ మాత్రం డబ్బు సాయం చేయలేదుబీ కనీసం చూడటానికి కూడా రాలేదు కదూ!" అనేసాడు.సరిగ్గా ఆ సమయానికి అటుగా వెళ్తున్న ప్రసన్న ఆ మాటల్ని పట్టుకొని మిగిలిన నలుగురి మీదా యుద్ధం ప్రకటించేసాడు. "మీరంతా ఒక్కటి కదా, అలాగే కానివ్వండి- ఇకపై నాతో మాట్లాడకండి!" అని మొండిగా వాళ్లనుండి విడిపోయాడు.

కాల క్రమంలో వీళ్లంతా చిన్నా చితకా పనుల్లో స్థిరపడ్డారు. అందరికీ ఏవో చిన్నా, పెద్దా కష్టాలు వస్తూనే ఉండేవిబీ మిత్రులు నలుగురూ ఒకరికొకరు సాయాలు చేసుకుంటూ వాటినుండి గట్టెక్కుతూ వచ్చారు.అయితే వాళ్లలో కలవని ప్రసన్న మటుకు తన సమస్యలతో తానే ఒంటరిగా పోరాడాల్సి వచ్చింది. ఒకసారి వాళ్ళ అమ్మకు ఆరోగ్యం బాగా లేక, ఇంట్లో ఉన్న డబ్బంతా హాస్పిటళ్ళకు ఇవ్వాల్సి వచ్చింది. ఎంత చేసినా ఆవిడ ఆరోగ్యం బాగవ్వక, మరిన్ని డబ్బులకోసం ఇల్లు అమ్మేయాల్సి వచ్చింది ప్రసన్నకు. అయినా పాపం, ఆవిడ బ్రతకనే లేదు.

అట్లా అనేక ఆటుపోట్లకు గురయ్యాక గానీ అతనికి తన స్నేహితులు గుర్తుకు రాలేదు. చూస్తే వాళ్ళు నలుగురూ ఇంకా కలిసి కట్టుగానే ఉన్నారుబీ అందరూ కులాసాగా ఉన్నారు! 'కలిసి బ్రతకటంలో బలం ఉంది' అని ప్రసన్నకు అప్పుడు అర్థమైంది. "స్నేహితులు ఉన్నంత కాలం వారి విలువ తెలియలేదుబీ తీరా దూరమయ్యాక అర్థమైంది- వారి విలువ!" అని పశ్చాత్తాప పడ్డాడు.వెంటనే తనంతట తానుగా మిత్రుల దగ్గరికి వెళ్ళి, తన తప్పును ఒప్పుకున్నాడతను- "నన్ను క్షమించండిరా! నేను మీతో చాలా దుర్మార్గంగా ప్రవర్తించాను. దానికి ఫలితం అనుభవించాను" అన్నాడు బాధగా మొహం పెట్టి.

వాళ్ళు అతన్ని ఊరడించి, నవ్వించి- "నలుగురికంటే ఐదుగురం ఇంకా బాగుండేవాళ్లం రా! ఇప్పటికైనా మళ్ళీ ఐదుగురం అయ్యాం! మంచిదే!" అంటూ ప్రసన్నని తమలో కలుపుకున్నారు.





## మనిషి తప్పిపోయాడు



మనిషి తప్పిపోయాడు
వర్షం వెతుకుతూ వుంది
చిరునామావుంది శరీరం లేదు!
వర్షం ఉడీసెత్తిందంటూ
వరుణుణ్ణి నిందిస్తూ
ప్రజాక్షేమం మరిచిన
మనిషి తప్పిపోయాడు!
ఇన్నాళ్ళూ కురిసిన
వర్షదారనుజి
అరచేతుల్కెనా
అడ్డేసి అడ్డుకోని మనిసి
సముద్రానికి దత్తం చేశాడు!
వానకురువబోతుంది
ఒడిసి పట్టుకోమంటూ
తప్పిపోయిన మనిషికై
వర్షం దేవులాడుతుంది!
మనిషి మాయమయ్యాడు
ఓటు వెతుకుతూ వుంది
మార్పు రావాలంటూ
పరవంజానెక్కి మేధావి విమర్శలు!
మార్పుకు మూలవిరాట్కెన
పోలింగు బూతుకు
అతడు ముఖంచాటు!
చేతికందే దూరంలో
పోలింగు కేంద్రం పిలుస్తుంది
బద్దకం మేధావిని వదలదు
శీతలగది కదలనివ్వదు!
కోకిల కనపడటం లేదు
ఆరు ఋతువులు సమానమై
గున్నమామిడి గుబుర్లో వొదిగి
సంగీతం ఆలపిస్తూ
స్వర్గం సృష్టించిన కోకిల
హఠాత్తుగా అంతర్ధానమైంది
గాలింపుకు పోబిడీలేదు
మనసున పన్నీరద్దిన
సంగీత కచేరీలేదు!
మనిషి వేటగాడ్కె
ఎక్కుపెట్టిన బాణం
మట్టుపెట్టిందని ప్రచారం!
మనిషిజి
మనీషిగాజి
మారటానికిజి
మానవత్వమేజి
దీర్ఘతపస్సు!
అడిగోపుల వెంకటరత్నమ్,

## బతుకంటే



కళ్ళలో శిశిరాలు రాలుతున్నప్పుడు
ఒక జీవిత నిర్వేదం ఒక జీవిత క్రమం
పాఠాలు చెబుతుంటాయి.
కన్నీళ్ళను బిగపట్టి వసంతాల చిగుళ్ళ కోసం
మనసుతో మాటాడి
కాస్తంత ఊరట పొందటం ఒక అవసరం.
నిశ్శబ్ద ఏకాంతాన్ని నాలో నింపుకొని
కళ్ళ నిండా చెట్ల గాలులు పూసుకొని
ధ్యాన సాగరంలో మునిగిపోతాను.
చుట్టూ ప్రపంచం నుంచీ
వేడి గాలులూ తగులుతుంటాయి.
ఏదీ పూర్తిగా చొరబడనివ్వక
లోలోపల రక్షణ కవచాల్ని
నిర్మించుకుంటాను
బతుకంటే, బతకడమంటే
నిరంతర మూల్యాంకనం లోంచి సరిచూసుకొని
నిత్య నూతనంగా జీవించడమే.

# పాఠకుల ఆర్తిని తీర్చే 'రాతి గుండెలో నీళ్లు'

%కథ అంటే ఏమిటి అనేదానికి సార్వత్రిక నిర్వచనాలున్నా, అది ఎలా పుడుతుందనే దానికి స్పష్టమైన కారణాలు చెప్పలేం. రచయిత తను విన్నవి, కన్నవి, చదివినవి, తన అనుభవంలోకొచ్చిన అనేక సంఘటనల్లో మనసుకు నచ్చిన వాటిని ఎంచుకుని వాటికి సంభాషణలు పేర్చి సృజనాత్మకతతో రూపుకడతాడు. అతను ఎదుగుతున్న కొద్దీ అతని చూపు విశాలమవుతుంది. దృక్పథం మారుతుంది. శ్కెలి, శిల్పం కొత్త సొబగులు అద్దుకుంటాయి. రాయగా.. రాయగా.. ప్రతి రచయితకీ తన సొంత గొంతు ఏర్పడుతుంది.

30 ఏళ్లవయసు.. 50 కథల అనుభవం ఉన్న దొండపాటి కృష్ణ మూసలో కొట్టుకుపోకుండా తనద్కెన ప్రత్యేకత చూపటానికి గుంజాటన పడుతున్నారు. సమకాలీన పత్రికలన్నింటిలోనూ ఆయన కథలు వస్తూంటాయి. కొన్ని కథలకు దక్కిన బహుమతులు ఈ యువరచయిత ప్రతిభకు తార్కాణాలు. ఇటీవల ఆయన వెలువరించిన 'రాతి గుండెలో నీళ్లు' కథా సంకలనం గురించి ఇప్పుడు మనం మాట్లాడుకుందాం. ఇందులో 16 కథలున్నాయి. ఇతివృత్తం పరంగా వాటిల్లో వైవిధ్యం కనిపిస్తుంది. రచయిత 'చూపు' మనకు అర్థమవుతుంది.

'కారు ఆగింది. అది సూర్యం హెూదాను మోసుకొచ్చింది' ఇదీ 'వెలుగు సూర్యుడు' కథకు ప్రారంభ వాక్యం. ఓ అధికారి కారులో దిగగానే అందరు విస్తుపోయి చూడటం సాధారణమే. కానీ ఈ అధికారి అందరిలాంటివాడు కాడు. ఒకప్పుడు చెత్తకుప్పలో విసిరివేయబడ్డ పసిబిడ్డ. అతన్ని యాదయ్య అనే బిచ్చగాడు చేరదీస్తాడు. కొన్నాళ్ల తర్వాత ఆ పిల్లాడు అడితీలో పనికి చేరతాడు. చదువుకోవాలన్న అతని ఆకాంక్షకు నీరుపోసి పెంచి పోషిస్తాడు ఆ అడితీ యజమాని. దాంతో అతను బాగా చదువుకుని సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా ఎదుగుతాడు. అంతే కాదు, తనను ఇంత వాడిని చేసినందుకు అతను అదే ఊరిలో అనాథ వసతి గృహం నిర్మాణానికి సిద్ధమవుతూ కృతజ్ఞత చూపటానికి సిద్ధమవుతాడు. ఫ్లాష్‌బ్యాక్ పద్ధతిలో సాగిన ఈ కథలో మెరుపులాంటి వాక్యాలు కనిపిస్తాయి. "జ్ఞానానికి, దీపానికి ప్రత్యేక గుర్తింపు అవసరం లేదు. అవి పాతాళంలో ఉన్నా దశదిశలకూ తమ కాంతులను ప్రసరింపచేస్తూ ఉంటాయి. అందుకే 'విద్య' అనే దీపం వెలిగించుకోవాలి/గమ్యమెరుగని అతని నావకు దారి చూపిన దార్శనికుడు. గతి తప్పిన అతని జీవితాన్ని శృతి చేసిన మహానుభావుడు/గొంగళి పురుగులా అక్కడే పడి కొట్టుమిట్టాడుతున్న అతని జీవితం సీతాకోకచిలుకలా ఎలా రంగుల మయంగా మారిందో గుర్తుకొచ్చింది. ప్రధాన పాత్రకు 'సూర్యం' అన్న పేరు ఉంచటంలోనే రచయిత ఉద్దేశ్యం బోధపడుతుంది.

ఇటీవల మగపిల్లలు పెళ్లి చేసుకోవటానికి వెనకాముందు ఆడుతున్నారు. ఉన్న సంపాదనతో ఇల్లు నెట్టుకురావటం కష్టమనే భయం వారిని వెనక్కిలాగుతోంది. 'ఊహల రెక్కలతో ఎగరనీయ్' కథలో ఇదే అంశంపై చర్చకు పెట్టారు. జీవితంలో సర్దుబాటు ఎంత అవసరమో చెప్పారు. నిరంతరం సోషల్ మీడియాలో మునిగిపోతున్న ఇల్లాళ్లకు భిన్నంగా, ఇంట్లో ఉన్నంతసేపు



కుటుంబసభ్యులకు మాత్రమే వెచ్చించే 'ఇందిర' అన్న పాత్ర సృష్టించారు. "ఆఫీసు నుంచి ఇంటికొచ్చాక బంధువులతో కూడా ఫోన్ మాట్లాడదు. ఎంజాయ్ చేయటం అంటే మనుషులతో ప్రేమతో మెలగాలి. వస్తువులతో కాదు. వీలునుబట్టి వాళ్లను కలవచ్చు. మీరు, పాప నాకున్నారు. మీ సమయాల్ని నాకు కేటాయిస్తే చాలు' అంటుంది. ఈ కథలో పెళ్లి విశిష్టత గురించి రచయిత చర్చించారు. "మనుషులకు స్థూల, సూక్ష్మ, కారణ అనే మూడు శరీరాలుంటాయి. పెళ్లి సమయంలో వేసే ఒక్కో ముడి ఒక్కో శరీరానికి వేసేది. ఒక్క బాహ్యశరీరంతోనే కాదు. మొత్తం మూడు శరీరాలతో మమేకం కావటం అనే అర్థంలో మూడుముళ్లు వేస్తారు. ఈ మూడుముళ్లకు 'అనురాగపు ముడి'ని జత చేసి ల్కెఫ్ జర్నీ చేయాలి. అది మనం చూపించే ప్రేమను బట్టి ఉంటుంది. క్వాలిఫికేషన్ బట్టి కాకుండా క్యారక్టర్ ను బట్టి వివాహాలు విజయవంతమవుతాయి"అని చెప్పుకొచ్చారు.

మరో కథ 'ఇది కదా సంతోషం' లోనూ వివాహ ఔన్నత్యం గురించి చర్చ కనిపిస్తుంది. మనవడి వివాహవేడుకలను కళ్లారా చూసుకుని సంతసించిన తాతయ్య ఇందులో కనిపిస్తాడు. అణకువతో, నేర్పుతో సంసారాన్ని తీర్చిదిద్దిన తన భార్యను అలక్ష్యం చేశానన్న చింత ఆయనను వెంటాడుతూంటుంది. "నీరు ఎంత అమూల్యమైనదో, బావి ఎండిపోయే వరకూ మనకు తెలియదు. భార్య తోడుగా ఉన్నంతకాలం ఆమెను గ్రహించలేకపోయాను" అన్న ఆవేదనకు లోనవుతాడు. "భార్యలేని మగవాడి జీవితం అసంపూర్ణం. ఆమెతో గడిపిన క్షణాలే నీ జీవితం లో అమూల్యం" అని మనవడికి భార్య గొప్పతనాన్ని వివరించటంతో కథ ముగుస్తుంది.'యాచకురాలు' కథలో బిచ్చగాళ్ల పట్ల సహానుభూతి కనిపిస్తుంది. "నీకు సాధ్యమైతే బిచ్చమెయ్యి. అంతే కానీ నోటికొచ్చినట్టు మాట్లాడి వాళ్లను చులకన చేయొద్దు" అన్న హితవు, "ఎదుటివారిని ఆదుకున్నప్పుడు, క్షమించినప్పుడు మన మొహంలో ద్కెవత్వం కనిపిస్తుంది" అనే సందేశం ఇందులో మనం చూడొచ్చు.సమాజం చిన్న చూపు చూసే యాచకులను ప్రయోజకులుగా, బాధ్యతగల కాంట్రాక్టు ఉద్యోగులుగా మలచిన మున్సిపల్ ఉద్యోగి ఉదంతం "మళ్లీ చిగురించారు" కథలో కనిపిస్తుంది.మనిషికి పరిసరాలతోనూ, ప్రకృతితోనూ ఉండే అనుబంధం గాఢమైనది, బలీయమైనది. "స్వర్గసీమ", " రాముడు -భీముడు" కథలు ఈ విషయాన్ని బలంగా చాటుతాయి. తన ఇల్లు, పెరడులో పెంచుకున్న మొక్కలతో అవ్యక్తమైన అనుబంధాన్ని పెంచుకున్న అర్చన భర్త ఇల్లు అమ్మి సొంత ఊరికి వెళ్లిపోదామని చెప్పినప్పుడు తల్లడిల్లుతుంది. "స్వర్గమంటే అదెక్కడో ఉండదు. నిర్మలమైన మనస్సుతో, మనకున్న సౌకర్యాలతో సంతృప్తిగా బతికే జీవితమే స్వర్గం. ఇల్లే స్వర్గసీమ" అన్న స్పృహతో చివరికి భర్త తన నిర్ణయాన్ని మార్చుకుంటాడు. ఇక 'రాముడు-భీముడు కథలో, పదిమంది పిల్లలున్నా నిరాదరణకు గుర్కెన రాముడు, భీముడు (వేపచెట్టు)నీడలో సేదతీరుతూంటాడు. అతను కన్నుమూసినప్పుడు ఆ కట్టలే అతనికి ఆధారమవుతాయి.

ఒక సామాజిక సమస్యపైన సామాజిక మాధ్యమాల్లో మద్దతు కూడగట్టటానికి సిద్ధమైన యువకుని ఉదంతం 'మైత్రీవనం'లోనూ, ప్రేమ ఉచ్చులో పడిపోకుండా, బాగా చదువుకుని బాధ్యతగా మెలగాలన్న సూచన 'చ్కెతన్యకిరణం'లోనూ కనిపిస్తుంది. ఆగంతకుల దాడి నుంచి నేర్పుగా బయటపడిన యువతి కథ 'గుంట నక్కలు".

ఈ సంకలనంలో రెండు కథలను ప్రస్తావించకపోతే, ఈ సమీక్ష అసంపూర్ణమవుతుంది. 'రాతిగుండెలో నీళ్లు, 'ఉరేసుకున్న మౌనం' అన్న ఈ రెండు కథలు రచయితకు బహుమతులు తెచ్చిపెట్టాయి. డ్వాక్రా సభ్యులు అకస్మాత్తుగా చనిపోతే, వారికి ఆర్థిక సాయం అందించే బాధ్యతలో ఉన్న రంజని అనే ఉద్యోగినికి చిత్రమైన అనుభవం. అది ఆమెలో మార్పుకు ఎలా కారణమయ్యిందో తెలియచెప్పే కథ "రాతి గుండెలో నీళ్లు". ఇందులో హిజ్రాల జీవితంలో సాధకబాధకాలను, కుటుంబ సభ్యుల నిరాదరణను హృదయవిదారకంగా చెప్పుకొచ్చారు రచయిత.

ఇక ఉరేసుకున్న మౌనం కథలో భర్త చేసే అవమానాలను భరించలేక జ్యోతి ఆత్మహత్యకు సిద్ధపడుతుంది. ఆఖరునిముషంలో అంతరాత్మ ప్రబోధంతో వెనక్కి మళ్లుతుంది. భర్త పశ్చాత్తాపానికి లోనవుతాడు. ఇలా ప్రతి కథలోనూ దొండపాటి తనద్కెన విశిష్టతను చూపారు. కథల పట్ల ఆసక్తిగల వారు తప్పనిసరిగా చదవవలసిన సంకలనమిది.

# కమ్మనైన అమ్మ భాష



తెలుగు భాష వ్యాప్తికి, మనుగడకు సంబంధించి ఏళ్ల తరబడి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. దీనిపై ఇప్పటివరకూ ఐదు ప్రపంచ తెలుగు మహాసభలు కూడా జరిగాయి. ప్రాంతాలను బట్టి యాస, మాండలిక సొగసూ ఎలా ఉన్నా రెండు రాష్ట్రాల్లోనూ ప్రజల భాష తెలుగే. ఇదే, ఇలాగే వర్ధిల్లాలన్న ఆకాంక్ష అందరిలో అభివ్యక్తం కావటంతో మాత్రమే తెలుగు వర్ధిల్లదు. అది వెలుగులీనే వ్యవస్థకు అంకురార్పణ చేయాల్సిందీ, అమలు చేయాల్సిందీ కచ్చితంగా పాలకులే! ఈ నెల 21న 'ప్రపంచ మాతృభాషా దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం..

మన అమ్మభాష తెలుగు. మన భాషకు వెయ్యేళ్లకు పైబడిన చరిత్ర ఉంది. విస్తారమైన సాహిత్యం ఉంది. అనేక సాహిత్య ప్రక్రియలు శాఖోపశాఖలై వర్ధిల్లాయి. జనజీవన స్రవంతిలోకి సజీవ పాయలుగా ప్రవహించాయి. పద్యాలూ పాటలూ, కథలూ కావ్యాలూ, నాటకాలూ నాటికలూ, ప్రబంధాలూ మహా గ్రంథాలూ.. ఆయా కాలాలను, జనజీవనాన్ని చిత్రించాయి. అన్నిటా తీయతీయని తెలుగు పలుకు వేకువల వెల్లువలా ప్రవహించింది. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగూ ఒకటి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూబీ దేశంలోనూ, దేశం బయటా దాదాపు 16 కోట్ల మంది తెలుగు మాట్లాడతారని ఒక అంచనా. దేశంలో హిందీ తరువాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగే అంటారు. తెలుగుకు ప్రాచీన భాష హెూదా కూడా ఉంది. ఇవన్నీ మనం ఘనంగా చెప్పుకోవటానికి దోహదపడే సంగతులు. కానీ, తెలుగు వాడుక, వేడుక రోజురోజుకూ తరిగిపోతుందన్నది ఒక వాస్తవం. వెంటనే పెను ప్రమాదం లేకపోయినా- కొన్నేళ్లకు ప్రాభవం కోల్పోయే భాషల్లో తెలుగు కూడా ఉందనేది యునిసెఫ్ హెచ్చరిక. ఎందుకంటే- ఇప్పుడు చాలామంది అక్షరాస్యులకు తెలుగు మాట్లాడ్డం వచ్చుగానీ, చదవడం, రాయడం రాదు. తెలుగును తెలుగులో కాక ఇంగ్లీషు లిపిలో రాస్తున్న తరం రోజురోజుకూ పెరుగుతోంది. మాట్లాడ్డానికే పరిమితమయ్యే భాష.. క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని భాషా అధ్యయనకర్తల ఆందోళన.



ఏ భాష అయినా ఎందుకు అవసరమవుతుంది? అంటే- 'మన అవసరాలు తీర్చుకోవటానికి..' అనేది జవాబు. ఒక సమూహపు ప్రజల అవసరాలు, జీవనం ఆ సమూహానికే పరిమితం అయినప్పుడు- ఆ సమూహపు అమ్మభాషకు ఢోకా ఉండదు. ఇతర సమూహాలతో, ప్రాంతాలతో కలిసినప్పుడూ భాషకు ప్రమాదం వాటిల్లదు. మాటలను ఇచ్చిపుచ్చుకోవటం ద్వారా రెండు భాషలూ పరిపుష్టమవుతాయి. ఇది భాష పుట్టినప్పటి నుంచీ అనుభవంలో ఉన్నదే! కానీ, మన భాషకు మించి మరొక భాషకు ఆధిపత్య స్థానం ఇవ్వటం ప్రమాదకరం. అది క్రమేణా అమ్మభాష చెల్లుబాటును హరించేస్తుంది. ఇప్పుడు జరుగుతున్నది ఇదే!

### ఆకాంక్షలు వేరు.. ఆచరణ వేరు..

తెలుగును వెలుగులీనే విధంగా చేయాలని చాలామంది ఆకాంక్షిస్తారు. తెలుగు భాష గత వైభవాన్ని గానం చేస్తారు. ఏఏ అంశాల్లో తెలుగు గొప్పో చరిత్రనీ, సాహిత్యాన్నీ ఉటంకిస్తారు. కానీ, ఆచరణ కూడా అదే స్థాయిలో ఉందా? అంటే - లేదు. ఈ శతాబ్దిలో 2012, 2017ల్లో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. తెలుగు ప్రాభవం పెంచటానికి పలు తీర్మానాలూ జరిగాయి. కానీ, అమల్లోకి వచ్చింది ఒక్కటీ లేదు. ఆ సందర్భంలో తెలుగుకు ప్రాచీనహెూదా గురించిన చర్చలు, ఆ హెూదా రావటం వల్ల తెలుగు ఎంతగా వికసిస్తుందో, ఎన్నెన్ని విస్తృత కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతుందో భాషావేత్తలు, సాహిత్య అభిమానులూ ఆశావహంగా చర్చించారు. కానీ, ఇన్నేళ్లలో ఏం ఒరిగిందీ అంటే- జరిగింది లేశ మాత్రమే! పైగా మాతృభాష వికసించి, పరిమళించాల్సిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సైతం ఆంగ్లమాధ్యమం ప్రవేశించింది. తెలుగులో కోర్టు తీర్పులు, పాలనలో తెలుగు వాడుక వంటివి అక్కడక్కడ అప్పుడప్పుడు తప్ప, సమూలమైన మార్పు సాధ్యం కాలేదు. తెలుగు కేవలం సాహిత్య భాషగా ఉంటే- అది పుస్తకాలకే పరిమితం అవుతుంది. పాఠశాల మాధ్యమంలో, పాలనా వ్యవహారాల్లో నిండుగా మాతృభాషకు స్థానం ఇస్తేనే అది ఒక అవసరంగా, ఒక వ్యవహార సాధనంగా మారుతుంది. మాటల్లో ఉన్న తెలుగు ఘనత పనులకు ఉపయోగపడనప్పుడు పెద్దగా ఫలితం ఉండదు. అవసరానికి అక్కర రానిది క్రమంగా పక్కకు వెళ్లిపోవడం ప్రకృతి సహజం.

### బోధన ఏ భాషలో?

'ప్రజల భాషలో రాష్ట్ర పరిపాలన జరగటం ప్రజాస్వామ్యానికి అవసరం' అనే ఆదర్శంతో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అలా ఏర్పడ్డ మొదటి రాష్ట్రం తెలుగువారిదే! అంటే- మాతృభాష, సంస్కృతుల ఆవశ్యకత, ఆకాంక్షలను చాటిన తొలి గొంతు మనదే! భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాక దేశభాషలకు సముచిత స్థానం ఇవ్వటానికి ప్రయత్నాలు జరిగాయి. ప్రధాన భాషలను అధికార భాషలుగా గుర్తించటం, విద్యా విధానంలో పట్టభద్ర స్థాయి దాకా రాష్ట్ర భాషా మాధ్యమం ప్రవేశపెట్టటం జరిగింది. తెలుగులో 1957లో సాహిత్య అకాడమీ, 1968లో తెలుగు అకాడమీ వచ్చాయి. 1969-1974కి తెలుగు మాధ్యమం పియుసి నుంచి బిఏ, బికాం, బిఎస్సీ స్థాయిదాకా వ్యాపించింది. కానీ, ఆ తరువాత తెలుగుకు క్రమంగా ప్రాధాన్యం తగ్గిపోయింది. ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాధాన్యం తగ్గి, ప్రయివేటు ప్రాబల్యం పెరగటంతో ఈ జాడ్యం మొదలైంది. ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నవాళ్ళకు ఉద్యోగావకాశాలు పెరగటం, తెలుగు మాధ్యమం నిరుపయోగం అనే భావన విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో గట్టిగా స్థిరపడడం దీనికి ప్రధానకారణం. అది ఇప్పటికీ తారాస్థాయికి చేరుకుంది. ప్రాథమిక విద్య నుంచే ఇంగ్లీషులో చదువు నేర్పటం అవసరమనే భావన బలంగా పెరిగింది.

### భాష వేరు.. మాధ్యమం వేరు!

మనం చిన్నప్పటి నుంచీ ఏ భాషా వాతావరణంలో పెరిగామో, ఏ భాష ఇంటి భాషగా ఉందో అదే మాధ్యమభాష అవుతుంది. మన ఆలోచనలన్నీ ఆ భాషలోనే స్ఫురిస్తాయి. ప్రాథమిక దశలో పిల్లలు ఏ నేర్చుకున్నా ఆ భాషలోనే నేర్చుకుంటారు. కాబట్టి- అమ్మభాషను మాధ్యమంగా ఉంచాలనేది ఒక శాస్త్రీయ అవగాహన. ఈ అంశంలో ఏ దేశంలోనూ వేరే చర్చ లేదు. మన దేశంలో, ప్రత్యేకించి మన రాష్ట్రంలో ఆంగ్లభాషా మాధ్యమం ప్రాథమిక విద్యలోనూ విస్తారంగా ప్రవేశించింది. నేర్పడం, నేర్చుకోవడంలో ఇది ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇటీవల ప్రథమ్ సంస్థ నిర్వహించిన సర్వే తేటతెల్లం చేసింది. ప్రాథమిక విద్య స్థాయిని దాటాక - అవసరాలరీత్యా ఒక విద్యార్థి ఎన్ని భాషలైనా నేర్చుకోవొచ్చు. వారు ఎన్నుకునే వృత్తిని బట్టి, నివసించే ప్రాంతాన్ని బట్టి భాషలను అనుసరించొచ్చు. కానీ, భాష కోసం ప్రాథమిక బోధనా మాధ్యమాన్ని మార్చాల్సిన అవసరం లేదు. ఆంగ్ల భాషా ప్రావీణ్యం కొన్ని వృత్తుల్లో, దేశాల్లో రాణించటానికి ఉపయోగపడొచ్చు. కానీ, అది ఉద్యోగాలను సృష్టించదు. ఆంగ్లం ఒక భాషే తప్ప- ప్రత్యేక వృత్తి నైపుణ్యం కాదు. కొద్దికాలంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థలు వేలాది ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దానికి కారణం ఆర్థిక రంగంలో ఏర్పడ్డ సంక్షోభం తప్ప, భాష కాదు. ఇంగ్లీషు నేర్చుకుంటేనే ఉపాధి అవకాశాలు, లేకుంటే లేదన్నది పూర్తి వాస్తవం కాదు. శాస్త్ర సాంకేతిక విద్య, ఉన్నతవిద్యల బోధన ఎలాగూ ఆంగ్ల మాధ్యమంలోనే నడుస్తోంది. హైస్కూలు దశలోనూ ఆంగ్లం, హిందీ సబ్జెక్టులుగా ఉన్నాయి. సైన్సు, గణితం, సోషలు వంటి సబ్జెక్టులనూ ఇంగ్లీషులో నేర్పడం విద్యార్థుల అవగాహనకు గండి కొడుతుందని భాషా పరిశీలకులు అంటున్నారు.

### చెల్లుబాటు ఉంటే - తెలుగు వెలుగు

ఇంగ్లీషులో మాట్లాడితేనే, ఇంగ్లీషు తెలిస్తేనే పనులు జరుగుతాయి అన్న భావన బలంగా స్థిరపడేలా మన పాలనా యంత్రాంగం ఉంది. ఇది బ్రిటీషు పాలన మిగిల్చిన అవశేషం. ఏ భాష మనుగడ సాగించాలన్నా అది పరిపాలనా భాషగా ఉండాలి. మాతృభాష ప్రజల అన్ని అవసరాలనూ తీర్చగలగాలి. అప్పుడే దానికి మనుగడ. అన్ని కార్యాలయాల్లో ప్రజలు సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం, సంభాషణలు తెలుగులోనే జరపడం వల్ల భాష పట్ల గౌరవం పెరుగుతుంది. తెలుగు మొత్తం సమాజపు భాషగా వికసిస్తుంది. తెలుగు కలకాలం వినపడాలన్నా, కనపడాలన్నా- అది అధికారిక హెూదా పొందాలి. అన్నింటా చెల్లుబాటు కావాలి. చెల్లుబాటు జరిగినప్పుడు, జరుగుబాటు కుదిరినప్పుడు- భాషే కాదుబీ ఏదన్నా వర్ధిల్లుతుంది. వెయ్యేళ్లు బతుకుతుంది.

### తెలుగు భాషా చరిత్ర

భాష ఒక నిత్య ప్రవాహిని. పాయలు పాయలుగా మారి, అనేక క్షేత్రాల్లోకి చేరి, అక్కడి స్థానిక భాషాప్రవాహాల్లో సంగమించి, కొంత ఇచ్చి, కొంత తీసుకొని, కొంగొత్తగా అవతరించి.. ఆ క్రమంలో కొంత అంతరించి, కొంత కొత్తగా ఆవిర్భవించి.. నిర్విరామంగా సాగుతూ ఉంటుంది. ఇలా వందల ఏళ్ల నుంచి పరిణామం చెందుతూ ప్రవహిస్తున్న భాష జన్మస్థానం ఎక్కడీ అంటే ఆనవాళ్లను కచ్చితంగా కనుక్కోవడం కష్టమే! ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండింటా తెలుగు మాతృభాషగా ఉన్న వారి సంఖ్య దాదాపు తొమ్మిది కోట్లు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో తెలుగు మాట్లాడేవారు మరో ఏడు కోట్ల మంది ఉంటారని ఒక అంచనా. ఈ విధంగా ప్రపంచంలోని ప్రజలు అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగుది 13వ స్థానం. రెండున్నర వేల సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు ప్రపంచ ప్రాచీన భాషల్లో ఒకటి. వెనీసుకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి మనదేశంలో పర్యటిస్తూ- తెలుగును చూసి, విని తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా అభివర్ణించాడు. ఎందుకంటే ఇటాలియన్ కూడా మన తెలుగు వలే అజంతా భాష.

### తెలుగు ఎక్కడ పుట్టింది?

తెలుగును ద్రావిడ భాషా వర్గానికి చెందినదిగా భాషా శాస్త్రకారులు వర్గీకరించారు. తమిళం, కన్నడం, మలయాళం, తోడ, తుళ, బ్రహ్వి తదితర భాషలు ద్రావిడం. ఇవి హిందీ, ఇతర దేశీయ భాషల వలె ఇండో ఆర్యన్ భాషలు కావు. ఈ భాషలు వర్ధిల్లే సమాజాల సంస్కృతి కూడా భిన్నమైనది. తెలుగు వారి భాషా సంస్కృతులు చాలా లోతైన పునాదుల మీద నిర్మితమై ఉన్నాయి. కావ్యాలు, గేయాలు, పద్యాలు, పాటలు, జానపదాలు, నృత్యాలు, వినోదాలు, విహారాలు, ఆచార వ్యవహారాలు అన్నిటా ప్రత్యేకత, వైవిధ్యమూ గల చరిత్ర తెలుగు వారిది. ఆర్యభాషలు ప్రవేశించకముందు ద్రావిడ భాషలు మనదేశమంతా విస్తరించి ఉండేవని.. కొంతమంది భాషా చరిత్రకారుల అభిప్రాయం. తెలుగు మూల మధ్య ద్రావిడ భాష నుంచి పుట్టింది. ఈ కుటుంబంలో తెలుగుతో పాటు కుయి, కోయ, కొలామి కూడా ఉన్నాయి.

క్రీ.శ మొదటి శతాబ్దంలో శాతవాహనులు సృష్టించిన 'గాథాసప్తశతి' ప్రాకృత పద్య సంకలనంలో తెలుగు పదాలు కనిపించాయి. తెలుగుభాష మాట్లాడేవారు శాతవాహన కాలానికి ముందే కృష్ణా, గోదావరి నదుల మధ్య భూభాగంలో నివసించేవారని ఒక అంచనా. తెలుగులోని స్పష్టమైన మొట్టమొదటి ప్రాచీన శిలాశాసనం 7వ శతాబ్దికి చెందినది. శాసనాల్లో మనకు లభించిన తొలి తెలుగు పదం 'నాగబు'. క్రీ.పూ.700 ప్రాంతంలో వచ్చిన ఐతరేయ బ్రాహ్మణం (రుగ్వేదంలో భాగం)లో మొదటిసారిగా 'ఆంధ్ర' అనే పదం జాతిపరంగా వాడారని భాషావేత్తలు చెబుతారు. మనకు తెలిసినంతలో ఇదే ప్రాచీన ప్రస్తావన. ఆ తరువాత బౌద్ధ శాసనాల్లోనూ, అశోకుని శాసనాల్లోనూ ఆంధ్రుల ప్రస్తావన ఉంది. క్రీ.శ.1000కి ముందు శాసనాల్లోగాని, వ్వాయంలో గాని తెలుగు అనే శబ్దం మనకు కానరాదు. 11వ శతాబ్దం ఆరంభం నుంచి 'తెలుంగు భూపాలురు', 'తెల్గరమారి', 'తెలింగకులకాల', 'తెలుంగ నాడొళగణ మాధవికెయ' వంటి పదాలు శాసనాల్లో వాడారు. 11వ శతాబ్దంలో నన్నయ్య కాలంనాటికి తెలుగు రూపాంతరంగా 'తెనుగు' అనే పదం వచ్చింది. 13వ శతాబ్దంలో మహమ్మదీయ చరిత్రకారులు ఈ ప్రాంతాన్ని 'త్రిలింగ' అని వ్యవహరించారు. 15వ శతాబ్దం పూర్వభాగంలో విన్నకోట పెద్దన్న తన కావ్యాలంకార చూడామణిలోనూ ఈ ప్రస్తావన చేశాడు. శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం - అనే మూడు శివలింగక్షేత్రాల మధ్యభాగం త్రిలింగదేశమని, 'త్రిలింగ' పదం 'తెలుగు'గా పరిణామం పొందిందని ఒక సమర్థన. ఇది సంస్కృతీకరింపబడిన పదమే తప్ప మరోటి కాదనిబీ వాస్తవానికి తెలుగు అనేదే ప్రాచీన రూపమని చరిత్రకారుల అభిప్రాయం. 12వ శతాబ్దిలో పాల్కురికి సోమనాథుడు 'నవలక్ష తెలుంగు' అని వాడాడు. తొమ్మిది లక్షల గ్రామ విస్తీర్ణం గలిగిన దేశమని వర్ణించాడు.

నన్నయ్యకు పూర్వం నుంచి గ్రాంథిక భాష, వ్యావహారిక భాష స్వతంత్రంగా పరిణామం చెందుతూ వచ్చాయి. 20వ శతాబ్దం తొలినాళ్లలో వీటి మధ్య ఉన్న వ్యత్యాసాలు తీవ్ర వాదోపవాదాలకు దారితీసాయి. గ్రాంథికం ప్రమాణ భాష అని, స్థిరమైన భాష అని, దాన్ని మార్చకూడదని గ్రాంథిక భాషావాదులు భీష్మించారు. ప్రజల భాషనే గ్రంథ రచనలో ఉపయోగించాలని వ్యావహారిక భాషావాదులు వాదించారు. ఆఖరికి ప్రజల భాషే పైచేయి సాధించింది. గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం వంటివారు ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. దీనికన్నా ముందే పోతన, సోమన, వేమన వంటివారు సరళమైన తెలుగులో సారస్వతం సృష్టించారు.